

# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## గ్లోబల్ లీడర్‌గా తన పాత్రను మోదీ సుస్థిరం చేస్తున్నారు..

ఫ్రాన్స్, యూఎస్ పర్యటనపై సీఎం చంద్రబాబు అభినందనలు

5



# ఎన్టీఆర్ ఆశయ సాధనకు కట్టుబడి ఉన్నాం

- సేవా కార్యక్రమాల్లో ముందుండే ఎన్టీఆర్ ట్రస్ట్‌ను అభినందిస్తున్నాను
- తలసేమియా బాధితులకు అండగా మ్యూజికల్ నైట్ నిర్వహణ మంచి నిర్ణయం
- మంచి కార్యక్రమాలకు ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుంది
- ఎన్టీఆర్ లాగే నారా భువనేశ్వరి కూడా పట్టుదల మనిషి
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంస
- యుఫోరియా మ్యూజికల్ నైట్‌కు హాజరైన ముఖ్యమంత్రి

2

## ప్రజాసేవకే ఎన్టీఆర్ ట్రస్ట్ అంకితం



- తలసేమియా బాధితులకు అండగా నిలిచేందుకే యూఫోరియా మ్యూజికల్ నైట్
- ఒక ఛారిటీ ప్రోగ్రాంకి ఇంత మంది వస్తారనుకోలేదు
- ఈ స్పందనతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలనే ధైర్యం, ప్రోత్సాహం వచ్చాయి
- రక్తదానం ప్రాణదానంతో సమానం
- టిక్కెట్ కొనివచ్చిన సీఎం చంద్రబాబుకి ప్రత్యేక ధన్యవాదాలు
- నారా భువనేశ్వరి భావోద్వేగం

6

## ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే.. పేదల ముఖంలో చిరునవ్వు!



- ప్రజాసేవే పరమావధిగా సేవా కార్యక్రమాలు
- విస్తృతమైన సేవలతో ప్రజల మనసులు గెలిచిన ట్రస్ట్
- అనాథలు, ఆపన్నులకు ఉచిత వసతితో కూడిన విద్య
- ట్రస్ట్ ఆధ్వర్యంలో త్వరలోనే బ్లడ్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు
- యుఫోరియా మ్యూజికల్ నైట్‌లో మంత్రి నారా లోకేష్

7

## జీరో పావర్టీకి గిరిజనం!



- సంక్షేమాన్ని అందిస్తూనే.. చట్టాలను పరిరక్షిస్తాం
- రాజకీయ అవకాశాలతో ఆర్థిక దన్నునిచ్చింది టీడీపీనే
- సమైక్యాంధ్రలో తాండాలను పంచాయితీలు చేశాం..
- సేవాలాల్ సేవలు భావితరాలకు ఆదర్శనీయం
- ఆయన సిద్ధాంతాలు ప్రజల గుండెల్లో సుస్థిరం

5

సేవాలాల్ జయంత్యుత్సవంలో సీఎం చంద్రబాబు నివాళి

## ఎన్టీఆర్ ట్రస్ట్‌కు రూ.50 లక్షల విరాళం



- ప్రచార హంగామా లేకుండా సేవ చేయటం ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రత్యేకత
- బలమైన సంకల్పంతో ట్రస్ట్‌ను నడుపుతున్న భువనేశ్వరికి అభినందనలు
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

8

# స్వచ్ఛాంధ్ర.. మన సంకల్పం




- లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- పరిశుభ్రతతోనే ప్రజలకు ఆరోగ్యం, మెరుగైన సమాజం
- గత ప్రభుత్వం చెత్తపై పన్ను వేస్తే.. మేము సంపద సృష్టిస్తున్నాం
- 8 నెలల్లోనే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నాం
- ఆడబిడ్డల జోలికొస్తే.. వాళ్లకిక మూడినట్టే..
- నేరస్తుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తా
- కందుకూరును ప్రకాశంలో విలీనానికి ఆమోదయోగ్యమైన నిర్ణయం
- వెలుగొండను పూర్తిచేసి కందుకూరుకు జలాలను అందిస్తా
- 'స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

3

## దళిత యువకుడిని కిడ్నాప్ చేసినందుకే వంశీ అరెస్ట్

- మంత్రి లోకేష్ స్పష్టీకరణ

8


## ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రజాసేవ



- నందమూరి బాలకృష్ణ

8

# ఎన్టీఆర్ ఆశయ సాధనకు కట్టుబడి ఉన్నాం



- సేవా కార్యక్రమాల్లో ముందుండే ఎన్టీఆర్ ట్రస్ట్‌ను అభినందిస్తున్నాను
- తలసేమియా బాధితులకు అండగా మ్యూజికల్ నైట్ నిర్వహణ మంచి నిర్ణయం
- మంచి కార్యక్రమాలకు ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుంది
- ఎన్టీఆర్ లాగే నారా భువనేశ్వరి కూడా పట్టుదల మనిషి
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంస
- యుఫోరియా మ్యూజికల్ నైట్‌కు హాజరైన ముఖ్యమంత్రి



విజయవాడ (చైతన్య రథం): 'సమాజం వల్లే మనం పైకి వచ్చాం. ఆ సమాజానికి సేవ చేయడం మనందరి బాధ్యత. ప్రతి ఒక్కరూ సంపాదనలో కొంతభాగం సేవా కార్యక్రమాలకు వెచ్చించాలి. అవనిగడ్డలో తుపాను వచ్చినా, రాయలసీమలో కష్టమొచ్చినా జోలిపట్టి ఆదుకున్న మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్. సమాజ సేవే ఆయన ఆశయం. అలాంటి ఎన్టీఆర్ ఆశయ సాధనకు కట్టుబడి ఉన్నా' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

మహోన్నత ఉద్దేశంతో నిర్వహిస్తోన్న సంగీత విభావరికి హాజరైన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ తరపున ధన్యవాదాలు తెలిపారు. హెరిటేజ్‌నే కాదు, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్‌నూ అంతే సమర్థవతంగా నడిపించే శక్తి నారా భువనేశ్వరికి ఆయన తండ్రి ఎన్టీఆర్ నుంచి వచ్చిందన్నారు. ఎన్టీఆర్ లాగానే భువనేశ్వరి కూడా పట్టుదల కలిగిన మనిషని ప్రశంసించారు. మంచి కార్యక్రమం జరగాలంటే సమర్థవంతమైన టీం ఉండాలి. ఆ టీమ్‌లో భాగంగానే ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సీఈవో రాజేంద్రకుమార్, గోపీ, ఇతర సిబ్బంది సమర్థవంతంగా పనిచేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, నా మిత్రుడు, రాష్ట్రానికి ఏదో చేయాలని తపించే వ్యక్తి పవన్‌కల్యాణ్, నటలోనే కాదు సేవా కార్యక్రమాల్లోనూ తండ్రిని మించిన బిడ్డ, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ, ఎన్టీఆర్ ట్రస్ట్‌కు మొన్నటివరకూ సేవలందించిన నారా లోకేష్, ట్రస్ట్ సభ్యురాలు నారా బ్రాహ్మణి, నందమూరి తమన్, కార్యక్రమానికి వచ్చిన కుటుంబసభ్యులు, ఎన్టీఆర్ ట్రస్ట్ సిబ్బంది, విద్యార్థులు, దాతలందరికీ అభినందనలు. మంచి కార్యక్రమానికి ప్రజలు ఇచ్చిన ఆదరణ మరువలేం. మీరు చూపించే సేవాభావానికి శిరసువంచి సెల్యూట్ చేస్తున్నాను. తలసేమియా వ్యాధితో చిన్నారులు బాధపడుతున్నారు. తలసేమియా బాధితులను ఆదుకునేందుకు ముందుకొచ్చిన ఎన్టీఆర్ ట్రస్ట్‌ను, నారా భువనేశ్వరిని అభినందిస్తున్నాను. మ్యూజికల్ నైట్ నిర్వహణలో నా ప్రమేయం లేదు. నేను ఎవరికీ చెప్పలేదు. కానీ కార్యక్రమాన్ని బ్రహ్మాండంగా చేశారు అని ముఖ్యమంత్రి అన్నారు.




## సమాజం కోసం ఎన్టీఆర్ తపించేవారు

ఎన్టీఆర్ అంటే తెలుగు జాతి పౌరుషం. మంచి పాలన మాత్రమే కాదు సమాజం కోసం ఎన్టీఆర్ నిరంతరం తపించారు. మా అత్తగారు బసవతారకం క్యాన్సర్‌తో చనిపోయారు. ఆనాడు ఆవిడకు చికిత్స అందించేందుకు సరైన ఆస్పత్రులు లేవు. ఇంకెవరూ క్యాన్సర్‌తో చనిపోకూడదని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ప్రారంభించారు. నేను ముఖ్యమంత్రి అయ్యాక ఆస్పత్రిని అభివృద్ధి చేసి నిధులు వచ్చేలా చేశాను. బాలకృష్ణ ఆస్పత్రిని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారు. మా కార్యకర్తలను పొట్టన పెట్టుకున్నారు. ఫ్యాక్షన్ పాలిటిక్స్‌లో చాలామందిని చంపేశారు. నక్సల్స్ ఉద్యమంలో, యాక్సిడెంట్లలో ఎందరినో కోల్పోయాం. టీడీపీ కుటుంబసభ్యులు అనాథలు కాకూడదని ఎన్టీఆర్ మెమోరియల్ స్కూల్ స్థాపించాం. ఆరోగ్యం, విద్య, విపత్తు సాయం, స్కిల్ డెవలప్‌మెంట్, మహిళా సాధికారతలో ఎన్టీఆర్ ట్రస్ట్ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టింది. రెడ్డీస్ ల్యాబ్ చైర్మన్ డాక్టర్ రెడ్డి చైర్మన్‌గా నాంది ఫౌండేషన్ ఏర్పాటు చేశాం. ఆయన ఆ ఫౌండేషన్‌ను ఆనంద్ మహేంద్రాకు అప్పగించారు. బసవ తారకం ఆస్పత్రి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మంచి పేరు సంపాదించాయి. నందమూరి బాలకృష్ణ తల్లిపేరుతో వైద్య సేవలు అందిస్తున్నారు. నారా భువనేశ్వరి తండ్రి పేరుతో ట్రస్ట్ ద్వారా సేవలు అందిస్తున్నారు. ఆ పుణ్య దంపతులకు దక్కిన గౌరవమిది. బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి, ఎన్టీఆర్ ట్రస్ట్ శాశ్వతంగా ఉంటాయి. 11.11.11లో స్వర వేద కార్యక్రమం గచ్చిబౌలిలో పెట్టాం. అప్పుడు శివమణి వచ్చాడు. ఇప్పుడు తమన్ యుఫోరియా మ్యూజికల్ నైట్‌కు ముందుకొచ్చారు. ఒక్కరూపాయి కూడా తీసుకోకుండా తలసేమియా బాధితులకు అండగా నిలిచిన తమన్‌ను అభినందిస్తున్నాను. నా మిత్రుడు పవన్‌కల్యాణ్ టికెట్ తీసుకోకుండా రూ.50 లక్షలు విరాళం ఇచ్చారు. మంచి కార్యక్రమానికి ముందుకొచ్చిన ఆయన్ను అభినందిస్తున్నాను. 28 ఏళ్లుగా ఎన్టీఆర్ ట్రస్ట్, 33 ఏళ్లుగా హెరిటేజ్‌ను నా కుటుంబసభ్యులు సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు.

### సేవాభావం ప్రతి ఒక్కరిలో రావాలి

సమాజం వల్లే మనం పైకి వచ్చాం. ఆ సమాజానికి సేవ చేయడం మనందరి బాధ్యత. ప్రతి ఒక్కరూ సంపాదనలో కొంతభాగం సేవా కార్యక్రమాలకు వెచ్చించాలి. అవనిగడ్డలో తుపాను వచ్చినా, రాయలసీమలో కష్టమొచ్చినా జోలి పట్టి ఆదుకున్న మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్. ఈ కార్యక్రమానికి రావడం కోసం నేను కూడా టికెట్ తీసుకున్నాను. రూ.లక్ష ఇచ్చాకే నాకు టికెట్ ఇచ్చారు. ప్రజల మద్దతుతో ఎన్టీఆర్ ట్రస్ట్ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సీఎం చంద్రబాబు అన్నారు.





చైతన్యరథం

- లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- పరిశుభ్రతతోనే ప్రజలకు ఆరోగ్యం, మెరుగైన సమాజం
- గత ప్రభుత్వం చెత్తపై పన్ను వేస్తే... మేము సంపద సృష్టిస్తున్నాం
- 8 నెలల్లోనే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నాం
- ఆడబిడ్డల జోలికొస్తే.. వాళ్లకిక మూడినట్టే..
- నేరస్తుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తా
- కందుకూరును ప్రకాశంలో విలీనానికి ఆమోదయోగ్యమైన నిర్ణయం
- వెలుగొండను పూర్తిచేసి కందుకూరుకు జలాలను అందిస్తా
- 'స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

# స్వచ్ఛాంధ్ర.. మన సంకల్పం

నెల్లూరు (చైతన్య రథం): ఏపీని స్వచ్ఛాంధ్రగా మార్చాలని సంకల్పించినట్టు సీఎం చంద్రబాబు తెలిపారు. 'స్వచ్ఛమైన ఆలోచనలతోనే రాష్ట్రానికి మేలు జరుగుతుంది. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రజలంతా నెలలో ఒక్కరోజైనా సమయం కేటాయించాలి' అని ఏపీ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లా కందుకూరు మండలం దూబగుంటలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. తొలుత నెల్లూరు జిల్లా కందుకూరులో మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్ ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలోనూ సీఎం ప్రసంగించారు. "పట్టణాల్లో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. అక్టోబరు 2నాటికి చెత్త తొలగించే బాధ్యతను మున్సిపల్ శాఖకు అప్పగించాం. పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒకరోజు కేటాయించాలి. ప్రజలు మంచిగా ఆలోచిస్తే రాష్ట్రానికి తిరుగులేదు. చెత్తను పునర్వినియోగం చేసి.. సంపద సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాం. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపునకు చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులున్నా 64 లక్షల మందికి పింఛన్ ఇస్తున్నాం. ఇబ్బందుల్లో ఉన్నవారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. సంపద సృష్టిస్తేనే అభివృద్ధి జరుగుతుంది. నేరస్థులపట్ల కఠినంగా ఉంటాం. వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తాం. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే వదిలిపెట్టం" అని చంద్రబాబు హెచ్చరించారు.

మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. దూబగుంటలో గ్రామస్థులతో కలిసి పారిశుద్ధ్య కార్యక్రమాల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు, అక్కడే గ్రామస్తులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. చెత్తనుంచి సంపద సృష్టించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని, తడి చెత్త, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో సర్పంచే ప్రథమ పౌరుడని అంటూ.. పంచాయతీ నిధులతో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి ఊరినీ ఆదర్శంగా తీర్చిదిద్దే బాధ్యత సర్పంచ్‌లదేనన్నారు. అన్ని గ్రామాలకు ర్యాంకులు ఇస్తామని, బాగా పనిచేసే సర్పంచులను సత్కరిస్తామన్నారు. రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒక్కరోజు కేటాయించాలని సీఎం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రజలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిజ్ఞ చేయించారు.

కందుకూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. కందుకూరు మున్సిపాలిటీకి రూ.50 కోట్లు మంజూరు చేస్తున్నాం. దశాబ్దాలుగా పెండింగ్‌లోవున్న కందుకూరు సమీపంలోని నాలుగు గ్రామాల గర్భ కండ్రిక భూముల సమస్యకు పరిష్కారం చూపుతాం. కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలిపేందుకు అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయాన్ని తీసుకుంటాం. వెలుగొండను పూర్తిచేసి కందుకూరుకు నీళ్లిస్తాం. నదుల అనుసంధానాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు.

'మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోయాయి. నేరస్తులపట్ల కఠినంగా ఉంటాం. నేరస్తుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తాం. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే వదిలిపెట్టం. గంజాయి ఉత్పత్తి చేస్తే ఉపేక్షించం. పట్టణాల్లో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. అక్టోబర్ 2నాటికి చెత్త తొలగించే బాధ్యతను మున్సిపల్‌శాఖకు అప్పగించాం. చెత్తను పునర్వినియోగం చేసేందుకు కృషి చేస్తున్నాం. చెత్త నుంచి సంపద సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాం. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపునకు యత్నిస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పు చేసిందని, గత ప్రభుత్వం చేసిన అప్పునకు అసలు, వడ్డీలు కట్టాల్సి ఉందన్నారు. అప్పులు చెల్లించాలని కొందరు ప్రభుత్వ కార్యాలయాలకు వస్తున్నారని సీఎం వివరించారు. 'మా ప్రభుత్వం వచ్చిన 8 నెలల్లోనే అభివృద్ధిని పరుగులు పెట్టించాం. సంక్షేమాన్ని పరుగులు పెట్టించాలనే సంకల్పం ఉన్నా.. ఖజానా ఖాళీగా ఉంది. ప్రతినెలా పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్ ఇస్తున్నాం. ఏడాదికి రూ.33 వేల కోట్లు పింఛన్ల రూపంలో ఇస్తున్నాం. ఇబ్బందుల్లోవున్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. ప్రజల్లో ఉత్సాహం చూస్తే నాకు ఎక్కడా లేని ధైర్యం వస్తుంది. ప్రజలకు సేవలు అందించడమే నా లక్ష్యం అని చంద్రబాబు పేర్కొన్నారు.

ఐదేళ్లపాటు రోడ్ల మీద తట్టెడు మట్టి కూడా వేయలేని అసమర్థ పాలన వైసీపీ సాగించిందని దుయ్యబట్టారు. కూటమి అధికారంలోకి రాగానే రోడ్ల మీద గుంతలన్నీ పూడ్చాం. పెన్షన్లకు ఇప్పటికే రూ.22 వేల కోట్లు ఖర్చు చేశాం. దీపం కింద ఉచిత సిలిండర్ ఇచ్చాం. వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చాం. మెసేజ్ పెడితే చాలు సర్టిఫికెట్ అందుతుంది. ప్రజలు ఆఫీసులకు తిరిగే పని లేకుండా సులభతరం చేశాం. ఎన్టీఆర్ హయాంలో మండల వ్యవస్థలు తీసుకొచ్చారు. మా హయాంలో ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చాం. ఇప్పుడు సెల్‌ఫోన్ ద్వారానే సేవలు పొందేలా చేశాం. ఇంటి మీదనే విద్యుదుత్పత్తి చేసుకునే పరిస్థితులు వచ్చాయి. పీఎం సూర్యఘర్ కింద సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేస్తున్నాం. వినూత్నమైన ఆలోచనలతో ముందుకు వెళ్తున్నాం. కష్టపడి పనిచేయడం కాదు, స్మార్ట్ వర్క్ చేయడం నేర్చుకోవాలి. పేదరికం లేని సమాజం నా కల. దేవుడు నాకు ఎంత శక్తి ఇస్తే అంత సేవ చేస్తానని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.



## యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు


రాష్ట్రంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు రాబోతున్నాయి. తద్వారా యువతకు ఉద్యోగాలు కల్పిస్తాము. స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్ల ద్వారా యువతలో వృత్తి నైపుణ్యాలు మెరుగుపరుస్తాం. పేదరికం లేని సమాజమే నా లక్ష్యం. నెల్లూరులో రూ. 330 కోట్లతో 620 మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించే 10 మెగావాట్ల వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ ను, రాజమండ్రిలో 340 కోట్లతో 640 మెట్రిక్ టన్నుల చెత్త తొలగించే 12 మెగావాట్ల వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ ను ఏర్పాటు చేయబోతున్నాము. రూ. 60 కోట్లతో ఉపాధి హామీ పథకం ద్వారా ఇంకుడు గుంతలను నిర్మిస్తున్నాము. 300 గ్రామాలను ఓడిఎఫ్ ప్లస్ గా త్వరలో డిక్లేర్ చేస్తాం. రాష్ట్రంలో 29 శాతం ఉన్న గ్రీన్ కవర్ ను 50 శాతానికి పెంచేందుకు కృషి చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు.


దూబగుంట గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను, స్వచ్ఛాంధ్ర లక్ష్యం దిశగా ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం సాఫ్ట్‌వేర్ ఉద్యోగులతో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా కందుకూరులో స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కోరారు.








మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన
స్వచ్ఛమైన వాతావరణం, ఇంటి దగ్గర, పనిచేసే


స్వచ్ఛ ఆంధ్ర
















Fee Reimbursement
Thank You
CM Sir



చైతన్యరథం

# జీరో పావర్టీకి గిరిజనం!





- సంక్షేమాన్ని అందిస్తూనే.. చట్టాలను పరిరక్షిస్తాం
- రాజకీయ అవకాశాలతో ఆర్థిక దన్నునిచ్చింది టీడీపీనే
- సమైక్యాంధ్రలో తాండాలను పంచాయితీలు చేశాం..
- సేవాలాల్ సేవలు భావితరాలకు ఆదర్శనీయం
- ఆయన సిద్ధాంతాలు ప్రజల గుండెల్లో సుస్థిరం
- సేవాలాల్ జయంత్యుత్సవంలో సీఎం చంద్రబాబు నివాళి

ఉండవల్లి (చైతన్య రథం): సమగ్ర ప్రణాళికతో గిరిజనుల్లో పేదరికాన్ని నిర్మూలిస్తామని, గిరిజన చట్టాలను కాపాడతామని సీఎం చంద్రబాబు భరోసా నిచ్చారు. గిరిజనులను ఆర్థికంగా ఆదుకునేందుకు ఎన్టీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని ఆయన స్ఫూర్తితో గిరిజనులకు రాజకీయ అవకాశాలు కల్పించి అండగా నిలిచామన్నారు. బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహ రాజ్ జయంతి సందర్భంగా ఉండవల్లిలోని తన నివా సంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ముఖ్యమంత్రి నివాళులర్పించారు. తన బోధనలు, రచనలతో సమాజాన్ని చైతన్యపర్చిన సేవాలాల్ జయంతిని అధికారిక కార్యక్రమంగా నిర్వహిస్తున్నా మని సీఎం చంద్రబాబు తెలిపారు.

## సంత్ సేవాలాల్ స్ఫూర్తిని భావితరాలకు అందిస్తాం

'నేడు పవిత్రమైన రోజు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 288వ జయంతిని ఘనంగా జరుపుకుంటున్నాం. 288 ఏళ్ల క్రితం పుట్టిన భారతీయ సామాజిక మత సంస్కర్త, బంజారాల ఆధ్యాత్మిక గురువు సేవాలాల్ తన బోధనలతో ఈ ప్రపంచానికి దశ దిశా నిర్దేశించారు. బంజారా గ్రామాల్లో ప్రజలు ఆయన్ను నిత్యం గుర్తుచేసుకుని పూజిస్తారు. మనది పుణ్యభూమి. ఎందరో మహానుభావులు ఈ తెలుగునేలపై పుట్టారు. 1739, ఫిబ్రవరి 15న వెనుకబడిన అనంతపురం జిల్లా గుత్తి మండలం రామ్‌జీ నాయక్ తాండాలో భీమానాయక్, ధర్మణి మాత దంపతులకు సేవాలాల్ జన్మించారు. పేద కుటుంబంలో పుట్టిన వ్యక్తి ప్రజలను ఎంతలా ప్రభావితం చేస్తారు, వారు అవలంభించిన సిద్ధాంతాలు ప్రజల గుండెల్లో శాశ్వతంగా ఎలా నిలిచిపోతాయి అనే దానికి సేవాలాల్ నిదర్శనం. ఆ మహనీయుని స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే ఆయన జయంతిని రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహిస్తున్నాం. ఆయన పుట్టిన గ్రామంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు రూ.50 లక్షలు విడుదల చేయాల్సిందిగా ఆదేశించాము. అమ్మ భవానీని తన గురువు, మార్గదర్శకురాలిగా స్వీకరించి, అన్ని విద్యలు నేర్చుకుని ప్రజలకు ఎనలేని సేవలు అందించారు సేవాలాల్. 300 ఏళ్లకంటే ముందే మూఢ నమ్మకాలను రూపుమాపేందుకు ఎంతో కృషి చేశారు. సాక్షాత్తు అమ్మవారిని పూజించాలని ఫలితం ఆశించవద్దని బంజారాలకు చెప్పారు. హింస మహా పాపమని అహింసా మార్గానికి కట్టుబడి ఉండాలని సేవాలాల్ సిద్ధాంతాలు చెబుతున్నాయి. మహాత్ముని కంటే ముందే సేవాలాల్ అహింసా మార్గాన్ని బోధించారు. వాటిని గాంధీజీ సహా ఎందరో మహాను భావులు ఆచరించి దేశానికి విముక్తి కలిగించారు. బ్రిటీష్ వారు, అన్యమత పాలకులు బంజారాలను మతమార్పిడిపై ఒత్తిడి తెచ్చినా సేవాలాల్ తలవంచ లేదు.

ప్రజల కోసం అనేక ఉద్యోమాలు చేశారు. వీటిలో పేరీ ఫర్ ఒకటి. మత మార్పిడులు అరికట్టడం, ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, క్షేత్ర ధర్మాన్ని రక్షించడం సేవాలాల్ సిద్ధాంతాలు. సేవాలాల్ ఒక్క ఏపీకే కాకుండా దేశమంతా తిరిగి విద్య, వైద్యంపై ప్రజలను చైతన్య పరిచారు. పేదలకు సేవ చేయడం, సామాన్యుడిగా జీవించడం నేర్పించారు' అని చంద్రబాబు పేర్కొన్నారు.

## గిరిజన చట్టాలను కాపాడతాం

'సేవాలాల్ వంటి మహనీయుల స్ఫూర్తితో అందరి మనోభావాలు కాపాడుతూనే సమాజహితం కోసం పనిచేస్తున్నాము. ఎన్టీఆర్ పేదలకు ముఖ్యంగా గిరిజనులకు సేవ చేసి చూపించారు. ఆయన స్ఫూర్తితో కొండప్రాంతాల్లో ఉండే గిరిజనులతోపాటు, మైదానంలో ఉండే యానాదులు, బంజారాలు, చెంచులకు సంక్షేమం అందిస్తున్నాము. గిరిజన చట్టాలను కాపాడతాం. గిరిజన, మైదాన ప్రాంతాల్లో జీరో పావర్టీ ప్రణాళిక పెట్టుకున్నాం. పేదలు ఎక్కువ ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాల ద్వారా సేవలు అందిస్తాము. ఉగాదినుంచి పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుడతాం. ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది... అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతనివ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. పబ్లిక్-ప్రైవేట్-పీపుల్స్-పార్టనర్ షిప్ విధానం అమలు ద్వారా పేదరిక నిర్మూలనకు అడుగులు వేస్తాం. సంపద సృష్టించి పేదలకు అందిస్తాము. ప్రజలే మనకు ఆస్తి. దృఢ సంకల్పం, దూరదృష్టితో పనిచేసిన దైవ సమానుడైన సేవాలాల్ ఆశయాలను నెరవేర్చుతాం. వెల్తీ, హెల్తీ, హ్యాపీ మా నినాదం.

ఈ మూడు సిద్ధాంతాల ఆధారంగా స్వర్ణాంధ్ర విజన్ 2047 రూపొందించాము. దాని కోసం 24 గంటలూ పనిచేస్తాం. సమాజంలో ప్రతి పేదవారికి అండగా పనిచేస్తాం. శ్రీ సేవాలాల్ ఆశయాలను చిత్తశుద్ధితో అమలుచేసి గిరిజనులను అన్నివిధాలా పైకి తీసుకొస్తాం. సమైక్యాంధ్రలో 500 జనాభా ఉన్న గిరిజన తండాల్లో అగ్రవర్ణాల వారే పెత్తనం చేసేవారు. దీంతో ఆ తాండాలను పంచాయతీలుగా మార్చాం. ఆర్థికంగా అండగా నిలిచాం. గిరిజనులను ఎమ్మెల్యేలు, మంత్రులను చేశాం. ఉమ్మడి రాష్ట్రంలో వరంగల్‌కు చెందిన చందూలాల్‌ను మొదటిసారిగా మంత్రిని చేశాం. బంజారాలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, అందుకు తగిన సహాయ, సహకారాలు అందిస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## సంత్ సేవాలాల్ మార్గం ఆదర్శనీయం

**- మంత్రి లోకేష్ నివాళి**

అమరావతి (చైతన్యరథం): గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహరాజ్ సమాజ శ్రేయస్సు కోసం చూపించిన మార్గం ఆదర్శనీయమని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ కొనియాడారు. శనివారం సేవాలాల్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి మంత్రి లోకేష్ నివాళులర్పించారు. తన పాటలు, రచనల ద్వారా ప్రజలను జాగృతం చేయడానికి సేవాలాల్ ప్రవచించిన ప్రబోధాలు అందరికీ ఆదర్శనీయమన్నారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి సేవాలాల్ పునాదులు వేశారన్నారు. దేశం గర్వించదగ్గ ఆధ్యాత్మిక వేత్త సేవాలాల్ మహరాజ్ అని మంత్రి లోకేష్ నివాళులర్పించారు.



## గ్లోబల్ లీడర్‌గా తన పాత్రను మోదీ సుస్థిరం చేస్తున్నారు...

**ఫ్రాన్స్, యూఎస్ పర్యటనపై సీఎం చంద్రబాబు అభినందనలు**

అమరావతి (చైతన్య రథం): ప్రధాని నరేంద్ర మోదీ.. ఫ్రాన్స్,అమెరికా పర్యటన విజయవంతం కావడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఇరు దేశాలతో వాణిజ్యం, రక్షణ, ఇంధన సం బంధాలను తన పర్యటన ద్వారా మోదీ బలోపేతం చేశారన్నారు. ఏఐ యాక్షన్ సమ్మిట్‌కు సహ అధ్యక్షత వహించడం, గ్లోబల్ ఏఐ ఇన్నోవేషన్‌లో దేశాన్ని ముం దంజలో ఉంచడంలో ప్రధానమంత్రి నాయకత్వ పటిమ ఎంతో అభినందనీయ మని కొనియాడారు. దూరదృష్టి, అంకిత భావంతో మోదీ మన దేశాన్ని వికసిత్



భారత్ 2047 వైపు నడిపిస్తున్నారని పేర్కొ న్నారు. ప్రపంచ నేతగా ఆపాత్రను సుస్థిరం చేస్తున్నారన్నారు. సరైన సమయంలో సరైన నాయకుడు భారత్‌కు దొరకడం గొప్ప వరమని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## ఉపకార వేతనం పెంచండి

- మంత్రి లోకేష్‌కు వెటర్నరీ విద్యార్థుల వినతి
- పశుసంవర్ధక మంత్రితో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని లోకేష్ హామీ

విజయవాడ (చైతన్యరథం): ఉపకార వేతనం పెంపును కోరుతూ సమ్మెచేస్తున్న శ్రీవెంకటేశ్వర వెటర్నరీ వర్సిటీ విద్యార్థు లు శనివారం గన్నవరం ఎయిర్ పోర్టు వెలుపల రాష్ట్ర విద్య, ఐటీ ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి నారా లోకేష్‌ను కలి శారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సమస్యలను తెలియజేస్తూ... గత 13 సంవత్సరాలుగా తాము విశ్వవిద్యాలయ అధికారులు,రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు అనేక మార్లు తమ సమస్యలపై విన్నవిం చినా పరిష్కారం కాలేదని తెలిపారు. వెటర్నరీ యుజి ఇంటర్న్‌లు, పిజి స్కాల ర్‌లు, పిహెచ్‌డి పరిశోధకులకు వైద్య కోర్సులతో సమానంగా స్టైఫండ్ ఇవ్వా లని కోరారు. పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా ప్రతిసంవత్సరం 15శాతం చొప్పున స్టైఫండ్‌ను పెంచాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల వినతిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ..పశుసంవర్ధక మంత్రి అచ్చెన్నాయుడితో మాట్లాడి పశువైద్య విద్యార్థుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.




# ప్రజాసేవకే ఎన్టీఆర్ ట్రస్ట్ అంకితం

- తలసేమియా బాధితులకు అండగా నిలిచేందుకే యూఫోరియా మ్యూజికల్ నైట్
- ఒక ఛారిటీ ప్రోగ్రాంకి ఇంత మంది వస్తారనుకోలేదు
- ఈ స్పందనతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలనే ధైర్యం, ప్రోత్సాహం వచ్చాయి
- రక్తదానం ప్రాణదానంతో సమానం
- టిక్కెట్ కొనివచ్చిన సీఎం చంద్రబాబుకి ప్రత్యేక ధన్యవాదాలు
- నారా భువనేశ్వరి భావోద్వేగం

విజయవాడ (చైతన్యరథం): ప్రజాసేవకే ఎన్టీఆర్ ట్రస్ట్ అంకితం.. తలసేమియా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించి, ఆ వ్యాధితో బాధపడే బిడ్డలను ఆదుకోవాలనే సదుద్దేశంతోనే యూఫోరియా మ్యూజికల్ నైట్ నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. తలసేమియా బాధితుల సహాయార్థం ఏర్పాటు చేసిన మ్యూజికల్ నైట్‌కు మంచి మనసులు ఇంతలా స్పందించడం గొప్ప విజయం అన్నారు. సమాజంలో మంచి మిగిలే ఉంది.. మంచి పనికి ప్రజల మద్దతు ఉంటుంది అనడానికి ఇక్కడికి పెద్దసంఖ్యలో వచ్చిన వారే నిదర్శనమన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయవాడలో శనివారం నిర్వహించిన యుఫోరియా మ్యూజికల్ నైట్‌లో భువనేశ్వరి మాట్లాడారు.

## తలసేమియా బాధితులకు అండగా

ఒక ఛారిటీ కార్యక్రమానికి ఇంతమంది వస్తారని ఊహించలేదు. కార్యక్రమానికి అనుకున్న దానికంటే మంచి స్పందన వచ్చింది. మీ స్పందన చూశాక ఇంకా ఎక్కువ సేవా కార్యక్రమాలు చేయాలనే ధైర్యం, ప్రోత్సాహం వచ్చాయి. ప్రపంచంలో అతి భయంకరమైన వ్యాధి తలసేమియా. ఆ వ్యాధితో బాధపడే బిడ్డలను ఆదుకోవాలన్న సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టాము. ఎన్టీఆర్ ట్రస్ట్ యూఫోరియా మ్యూజికల్ నైట్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం తలసేమియా బాధితుల జీవితాలకు మంచి భరోసా ఇవ్వడం. ముఖ్యమంత్రి అయి ఉండీ ఒక సాధారణ వ్యక్తిగా టికెట్ కొని కార్యక్రమానికి వచ్చిన చంద్రబాబునాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, అగ్రనటుడు బాలకృష్ణకి కూడా నా హృదయపూర్వక ధన్యవాదాలు. తలసేమియా బాధితులు రక్తంలో హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉండి ఊపిరి తీసుకోవడానికి కూడా చాలా ఇబ్బంది పడుతుంటారు. అలాంటి వారికి ప్రతి రెండువారాలకు ఒకసారి రక్తమార్పిడి జరగాలి. అలాంటి వారి కష్టాలు, బాధలు చూశాక, వారిని కలిసిన సమయంలో వారి కోసం ట్రస్ట్ ఏమి చేయగలదని ఆలోచించాం. అప్పుడే తలసేమియా ట్రస్ట్ పెట్టాలని నిశ్చయించుకున్నాము. ఒక్కో తలసేమియా కేంద్రం ఏర్పాటుకు సుమారు రూ. 40 నుంచి రూ.50 లక్షల వరకు ఖర్చవుతుంది. దానికోసమే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి తలసేమియా కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించాము. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఏమీ ఆశించకుండా తన బృందంతో ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి అంగీకరించారు. ఆయనకు, ఆయన బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నానని భువనేశ్వరి అన్నారు.



## ప్రజాసేవలో ఎన్టీఆర్ ట్రస్ట్

మాతో పాటు ఎంతోమంది ఈ ప్రయాణంలో ముందుకు నడపడానికి ప్రోత్సాహం, ధైర్యం ఇచ్చారు. లోకంలో పుట్టిన ప్రతి ప్రాణి సుఖ,సంతోషాలతో ఉండాలని మా నాన్న, స్వర్గీయ ఎన్.టీ.ఆర్ భావించేవారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ను 1997 ఫిబ్రవరి 15న ఏర్పాటు చేశాము. 28 ఏళ్ల ట్రస్ట్ ప్రయాణంలో ఆరోగ్యం, విద్య, విపత్తు సహాయం, ఉపాధికల్పన, మహిళా సాధికారతకు విశేష సేవలందిస్తూ, లక్షలాది మందికి సాయం చేస్తున్నామనే సంతృప్తి మా ట్రస్ట్ కు మిగిలింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎవరికి ఏ కష్టం వచ్చినా ఎన్టీఆర్ ట్రస్ట్ ముందుంటుంది. ట్రస్ట్ ద్వారా హైదరాబాద్, తిరుపతి, విశాఖపట్నం, రాజమహేంద్రవరంలో నాలుగు బ్లడ్ బ్యాంకులు నిర్వహిస్తున్నాము. 4.91లక్షల యూనిట్ల రక్తం దాతల నుంచి స్వీకరించి, అవసరమైన 8.70లక్షల మంది పేషంట్లకు అందించాము. 13 వేలకు పైగా హెల్త్ క్యాంపులు నిర్వహించి, 20లక్షల మంది పేషంట్లకు దాదాపు రూ.23 కోట్ల విలువైన మందులు అందించాము. సంజీవని ఉచిత క్లినిక్ లో భాగంగా 4 మొబైల్ ఆసుపత్రుల ద్వారా 2 లక్షల మందికి ఉచిత వైద్యసేవలు అందించడం గొప్ప విషయం. చదువుతోనే భవిష్యత్ అనే నానుడిని బలంగా నమ్మి 2వేల మందికి పైగా అనాథపిల్లలకు ఉచిత విద్య, వసతి, ఆహారం అందించడంలో మా ఎన్టీఆర్ ట్రస్ట్ ముందుందని భువనేశ్వరి తెలిపారు.

## కరోనా సమయంలో ట్రస్ట్ ద్వారా సేవలు

ఆడబిడ్డలు ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడాలని 7,531 మందికి టైలరింగ్, నెట్ వర్కింగ్, స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ అందించి ఉపాధి కల్పించాం. కోవిడ్ సమయంలో 3 లక్షల మాస్కులతో పాటు ఉచిత మందులు అందించాం. రాష్ట్రంలోని 3 ప్రాంతాల్లో రూ.కోటి 30 లక్షలతో ఆక్సిజన్ ప్లాంట్లను ట్రస్ట్ ఏర్పాటు చేసింది. కోవిడ్ సమయంలో ఎవరూ బయటకురాలేని స్థితిలో మా వాలంటీర్లు అందించిన సేవలు నిజంగా అభినందనీయం. వారికి ఒక కాల్ వస్తే చాలు.. అర్ధరాత్రి అని కూడా లేకుండా సేవలు అందించారు. కోవిడ్ సమయంలో చనిపోయిన వారి అంతిమ సంస్కారాలు కూడా మా ట్రస్ట్ ద్వారా నిర్వహించాం. కర్నూలు వరదలు, విజయవాడ.. గోదావరి వరదలు, హుద్ హుద్ తుఫాన్ వంటి విపత్తుల సమయంలో లక్షలాది నిరాశ్రయులకు అండగా నిలిచి ఆదుకున్నాము. కడప జిల్లాలో అన్నమయ్య డ్యామ్ గేట్లు కొట్టుకుపోయినప్పుడు ఆ ప్రాంతాల్లో ప్రాణాలు కోల్పోయిన 48 కుటుంబాలకు, ఒక్కో కుటుంబానికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం చేశాము. ఇప్పటివరకు 22లక్షల మందికి విపత్తుల సమయంలో ఎన్టీఆర్ ట్రస్ట్ సాయంచేసిందని గర్వంగా చెప్పగలనని భువనేశ్వరి పేర్కొన్నారు.



## రక్తదానం ప్రాణదానంతో సమానం

మీ అందరికీ ఒకటే విజ్ఞప్తి. రక్తదానం చేయడమంటే ప్రాణదానం చేయడమే. ఇక్కడకు వచ్చిన యువత.. మీ కుటుంబాలను, స్నేహితులను ప్రోత్సహించి ప్రతి ఒక్కరూ ట్రస్ట్ నిర్వహించే బ్లడ్ డొనేషన్ డ్రైవ్‌లో పాల్గొనాలని కోరుతున్నాను. ఎందుకంటే మీరు దానం చేసే ప్రతి రక్తపు బొట్టు చాలామంది జీవితాలు నిలబెడుతుందని గుర్తుంచుకోండి.

ఇన్ని సంవత్సరాలుగా మా ట్రస్ట్ ఇన్ని కార్యక్రమాలు చేయడానికి ఒక నాయకుడు.. ఒక విజనరీ ఆలోచనలున్నాయి. అలానే మా బృందం చేసిన గొప్పసేవలు ఉన్నాయి. 24/7 కష్టపడుతున్న మా బృందం సహాయ, సహకారాల వల్లనే ఇన్ని సేవా కార్యక్రమాలు చేపట్టగలుగుతున్నాము. ఈ కార్యక్రమం ఇంత విజయవంతం కావడానికి కారకులైన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ కార్యక్రమం మరెన్నో మంచి పనులు చేసేందుకు ఎంతో స్ఫూర్తిగా నిలిచిందని నారా భువనేశ్వరి అన్నారు.



# ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే..
# పేదల ముఖంలో చిరునవ్వు!

- ప్రజాసేవే పరమావధిగా సేవా కార్యక్రమాలు
- విస్తృతమైన సేవలతో ప్రజల మనసులు గెలిచిన ట్రస్ట్
- అనాథలు, ఆపన్నులకు ఉచిత వసతితో కూడిన విద్య
- ట్రస్ట్ ఆధ్వర్యంలో త్వరలోనే బ్లడ్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు
- యుఫోరియా మ్యూజికల్ నైట్‌లో మంత్రి నారా లోకేష్



విజయవాడ (చైతన్యరథం): ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే పేదవారి ముఖంలో చిరునవ్వు, ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే భరోసా, ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే నమ్మకం అని రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ ఎన్టీఆర్ స్ఫూర్తి, చంద్రబాబు ఆలోచన, భువనేశ్వరి ఆచరణే ఎన్టీఆర్ ట్రస్ట్ అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ 28వ వార్షికోత్సవం సందర్భంగా తలసేమియా బాధితుల కోసం విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో శనివారం నిర్వహించిన యుఫోరియా మ్యూజికల్ నైట్‌లో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా తలసీమియా బాధితులకు సహాయం చెయ్యడానికి ముందుకు వచ్చిన అందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. మీరు ఇచ్చిన ప్రతి రూపాయి ఒక ప్రాణాన్ని కాపాడుతుంది. 1997లో ఒక్క అడుగుతో ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రయాణం ప్రారంభమైంది. 28 ఏళ్ల ప్రస్థానంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ ట్రస్ట్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించింది. విద్య, వైద్యం, స్వయం ఉపాధి, సురక్షిత తాగునీరు ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ తెలుగు ప్రజల మనస్సు గెలుచుకుంది. ప్రకృతి వైపరీత్యాలు వస్తే ప్రజల్ని అందరి కంటే ముందు పలకరించేది, సాయం అందించేది ఎన్టీఆర్ ట్రస్ట్. స్త్రీ శక్తితో మహిళలు సొంత కాళ్ళ పై నిలబడే శక్తిని ఇచ్చింది ఎన్టీఆర్ ట్రస్ట్ అని పేర్కొన్నారు.

## ఫ్యాక్షన్ బాధిత కుటుంబాలకు అండగా...

ఫ్యాక్షన్ హింసకు గురైన అనేక కుటుంబాలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆశాజ్యోతిగా నిలిచింది, వారికి విద్య, ఆర్థిక మద్దతును అందిస్తోంది. నా పాదయాత్రలో.. ట్రస్ట్ చాలా మంది చిన్న పిల్లల జీవితాలను ఎలా మార్చేసిందో నేను ప్రత్యక్షంగా చూశాను. అనంతపు రానికి చెందిన శ్రావణి అనే యువతి నన్ను కలిసింది. వీరి తండ్రి తగరకుంట ప్రభాకర్ ఫ్యాక్షన్ హింసలో మృతి చెందారు.శ్రావణి,ఆమె ఐదుగురు తోబుట్టువులు ఎన్టీఆర్ మోడల్ స్కూల్‌లో విద్యను అభ్యసించారు, వారిలో నలుగురు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు అయ్యారు. చిన్నవారైన శ్రావణి ఇప్పుడు బెంగళూరులో పని చేస్తోంది, ఇది ట్రస్ట్ సేవల సానుకూల ప్రభావానికి నిదర్శనం. మౌనిక అనే యువతి నన్ను అనంతపురం లో కలిసింది.ఫ్యాక్షన్ హింసలో ఆమె తండ్రి శ్రీనివాస్ గౌడ్ చనిపోయారు. మౌనిక, ఆమె సోదరి, నాగమణి, ఎన్టీఆర్ మోడల్ స్కూల్‌లో చదువుకున్నారు, నాగమణి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తోంది. మౌనిక వ్యవసాయ శాస్త్రంలో ఎంఎస్సీ పూర్తి చేసిందని మంత్రి లోకేష్ తెలిపారు.

## వరదబాధితులకు ఆపన్నహస్తం

అధికారంతో సంబంధం లేకుండా ఎన్టీఆర్ ట్రస్ట్ చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని మంత్రి లోకేష్ కొనియాడారు. 2013 ఉత్తరాఖండ్ వరదల్లో 510 మంది తెలుగు ప్రజలు అక్కడ చిక్కుకు పోయారు. ఆ సమయంలో విదేశీ పర్యటనకు వెళ్లి తిరిగి వచ్చిన చంద్రబాబునాయుడు జెట్ లాగ్‌లో ఉన్నప్పటికీ వేగంగా స్పందించారు. ఉత్తరాఖండ్‌లో చిక్కుకుపోయిన తెలుగు ప్రజలను రక్షించి స్వదేశానికి తీసుకురావడానికి ప్రత్యేక విమానాన్ని ఏర్పాటు చేశారు. వరద బాధితులను విమానాశ్రయం నుండి వారి వారి గ్రామాలకు చేర్చడానికి ప్రత్యేక బస్సులను కూడా ఏర్పాటు చేశారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో స్పందించడంలో ఎన్టీఆర్ ట్రస్ట్ చురుకైన పాత్ర పోషిస్తోంది. ఉత్తరాఖండ్ వరదలు, హుద్ హుద్ తుఫాన్, తిత్లీ తుఫాన్‌చ కర్నూలు వరదలు, గోదావరి వరదలు, గత ఏడాది విజయవాడ వరదల సమయంలో బాధితులకు అండగా నిలచింది. అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయిన సమయంలో 48 బాధిత కుటుంబాలకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఆపన్నులకు అండగా నిలుస్తూ సహాయక చర్యల్లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుంది. అవసరమైన వారికి సకాలంలో సమర్థవంతమైన సేవలను అందిస్తోందని మంత్రి లోకేష్ వివరించారు.

## ఆరోగ్యసేవల్లో మేటి ఎన్టీఆర్ ట్రస్ట్

ప్రపంచాన్ని వణికించిన కోవిడ్-19 మహమ్మారి బాధితులను ఆదుకోవడాన్ని ఎన్టీఆర్ ట్రస్ట్ సవాలుగా స్వీకరించింది. క్లిష్టమైన సమయంలో అవసరమైన వారికి అండగా నిలచింది. మాస్కులు, మందులు, ఆక్సిజన్‌ను పంపిణీ చేశాం. కోవిడ్ బాధితుల ప్రాణాలను రక్షించడానికి ట్రస్ట్ కార్యకర్తలు అహరాహం శ్రమించారు. మా ప్రయత్నాలు అక్కడితో ఆగలేదు. కోవిడ్-19 కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి అంత్యక్రియల కోసం కూడా మేము సాయం అందించాం. దానాలన్నింటిలో కీలకమైన రక్తదానంలో ఎన్టీఆర్ ట్రస్ట్ కీలకపాత్ర వహిస్తోంది. ఇప్పటివరకు 8.70 లక్షల మంది రోగులకు రక్తాన్ని అందించడం ద్వారా ట్రస్ట్ లక్షలాది బాధితుల ప్రాణాలను కాపాడింది. తలసేమియా, జన్యుపరమైన రుగ్మతతో బాధపడుతున్న 200 మంది పిల్లలు ట్రస్ట్ నుండి రక్తాన్ని పొందుతున్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ మందులను కూడా అందిస్తోంది. ఇప్పటివరకు 13వేల ఆరోగ్య శిబిరాలు, రూ.23 కోట్ల విలువైన మందులను పంపిణీ చేసింది. ట్రస్ట్ ఆధ్వర్యాన సంజీవని ఆరోగ్య క్లినిక్‌లు, నాలుగు మొబైల్ బస్సులను నడుపుతున్నాం. అవసరమైన వారికి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తున్నాం. 2,020 మంది అనాథలకు పూర్తిగా ఉచిత వసతి, విద్యను ఎన్టీఆర్ ట్రస్ట్ అందిస్తోంది. స్త్రీ శక్తి కార్యక్రమం కింద టైలరింగ్ శిక్షణ ద్వారా 7,531 మంది మహిళలు ప్రయోజనం పొందారు. త్వరలోనే మరిన్ని బ్లడ్ బ్యాంకులు, బ్లడ్ రీసెర్చ్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. నిరంతరం ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్న ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ భువనేశ్వరి, ట్రస్ట్ టీమ్, సంగీత దర్శకుడు తమన్, హాజరైన వారందరికీ మంత్రి లోకేష్ ధన్యవాదాలు తెలిపారు.






# నేడు ఢిల్లీకి మంత్రి సవిత

- భారత్ టెక్స్-2025 లో పాల్గొన్ననున్నమంత్రి
- రాష్ట్రంలో పెట్టుబడులకు పలు పారిశ్రామికవేత్తలతో భేటీ
- చేనేత వస్త్రాల మార్కెటింగ్ విస్తరణకు చర్చలు

అమరావతి (చైతన్యరథం): ఢిల్లీలో జరుగుతున్న భారత్ టెక్స్-2025 కార్యక్రమంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్ సవిత పాల్గొనున్నారు. ఈ మేరకు ఆదివారం ఉదయం ఆమె ఢిల్లీ బయలుదేరి వెళుతున్నారు. చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించాలన్న లక్ష్యంతో పాటు పెట్టుబడుల కోసం కేంద్ర ప్రభుత్వం భారత్ టెక్స్-2025 ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ నెల 14వ తేదీన ప్రారంభమైన భారత్ టెక్స్ ఎగ్జిబిషన్ ఈ నెల 17వ తేదీ వరకూ నాలుగు రోజుల పాటు కొనసాగనుంది. ఈ ఎగ్జిబిషన్‌లో రాష్ట్రానికి చెందిన చేనేత సంస్థలతో పాటు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు కూడా స్టాళ్లు ఏర్పాటు చేశాయి. ఈ ఎగ్జిబిషన్ నిర్వహణతో చేనేత వస్త్రాల అమ్మకాలు పెరగడంతో పాటు డిజైన్లు, దుస్తుల తయారీలో మెళకువలపై అవగాహన పెంపొందించుకునే అవకాశం ఉంది. భారత్ టెక్స్ ఎగ్జిబిషన్ లో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో ఏపీ పెవిలియన్‌ను ఏర్పాటు చేశారు. ఈ పెవిలియన్ లో ఆప్కో, లేపాక్షి సహా పలు ప్రైవేటు కంపెనీలు స్టాళ్లు ఏర్పాటు చేశాయి. ప్రధాని నరేంద్రమోదీ ఆదివారం భారత్ టెక్స్ ను సందర్శించి, టెక్స్ టైల్స్ సంస్థ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర చేనేత,జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హాజరుకానున్నారు. ఆది, సోమవారాల్లో ఢిల్లీలోని ఉండి, రాష్ట్రంలో చేనేత రంగంలో పెట్టుబడుల కోసం ఎకానమిక్ డవలప్ మెంట్ బోర్డు ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో మంత్రి భేటీ కానున్నారు. రాష్ట్రంలో తయారవుతున్న చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ పెంచేలా కూడా భేటీలను



వినియోగించుకునేలా మంత్రి సవిత ప్రణాళికలు రూపొందించుకున్నారు. మంత్రి వెంట పలువురు చేనేత, జౌళి శాఖాధికారులు ఢిల్లీకి వెళ్లనున్నారు.

- యుఫోరియా మ్యూజికల్ నైట్‌కు టిక్కెట్ కొనకుండా రావటం చిన్నతనంగా అనిపించింది
- అందుకు తలసేమియా బాధితులకు నా వంతుగా విరాళం
- ప్రచార హంగామా లేకుండా సేవ చేయటం ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రత్యేకత
- బలమైన సంకల్పంతో ట్రస్ట్‌ను నడుపుతున్న భువనేశ్వరికి అభినందనలు
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

# ఎన్టీఆర్ ట్రస్ట్‌కు రూ.50 లక్షల విరాళం



విజయవాడ (చైతన్యరథం): ఎలాంటి ప్రచారాన్ని ఆశించకుండా సేవ చేసుకుంటూ వెళ్లడం ఎన్టీఆర్ ట్రస్టుకు ఉన్న ప్రత్యేకత అని, మరో వందేళ్ల పాటు ఇది కొనసాగాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆకాంక్షించారు. ఎన్టీఆర్ ట్రస్ట్‌కు రూ.50 లక్షల విరాళం ప్రకటించారు. తలసేమియా బాధితుల కోసం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో శనివారం రాత్రి నిర్వహించిన 'యూఫోరియా మ్యూజికల్ నైట్ ఈవెంట్లో ఆయన ప్రసంగించారు.

ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అంటే నాకు అపారమైన గౌరవం. కష్టాలు, ఒడుదొడుకుల్లో కూడా చెక్కు చెదరకుండా బలమైన సంకల్పంతో ఉన్న ఆమెను దగ్గరి నుంచి చూశా. అలాంటి మంచి వ్యక్తి ఎన్టీఆర్ ట్రస్ట్ నేతృత్వంలో తలసేమియా బాధితుల కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. నందమూరి బాలకృష్ణని ఎప్పుడు కలిసినా బాలయ్య అని పిలువు అంటారు.. కానీ, నాకు 'సర్' అనే పిలవాలనిపిస్తుంది. ఎవరినీ లెక్క చేయని వ్యక్తిత్వం ఆయనది. తాను అనుకున్నది బలంగా ముందుకు తీసుకెళ్లే వ్యక్తి. ఎన్ని తరాలు వచ్చినా ప్రేక్షకులను ఆకర్షించే నటన ఆయన సొంతం. సినిమాల్లోనే కాదు, సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటారు. ఇవన్నీ గుర్తించే ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆయనను పద్మభూషణ్ పురస్కారంతో గౌరవించింది. ప్రచార హంగామా లేకుండా ఎన్టీఆర్ ట్రస్ట్ సేవ చేసుకుంటూ వెళు తుంది. విదేశాల నుంచి వైద్యులు వచ్చి, చికిత్స చేసి వెళ్లిపోతారు. ఎన్టీఆర్ మన మధ్య లేకపోయినా ట్రస్ట్ ద్వారా మన గుండెల్లో ఉన్నారు. ఆయన అమరజీవి. ఒక మంచి పని ప్రారంభించడం, దానిని కొనసాగించడం చాలా కష్టం. అలాంటిది 28 ఏళ్లుగా ఎన్టీఆర్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు కొనసాగించడం.. ఇప్పుడు తలసేమియా బాధితుల కోసం ఈవెంట్‌ను ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయం అని పవన్ కొనియాడారు.

## మా వంతు సాయం చేస్తాం

నా దగ్గరకు వచ్చే బాధితులకు సాయం చేయమని కోరుతూ సీఎం చంద్రబాబు ఆఫీసుకు లేఖరాస్తే, వారు స్పందించే తీరు అద్భుతంగా ఉంటుంది. ట్రస్టును నిర్వీర్యం చేయాలి.. హైజాక్ చేయాలనుకునేవాళ్లు ఎప్పుడూ ఉంటారు. అయితే చంద్రబాబు దాన్ని కాపాడుకుంటూ వచ్చారు. ఎన్టీఆర్ ట్రస్ట్ బోర్డు సభ్యులందరికీ నా అభినందనలు. మేమంతా ట్రస్ట్ కోసం మా వంతు సాయం చేస్తాం. ఎంత సేపూ పనే కాదు. సహాయ కార్యక్రమంలో వినోదం చూడొచ్చని ఈ మ్యూజికల్ నైట్ ద్వారా నిరూపించారు. విజయవాడకు వన్నె తీసుకొచ్చారు. ఈ కార్యక్రమానికి సంగీతం అందిస్తున్న సంగీత దర్శకుడు తమన్‌కి ప్రత్యేక అభినందనలు. నేను కూడా తలసేమియా బాధితుల కోసం ఎన్టీఆర్ ట్రస్టుకు రూ.50లక్షలు విరాళం అందిస్తున్నా. ఈ ఈవెంటుకు టికెట్ కొనమని మా వాళ్లకు చెబితే.. విషయం తెలిసి, భువనేశ్వరి 'మీరు టికెట్ కొనక్కర్లేదు. కార్యక్రమానికి రండి అన్నారు. మీరంతా టికెట్ కొని నేను ఉత్తిగా రావడం తప్పుగా అనిపించింది. అందుకుని, నా వంతుగా తలసేమియా బాధితుల చికిత్స కోసం త్వరలోనే ఎన్టీఆర్ ట్రస్టుకు రూ.50లక్షలు విరాళం ఇస్తా. మీ అందరికీ ధన్యవాదాలు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.





## ఎన్టీఆర్ ఆశయసాధనకు కట్టుబడి ఉన్నాం

- సమాజ హితం కోసం మా వంతు కృషి చేస్తూనే ఉంటాం
- యుఫోరియా మ్యూజికల్ నైట్‌లో నందమూరి బాలకృష్ణ



విజయవాడ (చైతన్యరథం): సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే మా తండ్రి ఎన్టీఆర్ ఆశయ సాధనకు తామంతా కట్టుబడి ఉన్నామని అగ్రనటుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. తలసేమియా బాధితుల కోసం విజయవాడలో శనివారం ఎన్టీఆర్ నిర్వహించిన యుఫోరియా మ్యూజికల్ నైట్‌లో బాలకృష్ణ మట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులను స్మరించుకుంటూ సమాజహితం కోసం మా వంతు కృషి చేస్తూనే ఉంటామన్నారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్, ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్, విద్యాలయాలు, బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ద్వారా సేవలు అందిస్తున్నామని చెప్పడానికి గర్విస్తున్నా. ప్రపంచ దేశాలతో పోలిస్తే, భారత్‌లో తలసేమియాతో బాధపడే చిన్నారుల సంఖ్య ఎక్కువ. హైదరాబాద్‌లో దాదాపు 3500 మంది బాధితులు ఉన్నారు. మా ట్రస్ట్ ఆధ్వర్యంలో 8 పడకల ఎన్టీఆర్ తలసేమియా కేర్ సెంటర్ ద్వారా 250 మంది చిన్నారులకు ఉచిత వైద్యం అందిస్తున్నాం. ఈ సేవలను విస్తరించేందుకు 25 పడకలకు ఆస్పత్రి స్థాయిని పెంచుతున్నాం. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోనూ తలసేమియా కేర్ సెంటర్‌ను ప్రారంభిస్తున్నాం. ఇందుకు అందరి సహాయ సహకారాలు అవసరమని బాలకృష్ణ విజ్ఞప్తి చేశారు.

## దళిత యువకుడిని కిడ్నాప్ చేసినందుకే వంశీ అరెస్ట్

### - మంత్రి లోకేష్ స్పష్టీకరణ



విజయవాడ (చైతన్యరథం): దళిత యువకుడిని కిడ్నాప్ చేసినందుకే గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ జైలుకెళ్లారని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. వంశీపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. తప్పు చేసిన వైసీపీ నేతలు శిక్ష తప్పించుకోలేరని లోకేష్ హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ అరాచక పాలనను అందరూ చూశారని, ప్రజా సమస్యలపై పోరాడిన తమపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. విశాఖ పర్యటన ముగించుకుని గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న లోకేష్ శనివారం మీడియాతో మాట్లాడారు. 2019 -2024 మధ్య ఆంధ్రప్రదేశ్‌లో ఎలాంటి పాలన జరిగిందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రతిపక్ష నేతలు, ప్రజా నాయకులు వెళితే వారిని ఇబ్బందులకు గురి చేసి వేధించారన్నారు. అప్పటి ప్రతిపక్ష నేతైన చంద్రబాబు నాయుడిని సైతం బయటకు రానివ్వకుండా ఇంటి గేట్లను తాళ్లతో కట్టారని గుర్తుచేశారు. ప్రెస్ మీట్ పెట్టి వైసీపీ ప్రభుత్వాన్ని, జగన్ మోహన్ రెడ్డిని ప్రశ్నిస్తే కేసులు పెట్టారని మండిపడ్డారు. జగన్ సర్కార్ హయాంలో మంగళగిరి, గన్నవరం టీడీపీ కార్యాలయాలపై దాడులు చేశారని ఆగ్రహించారు. ఓ ఎస్సీ వ్యక్తిని కిడ్నాప్ చేసి, బెదిరించి కేసు విత్ డ్రా చేయించిన వ్యక్తి మాజీ ఎమ్మెల్యే వంశీ అని లోకేష్ మండిపడ్డారు. అన్ని విషయాలూ త్వరలో బయటకు వస్తాయని, న్యాయపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

కాగా, గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ప్రత్యక్షసాక్షి అక్కడ కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న సత్యవర్ధన్. ఆయనే ఆ దాడి ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసును వెనక్కి తీసుకోవాలని వైసీపీ నేత వల్లభనేని వంశీ, అతని అనుచరులు ఇటీవల సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి, బెదిరించారు. బాధితుల ఫిర్యాదుతో కిడ్నాప్ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు వంశీని అరెస్ట్ చేశారు.

# కౌలు రైతు బాంధవుడు చంద్రన్న!

కౌలు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ వారి జీవితాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా చంద్రబాబు ప్రభుత్వం రూ.3,826 కోట్లు పంట రుణాలుగా మంజూరు చేసింది. ఈ నిర్ణయంతో లక్షలాది రైతులకు గొప్ప ఊరటను కలిగిస్తోంది. జగన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు కౌలు రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేశాడు. అంతేకాక బ్యాంకుల నుండి రుణాలు పొందే అవకాశాలు పూర్తిగా తగ్గిపోయాయి. కౌలు రైతులకు ఇవ్వవలసిన రూ.2000 కోట్ల రుణాలు కూడా ఇవ్వలేదు. బడుగు బలహీన వర్గాలలో ఉన్న కౌలు రైతులను మోసం చేయాలనే దురుద్దేశంతోనే కుట్ర పన్ని వారికి బ్యాంకుల నుండి రుణాలు రాకుండా చేశాడు. రాష్ట్రంలో ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన వారే కౌలు రైతులుగా ఉన్నారు.



### టీడీపీ హయాంలోనే..

కౌలు రైతుల కోసం టీడీపీ ప్రభుత్వం 2016లో కౌలు రైతు చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ చట్టం ప్రకారం.. కౌలు రైతులకు సీసీఆర్సీ (పంటహక్కు సాగుదారు పత్రం) కార్డు ఇస్తారు. సీసీఆర్సీ కార్డ్ ఉన్న రైతులకు రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ లాంటివి అన్నీ అందుతాయి. ఈ చట్టం ద్వారా 2019 వరకు కౌలు రైతులు తమ దగ్గర ఉన్న అర్హత పత్రాలతో నేరుగానే నష్ట పరిహారం, రుణం పొందేవారు. 2014-19 మధ్య చంద్రబాబు హయాంలో దాదాపు 8 లక్షలమంది కౌలు రైతులను గుర్తిస్తే, జగన్ ప్రభుత్వం కౌలు రైతులను 1,53,123 సంఖ్యకు కుదించింది. కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఇవ్వటానికి చేతులు రాలేదు. భూమి యజమాని సంతకం ఉంటేనే కౌలు రైతులకు పంట సాగుదారుల హక్కు పత్రం (సీసీఆర్సీ) ఇవ్వాలని ఆదేశించడం కౌలు రైతు పాలిట మరణశాసనమైంది.

### కౌలు రైతుల చట్టాన్ని నీరుగార్చిన జగన్‌రెడ్డి

2019లో జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రావడంతో కౌలు రైతు చట్టాన్ని నీరుగార్చారు. టీడీపీ హయాంలో ఉన్న కౌలు రైతు చట్టాన్ని రద్దు చేస్తూ 2019 సెప్టెంబర్ 23న జీఓ 410 పేరుతో కొత్త చట్టాన్ని తెచ్చారు. ఈ చట్ట ప్రకారం ఎవరైతే కౌలు రైతులు ఉంటారో వారంతా భూమి యజమానుల నుంచి కౌలు ఒప్పంద పత్రాలు పొందాలి. అలాంటి వారికే రుణ అర్హత అంటూ జగన్ రెడ్డి ప్రభుత్వం నిర్దేశించింది. ఈ సవరణతో కౌలు రైతుల రూపే మారింది. భూమి యజమానులు కౌలు ఒప్పంద ప్రతాలను జారీ చేయకపోవడంవల్ల లక్షలమంది కౌలు రైతులు నష్టపోయారు. దీనివల్ల విపత్తు సమయాల్లో పంట నష్టపరిహారం భూమి యజమానుల ఖాతాల్లోనే జమయ్యింది. ఆఖరికి ధాన్యం కొనుగోళ్లు, విత్తనాల సబ్సిడీ విషయంలోనూ కౌలు రైతులకు అన్యాయమే జరిగింది.

### కౌలు రైతుల ఆత్మహత్యలు

కౌలు రైతుల ఆత్మహత్యలలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ 2వ స్థానంలో ఉందంటే జగన్‌రెడ్డి చేసిన పాలన.. అతడి నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం. జగన్‌రెడ్డి సర్కారు కౌలు రైతులను నమ్మించి మోసం చేసింది. ఇష్టానుసారంగా హామీలిచ్చి వాటిని అమలు చేయకపోవడం వల్లనే కౌలు రైతులు దారుణంగా చనిపోయారు.

### కౌలు రైతుల ఆర్థిక వృద్ధికి కీలక నిర్ణయం

కౌలు రైతులు వ్యవసాయానికి అవసరమైన పెట్టుబడులు సమకూర్చుకోవడానికి సరైన బ్యాంకింగ్ సదుపాయాలు లేకపోవడం ప్రధాన సమస్యగా ఉంది. అందుకే చంద్రన్న ప్రభుత్వం ఈ సమస్యను అర్థం చేసుకొని రూ.3,826 కోట్ల రుణాన్ని మంజూరు చేయించడం ద్వారా కౌలు రైతులు బ్యాంకుల ద్వారా రుణాలు పొందేలా చేసింది.

### సంక్షేమం దిశగా చర్యలు

చంద్రబాబు పాలనలో 2024-25లో 9 లక్షల మంది కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులను జారీ చేసింది. వీటి ద్వారా పంట రుణాలు, నిర్దుష్ట ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు అర్హులని తెలిపింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కౌలు రైతుల సంక్షేమం దిశగా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా కౌలు రైతులకు వ్యవసాయ రుణంగా రూ.4 వేల కోట్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

### కూటమి పాలనలో వ్యవసాయ రంగంలో గణనీయమైన వృద్ధి

2014-19 మధ్య టీడీపీ హయాంలో వ్యవసాయంలో 16.6శాతం వృద్ధి నమోదైంది. 2019-24మధ్య జగన్‌రెడ్డి ప్రభుత్వంలో అది 10.22శాతానికి పడిపోయింది. చంద్రబాబు పాలనలో వ్యవసాయం వృద్ధిరేటు తాజా గణాంకాల ప్రకారం 2024-25లో వ్యవసాయంలో 15.86శాతం వృద్ధి నమోదైంది.

### రైతు బాంధవుడు చంద్రన్న

ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన కౌలు రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుంది. ఖరీఫ్ 2024లో ఆగస్టు, సెప్టెంబరులో కురిసిన భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న 24,239 మంది కౌలు రైతులకు రూ. 31,36,54,043 కోట్లు విడుదల చేసి రైతు బాంధవుడు చంద్రన్న అని నిరూపించుకున్నారు.

### ధాన్యం కొనుగోలుపై హర్షం

రాష్ట్రంలో 5,18,268 మంది రైతుల నుంచి 32,58,084 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కూటమి ప్రభుత్వం కొనుగోలు చేసింది. రైతులకు రూ.7,504.27 కోట్లు ఖాతాల్లో 24 గంటల్లోనే జమ చేసింది. జగన్‌రెడ్డి ప్రభుత్వం.. రబీ సీజన్‌లో 1.32 లక్షల మంది రైతుల నుంచి రూ.2,767.90 కోట్ల విలువైన 12.63 లక్షల టన్నుల ధాన్యాన్ని మాత్రమే సేకరించింది.

ధాన్యం విక్రయించిన రైతులకు సొమ్మును చెల్లించకుండా నానా యాతనలకు గురిచేశాడు. చెప్పులు అరిగేలా రైతు భరోసా కేంద్రాల చుట్టూ తిరిగి తిండి తిప్పలు లేక రైతులు నరకం చూశారు. అంతేకాక 84,724 మంది రైతులకు చెల్లించాల్సిన రూ.1674.47 కోట్ల ధాన్యం బకాయిలను జగన్‌రెడ్డి ఎగొట్టాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని 2023-24 ధాన్యం కొనుగోలుకు సంబంధించిన బకాయిలను రూ.1674.47 కోట్లు విడుదల చేసింది.

### అభివృద్ధి వైపుగా బాటలు

జగన్ ప్రభుత్వం కౌలు రైతులకు పూర్తిగా అన్యాయం చేసి, వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టింది. చంద్రబాబు హయాంలో కౌలు రైతులకు రుణాలు, మద్దతు ధర, సహాయ నిధులు అందుతుండగా, జగన్ హయాంలో ఇవన్నీ అదృశ్యమయ్యాయి.

ఇప్పుడు మళ్లీ టీడీపీ అధికారంలోకి వచ్చి, రైతులకు పూర్తి మద్దతుగా ఉంటూ, కౌలు రైతులకు రుణాలు అందిస్తూ.. 'రైతు రాజ్యం -పరిశ్రమల ప్రగతి" లక్ష్యంగా చేపడుతున్న చర్యలు ఆర్థికవృద్ధికి బలమైన పునాది వేస్తున్నాయి. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం సమగ్ర అభివృద్ధి బాటలో దూసుకుపోతుంది!

**- టి నిర్మలాజ్యోతి, అనలిస్టు**

# చెరువులో స్కూలు బస్సు బోల్తా

- విద్యార్థులకు గాయాలపై మంత్రి లోకేష్ ఆందోళన
- మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం

అమరావతి (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లా మందస మండలం ఉమాగిరి వద్ద ఓ స్కూల్ బస్సు చెరువులో బోల్తాపడి విద్యార్థులకు గాయాలైన ఘటనపై విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు.

బస్సుల ఫిట్ నెస్ విషయంలో ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గాయపడిన చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాల్సిందిగా జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించానని తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యా శాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. శ్రీకాకుళం జిల్లా మందస మండలం ఉమాగిరి వద్ద శనివారం సాయంత్రం వివేకానంద స్కూలు బస్సు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెరువులోకి దూసుకెళ్లింది. స్థానికులు వెంటనే స్పందించి బస్సును ఒడ్డుకు లాగటంతో ప్రమాదం తప్పింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 35 మంది విద్యార్థులు ఉన్నారు.





## రుషికొండ కాంట్రాక్టర్‌కు..
# బిల్లులు ఎందుకు చెల్లించారు

**- అధికారులపై ఆర్థికమంత్రి పయ్యావుల ఆగ్రహం**

అమరావతి (చైతన్యరథం): రుషికొండ ప్యాలెస్ నిర్మాణ కాంట్రాక్టర్‌కు బిల్లుల చెల్లింపుల వ్యవహారంపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సీరియస్ అయ్యారు. ఆ కాంట్రాక్టరుకు ఎందుకు బిల్లులు చెల్లించారంటూ ఆర్థిక శాఖ ఉన్నతాధికారులపై మండిపడ్డారు. బిల్లులు ఎందుకు చెల్లించాల్సి వచ్చిందో వివరణ ఇవ్వాలని అధికారులను మంత్రి పయ్యావుల ఆదేశించారు. అయితే రుషికొండ ప్యాలెస్ నిర్మాణ పనుల బిల్లులను చెల్లించలేదని అధికారుల వివరించారు. అదే సంస్థ చేపట్టిన వేరే పనులకు బిల్లుల చెల్లించినట్లు తెలిపారు. వేరే బిల్లులైనా సరే.. ఆ కాంట్రాక్టరుకు ఎందుకు చెల్లింపులు జరపాల్సి వచ్చిందని మంత్రి పయ్యావుల అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో ఓసారి చెప్పినా.. అధికారులు వినకుంటే ఎలా అంటూ అసహనంగా ప్రశ్నించారు. అసలు ఆ కాంట్రాక్టరుకు జరిపిన చెల్లింపుల వివరాలు, ఏయే పనులకు బిల్లులు చెల్లించారో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. చెల్లింపుల కోసం ఎవరైనా సిఫార్సు చేశారా, లేక సొంత నిర్ణయమా అని అధికారులను మంత్రి పయ్యావుల ప్రశ్నించారు. ఇకపై ఆ కాంట్రాక్టరు చేపట్టిన ఎలాంటి పనులకైనా సరే బిల్లుల చెల్లింపులు చేపట్టవద్దని స్పష్టం చేశారు. సీఎం లేదా తన దృష్టికి తీసుకు రాకుండా బిల్లుల చెల్లింపులు జరిపితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తోందని అధికారులను మంత్రి పయ్యావుల హెచ్చరించారు.



## ఏడు నెలల్లో జరిగిన అభివృద్ధి వివరించి..

# పట్టభద్రులను ఓటు అడగండి

- వైసీపీకి ఓటు అడిగే హక్కు లేదు
- ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ఒక్క మంచి పనీ చేయలేదు
- ఉపాధ్యాయులకు బార్‌లు, బాత్రూముల దగ్గర విధులు సిగ్గుచేటు
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్షలో పశ్చిమ గోదావరి జిల్లా ఇన్ఛార్జి మంత్రి గొట్టిపాటి



తాడేపల్లిగూడెం/తణుకు (చైతన్యరథం): ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయమని పట్టభద్రులను, ఉపాధ్యాయులను అడిగే హక్కు వైఎస్సార్ సీపీకి లేదని పశ్చిమ గోదావరి జిల్లా ఇన్ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో తాడేపల్లిగూడెం, తణుకుల్లో పశ్చిమ గోదావరి జిల్లా ఇన్ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు పలు అంశాలపై కూటమి నేతలకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్మోహన్ రెడ్డి చేసిన మంచి పని ఒక్కటి కూడా లేదన్నారు. అన్ని వ్యవస్థల్ని సర్వనాశనం చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడని దుయ్యబట్టారు. ఎంతో పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వారితో బార్‌లు, బాత్రూముల దగ్గర విధులు చేయించి పవిత్రమైన వృత్తికి కళంకం తెచ్చారని, గురువులను మానసిక క్షోభకు గురి చేశారని మంత్రి మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీల అమలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. చెప్పినవన్నీ చేస్తామని... చేయలేని పనులను ఎప్పుడూ కూటమి చెప్పదని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచడానికి జగన్‌కు ఐదేళ్లు పట్టిందని ఎద్దేవా చేసిన ఆయన., కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క సంతకంతో వెయ్యి రూపాయలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుది అన్నారు. గత ఐదేళ్లలో జగన్ రెడ్డి రోడ్ల నిర్వహణకు ఒక్క రూపాయి ఖర్చు చేయకపోవడంతో.. రోడ్ల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో... పక్క రాష్ట్రాల రాజకీయ నాయకులు కూడా హేళన చేసిన విషయాన్ని గొట్టిపాటి గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత యుద్ధ ప్రాతిపదికన రూ.వెయ్యి కోట్లతో రాష్ట్రంలో రహదారులకు మరమతులు చేశామని తెలిపారు. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు పునరుద్ధరించి, మహిళలకు ఉచిత గ్యాస్ అందిస్తున్నామన్నారు. అదే విధంగా ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తవ్వగానే డీఎస్సీ నిర్వహించి 17,500పైగా టీచర్ పోస్టుల భర్తీతో పాటు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవను కూడా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఐదేళ్ల వైసీపీ విధ్వంస పాలన కారణంగా ఆర్థిక వ్యవస్థ ప్రతికూలంగా ఉన్నా... కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.

### ఏడు నెలల అభివృద్ధి చెప్పి ఓటు అడగండి

ఐదేళ్ల జగన్ విధ్వంసంతో నాశనమైన వ్యవస్థలను కేంద్ర ప్రభుత్వ సహకారంతో.. ముఖ్యమంత్రి చంద్రబాబు గాడిలో పెడుతున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వివరించారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని వాటిని వివరించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడగాలన్నారు. కూటమి అభ్యర్థి రాజశేఖర్ అన్ని ప్రాంతాలకూ వెళ్లలేరని, కూటమి నేతలే విద్యావంతులైన పట్టభద్రుల ఓటర్లను ఒక్కొక్కరినీ కనీసం మూడు నాలుగు సార్లు కలిసి ఓటు వేయాలని ధైర్యంగా అడగాలని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో నిరుద్యోగులకు.. ఒక్క ఉద్యోగాన్నీ ఇవ్వకపోగా... పెట్టుబడులతో రాష్ట్రానికి వచ్చిన అనేక పెద్ద పెద్ద సంస్థలను వేధింపులతో బయటకు పంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటు అడిగే హక్కు కేవలం కూటమి అభ్యర్థికే ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల కాలంలోనే.. ప్రతిపక్ష వైసీపీ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని, విద్యావంతులైన పట్టభద్రులు, ఉపాధ్యాయులు జగన్ ట్రాప్‌లో పడొద్దని మంత్రి గొట్టపాటి హితవు పలికారు.

### గురువులను అవమానించిన జగన్..

వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్‌రెడ్డి దైవ సమానులైన ఉపాధ్యాయులను తీవ్రంగా అవమానించారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. గురువులను బోధన నుంచి దూరం చేసి... బార్లు, మరుగుదొడ్ల వద్ద విధులు చేయించిన దుర్మార్గుడు జగన్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను కేవలం విద్యా బోధనకు మాత్రమే పరిమితం చేస్తున్నామని తెలిపారు. మంత్రి లోకేష్ సారథ్యంలో అమలు చేస్తున్న సంస్కరణలతో పేదలకు మరింత మెరుగైన విద్య అందుబాటులోకి వస్తుందని స్పష్టం చేశారు. వైసీపీ చేస్తున్న అనవసర రాద్ధాంతమంతా రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఆయన తేల్చి చెప్పారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని ఆయన హామీఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సమస్యలను పరిష్కరించి మరింత మెరుగైన వసతులు కల్పిస్తామని వెల్లడించారు.

### ఓటు వేయడంలో అవగాహన కల్పించండి...

సాధారణ ఎన్నికల కంటే భిన్నంగా ఉండే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి ఓటర్లకు అవగాహన కల్పించాలని కూటమి నేతలకు మంత్రి గొట్టపాటి దిశా నిర్దేశం చేశారు. ఒక్క ఓటు కూడా వృథా కాకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పోలింగ్ కేంద్రంలో ఇచ్చే పెన్నుతోనే ఒక నిలువు గీత పెట్టాలని, బ్యాలెట్ పేపర్ మడతపెట్టే విషయంలోనూ జాగ్రత్తలు పాటించేలా చూడాలన్నారు. అదే విధంగా రెండో ప్రాధాన్యతా ఓటు విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. రెండో ఓటు ఎవరైనా వేయమని అడిగినా ఎవరికీ వేయవద్దని ఓటర్లకు తెలిసేలా ప్రచారంచేయాలని కూటమినేతలకు మంత్రి గొట్టిపాటి సూచించారు. తన శాఖకు సంబంధించి సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, ఉప సభాపతి రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రజలందరి బాధ్యత

- గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత పెంపొందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి
- ప్రకాశం జిల్లాలో 15వేల ఇంకుడు గుంతల నిర్మాణానికి శ్రీకారం
- చెత్తపై పన్ను వేసిన వైసీపీని ప్రజలు చెత్తలో కలిపారు
- మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి



కొండపి (చైతన్యరథం): పరిసరాల పరిశుభ్రత ప్రజలందరి బాధ్యత అని గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతను పెంపొందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడు ప్రకాశం జిల్లా కొండపి మండలంలోని జాళ్లపాలెం గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా స్థానికులు, విద్యార్థులతో కలిసి నిర్వహించిన అవగాహన ర్యాలీలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వయంగా చీపురు పట్టి మంత్రి, కలెక్టర్ పరిసరాలు శుభ్రం చేశారు. అనంతరం ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ....గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. చెత్త పై పన్ను వేసిన వైసీపీని ప్రజలు చెత్తలో కలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు కూడా ప్రజలందరూ ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ దిశగా ప్రజల్లో అవగాహన పెంచడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు ఇంకుడుగుంతల నిర్మాణానికి కూడా ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఇంట్లో వివిధ అవసరాలకు వినియోగించిన నీటిని డ్రైనేజీలలోకి, రోడ్లపైకి వదలకుండా ఇంకుడు గుంతలు తవ్వుకొని వాటిలోకి మళ్ళిస్తే భూగర్భ నీటిమట్టం పెరుగుతుందని మంత్రి చెప్పారు. తద్వారా పరిసరాలు పరిశుభ్రంగా ఉండడంతోపాటు రోగాలను నివారించవచ్చని అన్నారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా శనివారం ఇంకుడు గుంతలను నిర్మించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ క్రమంలో మన జిల్లాలో కూడా సుమారు 15వేల ఇంకుడు గుంతలను నిర్మించాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. జాళ్లపాలెం గ్రామంలో 150ఇంకుడు గుంతలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామం స్వచ్ఛంగా ఉండటం ద్వారా మొత్తం ప్రకాశం జిల్లా కూడా స్వచ్ఛంగా ఉంటుందన్నారు. ఈదిశగా ప్రజలందరూ తమ వంతు బాధ్యతను నిర్వహించాలని మంత్రి పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతీనెలలో మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ నెలలో ఇంకుడు గుంటలు తవ్వే కార్యక్రామాన్ని చేపట్టినట్లు మంత్రి తెలిపారు. అలాగే అర్బన్ ప్రాంతాలలో కూడా చెత్తను సేకరించి చెత్తనుండి సంపద సృష్టించడం, చెత్త నుంచి విద్యుత్ తయారు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఇందుకు అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు.

చైతన్యరథం

# టెక్నాలజీ సాయంతో నేరాలు నియంత్రించాలి

- హోం మంత్రి అనిత పిలుపు
- ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- పోలీసు, న్యాయవ్యవస్థల సమన్వయం కీలకం
- అందరం కలిసి బాధితులకు అండగా నిలుద్దాం

అమరావతి (చైతన్యరథం): సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి అనిత ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారులపై అత్యాచారాలు దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. విజయవాడలో డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి పాల్గొని ప్రసంగించారు. న్యాయవాదులందరినీ ఒకచోట చేర్చి సదస్సు నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థలో మహిళలు ఎక్కువగా ఉండటం శుభపరిణామమన్నారు. న్యాయవిచారణ వేగంగా పూర్తి చేసేందుకు ఇవాళ తొలి అడుగు పడింది. పోలీస్, లాయర్ వృత్తిలోకి రావడం గొప్ప విషయం. సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయి. దొంగలు ఇప్పుడు చాలా తెలివిమీరి పోయారు. నేరస్థులను పట్టుకోవడానికి మనం చాలా అప్ గ్రేడ్ అవ్వాలి. టెక్నాలజీ ఉపయోగించుకుని నేరాలను నియంత్రించాలి. ఆన్ లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కలిగించడం చాలా ముఖ్యం. ముఖ్యమంత్రి చంద్రబాబు చిన్న విషయాలను కూడా చాలా జాగ్రత్తగా పరిశీలిస్తారు. పోలీస్, న్యాయ వ్యవస్థల సమన్వయంతో చాలా కేసులు ఛేదించొచ్చు. ఎఫ్ఐఆర్, ఛార్జ్ షీట్ నమోదైన నాటి నుంచి లీగల్ వ్యవస్థ సహకరించాలి. సమాజానికి ధైర్యమిచ్చే వారు పోలీసులు, ప్రజలకు న్యాయం చేసే వారు న్యాయ వాదులు. ఎంతటివారైనా కోర్టుకు వస్తే చేతులు కట్టుకుని నిల్చునేంతటి గౌరవం న్యాయ వ్యవస్థకుంది. ఆధారాలిచ్చేది పోలీసులు..శిక్షపడేలా చేయాల్సింది న్యాయమూర్తులు, న్యాయవాదులే. ఉయ్యాల్లో ఉన్న



పసిపాపల మీద కూడా అత్యాచారాలు జరుగు తుండడం చాలా దిగ్భ్రాంతికరం. నేరస్థుడు దొరికినా, నేరం అంగీకరించినా శిక్ష అమలు చేసే దాకా పడే కష్టం మామూలుదికాదు. దొంగ, నేరస్థుడు దొరికినా చట్టప్రకారమే శిక్షించాల్సి రావడంవల్ల కేసు పూర్తయ్యే దాకా ప్రతి విషయం కీలకమే. విజయనగరం జిల్లాలో రెండు కేసుల్లో నిందితులకు 6 నెలల్లోపే శిక్ష వేయించాం. న్యాయవ్యవస్థకు అవసరమైన వనరులు, వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని హెూం మంత్రి అనిత స్పష్టం చేశారు.

### సత్వర న్యాయమే.. అసలైన న్యాయం

నేడు ప్రతి వ్యక్తి స్వయంగా తనకు తాను నిఘా పెట్టుకుని బతకాల్సిన పరిస్థితి ఉంది. దొంగతనాలు, నేరాల నియంత్రణకోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం చాలా అవసరం. ప్రోటోకాల్ లేకుండా ట్రాఫిక్ లో ప్రయాణించి ప్రజల కష్టాలను తెలుసుకునే ప్రయత్నం చేశా. టెక్నాలజీ ద్వారా ట్రాఫిక్ రద్దీ తగ్గించడం సులభం. అనంతపురంలో ప్రియుడు.. ప్రియురాలి నంబర్‌ని బ్లాక్ చేశాడని ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా మొదట ఆశ్రయించేది పోలీసులనే అనే విషయం దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. ఏ కష్టం కలిగినా కాపాడేది పోలీసులే అన్న ప్రజల మనోభావాలను అర్థం చేసుకోవాలి. ఫాస్ట్ ట్రాక్, ప్రత్యేక కోర్టులు, పోస్కో కోర్టులు ఎన్నో ఉన్నాయి. తొందరగా న్యాయం చేయడమే అసలైన న్యాయం. బాధితులకు అండగా నిలవడానికి మనమందరం ఏకమవుదాం. చిన్న చిన్న ఇబ్బందులతో చేయాల్సిన మంచి పని చేయకుండా ఎవరూ ఎక్కడా ఆగిపోకూడదు. న్యాయవాదులు కోటు వేసుకుని కోర్టులోకి వెళ్లారంటే మీ పేరు కాదు మీ పని కనబడాలి. మీది వృత్తి కాదు సామాజిక బాధ్యత. జీవితంలో ఏదో కోల్పోయి మీ వద్దకు వచ్చిన వారిని అక్కున చేర్చుకోండి. సమాజ గౌరవం, ప్రభుత్వ ప్రతిష్ఠను కాపాడే దిశగా ముందుకెళ్లాలి. నేరం రుజువైతే బెయిల్ రాకముందే శిక్షపడే స్థాయిలో పని చేయాలి. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకుసాగుదామని హెూం మంత్రి అనిత పిలుపు ఇచ్చారు.

# భూ కబ్జాలపై ఫిర్యాదుల వెల్లువ







- పలు సమస్యలపై పోటెత్తిన బాధితులు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజావేదిక
- అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, తెలుగు యువత ఉపాధ్యక్షుడు రిష్వంత్

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి శనివారం జనం తరలివచ్చారు. ప్రజావేదిక కార్యక్రమంలో వినతి దారుల నుండి ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, తెలుగు యువత ఉపాధ్యక్షుడు రిష్వంత్‌లు అర్జీలు స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. సంబంధిత అధికారులతో ఫోన్లలో మాట్లాడి అర్జీదారుల సమస్యలను వివరించి వెంటనే పరిష్కారం అయ్యేలా చూశారు.

నంద్యాల జిల్లా గడివేముల మండలానికి చెందిన ఎమ్. మాలిక్ బాష విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని వైసీపీ నేతలు కబ్జా చేశారని..వారిపై చర్యలు తీసుకొని భూమిని విడిపించి పేదలకు పంచాలని గ్రీవెన్స్‌లో నేతలకు వినతి పత్రం సమర్పించారు.

అనకాపల్లి జిల్లా రోలుగుంటకు చెందిన సత్యనారాయణ మూర్తి విజ్ఞప్తి చేస్తూ.. తన తల్లిద్వారా తనకు వారసత్వంగా వచ్చిన భూమికి మ్యూటేషన్ చేసి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని కోరుతుంటే మండల రెవెన్యూ అధికారులు అదే పనిగా తిప్పుకుంటున్నారు గానీ తన సమస్య మాత్రం పరిష్కరించటం లేదని తెలిపారు. తమ సమస్యను పరిష్కరించాలని గ్రీవెన్స్‌లో నేతలకు అర్జీ ఇచ్చారు.

కడప జిల్లా గోపవరం మండలం మడకలవారిపల్లె గ్రామానికి చెందిన ఇండ్లా నాగేశ్వరమ్మ విజ్ఞప్తి చేస్తూ... తాము సాగు చేసుకుంటున్న భూములను దొంగ పట్టాలతో వైసీపీ నేతలు కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని ఫిర్యాదు చేశారు. వైసీపీకి చెందిన డీలర్ బాబు పై చర్యలు తీసుకొని తమకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం కొత్త వ్రజ కూటం గ్రామానికి చెందిన పిల్ల దేవానందం విజ్ఞప్తి చేస్తూ.. తన తండ్రి మరణాంతరం వారసత్వంగా తనకు వచ్చిన భూమిని తనకు తెలియకుండా వేరే వ్యక్తుల పేరుతో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని. దీనిపై విచారించి చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరారు.


ప్రభుత్వం తమకు మంజూరు చేసిన భూమిని ఆక్రమించుకొని కబ్జాదారులు తమపైనే దౌర్జన్యం చేస్తున్నారని.. దయచేసి తమ భూమిని కబ్జా నుండి విడిపించి తమకు న్యాయం చేయాలని గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన కొండెపోగు శాంతి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

పల్నాడు జిల్లా నెకరికల్లు మండలం కుంకలగుంట గ్రామానికి చెందిన చెంచుకోటయ్య నాయక్ గ్రీవెన్స్‌లో విజ్ఞప్తి చేస్తూ.. తనకు వారసత్వంగా వచ్చిన భూమికి హనుమంతు రెడ్డి మరికొందరు అక్రమ రికార్డులు సృష్టించి తమ భూమిని కబ్జా చేశారని ఫిర్యాదు చేశారు. కబ్జాదారులపై చర్యలు తీసుకొని తన భూమిని విడిపించాలని విన్నవించుకున్నారు.

ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేస్తూ.. ఆక్రమిత భూమిని గత ప్రభుత్వ హయాంలో ప్లాట్స్‌గా విభజించి తమకు అమ్మి మోసం చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశాడు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో.. ఘనంగా సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి

అమరావతి (చైతన్యరథం): బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పార్టీ నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. గిరిజనుల మేలు కోసం ఆయన చేసిన ఉద్యమాలు ఆదర్శనీయమన్నారు. ఆయన బోధనలు కామ్ కరో, ధ్యాన్ కరో, ధర్మ కరో అనే సూక్తులు అందరికి అనుసరనీయమన్నారు. గిరిజనులను మేలుకొలిపి హిందూధర్మం గొప్పతనం బంజారాలకు తెలియ జేయడానికి జన్మించిన మహానుభావునిగా ఆయన్ను ఆరాధిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, టీడీపీ కేంద్ర కార్యాలయ రిసెప్షన్ సభ్యులు పర్చూరి కృష్ణ, హాజీ హషన్ భాష, తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# రాష్ట్రాభివృద్ధిలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ పాత్ర శ్లాఘనీయం

- కూటమి పాలనలో శరవేగంగా అభివృద్ధి
- గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు నేతలు బాధ్యతతో పనిచేయాలి
- విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పిలుపు

విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నిరంతరం శ్రమిస్తున్నారని టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. శనివారం విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎన్డీయే కూటమి పాలనలో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి వైపు పరుగులు తీస్తోందన్నారు. వైసీపీ పాలనలో ఛిన్నాభిన్నమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ అకుంటిత దీక్షతో అనునిత్యం పనిచేస్తున్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి నాయకుల వరకు ప్రతిఒక్కరూ ఎంతో బాధ్యతతో పనిచేయాలన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిపుష్టిని పెంపొందించేందుకు ఈ ఏడు మాసాల్లో ముఖ్యమంత్రి అనేక సార్లు ఢిల్లీలో పర్యటించి ప్రధాని మోదీ నుంచి కేంద్రమంత్రుల వరకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించడమే కాకుండా అధిక మొత్తంలో నిధులు సాధించడం ఎంతో అభినందనీయమన్నారు. మైనస్ డిగ్రీల చలిని సైతం లెక్కచేయకుండా అర్ధరాత్రి వేళల్లో సైతం పలువురు కేంద్రమంత్రుల్ని కలిసి రాష్ట్రాభివృద్ధి కోసం శ్రమించడం శ్లాఘనీయమన్నారు. రాష్ట్రాభివృద్ధి, నిధుల సాధన కోసం మంత్రి నారా లోకేష్ సైతం అనేకమార్లు ఢిల్లీలో పర్యటించారని, ఎప్పుడు ఢిల్లీ వచ్చినా రాష్ట్ర ఎంపీలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఎంపీలకు మార్గనిర్దేశం చేసేవారని తెలిపారు. ఇటీవల ఢిల్లీలో పర్యటించిన లోకేష్... విద్యావ్యవస్థలో చేపట్టాల్సిన సంస్కరణలు, అమలు చేయాల్సిన కార్యాచరణ గురించి కేంద్ర మావనవనరులశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో ప్రత్యేకంగా చర్చించారని తెలిపారు. ఏపీలో అమలౌతున్న ప్రభుత్వ విద్యా విధానం, వినూత్నంగా నిర్వహిస్తున్న పేరంట్స్ - టీచర్స్ మీటింగ్ వంటి కార్యక్రమాలు కేంద్రమంత్రుల్ని సైతం ఆకర్షించాయని, వాటిని దేశం మొత్తం అమలు చేసేలా చర్యలు ప్రారంభించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం సైతం అన్నివిధాలా రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తోందని, ఢిల్లీ ఎన్నికల ఫలితాల అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత గురించి ఎన్డీయే కూటమి సమావేశంలో దేశ ప్రధాని నరేంద్రమోదీ ప్రశంసించారని గుర్తుచేస్తూ ఇది తెలుగువారందరికి



ఎంతో గర్వకారణమన్నారు. ఎన్డీయే కూటమి పార్టీలు ఉమ్మడిగా తీసుకునే నిర్ణయాల్ని ప్రతిఒక్కరూ గౌరవించి, మన నాయకుడు చంద్రన్న గౌరవాన్ని మరింత పెంచాలని ఈ సందర్భంగా ఎంపీ అప్పలనాయుడు కోరారు.

# చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళకు అరుదైన గుర్తింపు



- ఐదు జాతీయ కమిటీల్లో సభ్యత్వం
- కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి
- పనితీరు, సేవకు పట్టంకట్టిన కేంద్ర ప్రభుత్వం

చిత్తూరు (చైతన్యరథం): ఆయన రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి.. అంతకంటే చిత్తూరు పార్లమెంటు సభ్యులుగా ప్రజాసేవ చేస్తున్న ప్రజాప్రతినిధి.. సేవకు ప్రతిరూపం..విలువలకు మారుపేరు..సౌమ్యులైన ఆయనే చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధితో వ్యవహరించే ఆయనను జాతీయస్థాయిలో పలు పదవులు వరించాయి. ప్రసాదరావు పనితీరును, సేవను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఐదు జాతీయ కమిటీల్లో సభ్యునిగా ఎంపిక చేసి, గురుతర బాధ్యతను ఆయన పై పెట్టింది. తాజాగా జాతీయ ఇన్‌కమ్ టాక్స్ బిల్లు సెలెక్ట్ కమిటీలో పనిచేసే అవకాశం కల్పించింది.

ఇదంతా ఒక ఎత్తైతే.. ప్రసాదరావు సామర్థ్యాన్ని ఎప్పుడో గుర్తించిన ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్తూరు పార్లమెంటు అభ్యర్థిగా బరిలో దింపి 2024 సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించారు. లోక్‌సభలో చిత్తూరు ఎంపీగా ప్రమాణస్వీకారం చేసిన దగ్గుమళ్ల.. అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు, కూటమి ఎంపీల సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం హామీలు, రాష్ట్ర హక్కులు.. ప్రయోజనాల కోసం ఏపీ వాణిని పార్లమెంటులో వినిపించి ఫలితాలను రాబడుతున్నారు. అలాగే తనను అధిక మెజారిటీతో గెలిపించిన చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని వమ్ము కానివ్వకుండా ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, అధికారులు, ప్రజల సమన్వయంతో ప్రజాసంక్షేమం, ఉమ్మడి జిల్లా ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు.

ఈ క్రమంలోనే తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న దగ్గుమళ్ళ ప్రసాదరావు పరిపాలన దక్షతను, ప్రతిభను, నైపుణ్యాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో.. ఐదు కేంద్ర కమిటీలలో సభ్యుడిగా స్థానం కల్పించింది. జాతీయ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ, జాతీయ ఫార్మా ఎరువులు మరియు రసాయనాల స్టాండింగ్ కమిటీ, జాతీయ సోషల్ జస్టిస్ అండ్ ఉమెన్ వెల్ఫేర్ మంత్రిత్వ శాఖలో కన్సల్టేటివ్ కమిటీ.., కేంద్ర రైల్వే కన్సల్టేటివ్ కమిటీ, కొత్తగా ప్రవేశపెట్టిన ఆదాయ పన్ను బిల్లు ఎంపిక కమిటీల్లో సభ్యునిగా పనిచేసే అవకాశాన్ని కల్పించింది. ఐదు జాతీయ కమిటీల్లో పనిచేసే అరుదైన అవకాశాన్ని సొంతం చేసుకుని, తెలుగు జాతి కీర్తిని ఇనుమడింపజేసిన దగ్గుమళ్ల.. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆశయాలను సాకారం చేసే దిశగా తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్నారు. కష్టేఫలి అనే నానుడికి సార్థకత చేకూర్చారు. తమ అభిమాన నాయకుడు దగ్గుమళ్ల జాతీయ కమిటీల్లో సభ్యుడిగా నియమితులై సేవలందిస్తుండంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# ఆలపాటిని అఖండ మెజారిటీతో గెలిపించండి

- పేదరిక నిర్మూలన, యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం
- సీఎం చంద్రబాబు ఆశయానికి అనుగుణంగా పారిశ్రామిక అభివృద్ధికి మంత్రి లోకేష్ కృషి అభినందనీయం
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు నరహరి వరప్రసాద్



నూజివీడు (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణా జిల్లా నూజివీడు ప్రాంతంలోని దళిత, గిరిజన, ఉపాధ్యాయ, ఉద్యోగ, నిరుద్యోగ, యువత, పట్టభద్ర ఓటర్లు అందరూ ఈ నెల 27న జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కు మద్దతివ్వాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డా. కొండారెడ్డి నరహరి వరప్రసాద్ కోరారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల కోసం శనివారం నూజివీడులో ప్రచారం నిర్వహించిన ఆయన రాష్ట్రంలో వైసీపీ ఆనవాళ్లే కనపడకుండా కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జగన్ హయాంలో చెదిరిపోయిన అభివృద్ధి వెలుగులకు నేడు సీఎం చంద్రబాబు తిరిగి జీవం పోస్తున్నారని కొండారెడ్డి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర యువతకు తీవ్ర అన్యాయం చేసిందని..అందుకే జగన్‌రెడ్డిని గత ఎన్నికల్లో ప్రజలు ఓటుతో ఇంటికి పంపించారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో వైసీపీ ఖాళీ అవుతోంది. శాసనమండలిలో సైతం వైసీపీ కనుమరుగయ్యేలా యువత తీర్పివ్వాలి. పేదరిక నిర్మూలన, యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి చదువుకున్న యువత బ్రహ్మరథం పడుతున్నారు. గత ఎన్నికల్లో యువత ఓట్లు వేసి కూటమి ప్రభుత్వానికి అఖండ విజయం చేకూర్చారు. ఆ నమ్మకానికి అనుగుణంగా యువగళం పాదయాత్రలో యువనేత లోకేష్ 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకి కట్టుబడి యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా నేడు మంత్రి లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారు. శాసనమండలిలో యువత తరపున గళం వినిపించడానికి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బలపరిచిన కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటిని అఖండ విజయంతో గెలిపించాలని నరహరి ప్రసాద్ కోరారు. ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జగన్నాథం ఓకలయ్య, చిట్టి పోతుల కోటి, ప్రధాన కార్యదర్శి రాజేష్, సారథి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయలు, మిర్చి ధరల స్థిరీకరణకు పటిష్ట చర్యలు

- రైతులకు కనీస మద్దతు ధర లభించాలి
- వినియోగదారులకూ అందుబాటులో ఉండాలి
- అన్ని రైతుబజార్లలో సబ్జీకూలర్లు
- అధికారులకు సీఎస్ విజయానంద్ ఆదేశం



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో మిర్చి పంట సహా వంగ, టమాటా తదితర కూరగాయలు ధరల స్థిరీకరణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కే విజయానంద్ చెప్పారు. కూరగాయలు, ఇతర పంటల ధరల మానిటరింగ్ పై శనివారం విజయవాడలోని సీఎస్ క్యాంపు కార్యాలయం నుండి వ్యవసాయ, మార్కెటింగ్, పౌర సరఫరాలు, మార్క్ ఫెడ్ శాఖల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించి ప్రస్తుతం ఆయా పంటలకు మార్కెట్లో రైతులకు అందుతున్న ధరల వివరాలను సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ఆయా పంటలు పండించిన రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా చూడడంతో పాటు వినియోగదారులకు కూడా కనీస ధరలకు అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన రైతుకు ఎట్టి పరిస్థితుల్లోను పంటకు కనీస మద్దతు ధర లభించాలని, ఆ దిశగా ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వ్యవసాయ, మార్కెటింగ్, పౌర సరఫరాలు, మార్క్‌ఫెడ్ అధికారులు సమన్వయంతో పనిచేసి టమాటా, వంగ, తదితర కూరగాయలు, పచ్చిమిరప, ఎండు మిరప పండించే రైతులకు తగిన కనీస మద్దతు ధర లభించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధరల హెచ్చు తగ్గులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అటు రైతులకు, ఇటు వినియోగదారులకు ఇబ్బందులు లేని రీతిలో ధరలు ఉండే విధంగా చూడాలని సీఎస్ ఆదేశించారు.

అధిక ఉత్పత్తులు ఉన్న ప్రాంతాల్లో ధరలు పడిపోవడం, సరఫరా లేని చోట్ల అధిక ధరలు అధికంగా ఉండే పరిస్థితులు ఉంటాయన్నారు. అలాంటి సందర్భాల్లో ఉత్పత్తి ఎక్కువ ఉన్న ప్రాంతాల నుండి ఉత్పత్తి తక్కువ ఉన్న ప్రాంతాలకు ముఖ్యంగా రైతు బజారులకు తరలించడం ద్వారా కొంత వరకూ ధరల స్థిరీకరణకు అవకాశం ఉంటుం దన్నారు. ఆ దిశగా తగిన చర్యలు తీసుకోవా లని సీఎస్ ఆదేశించారు. అగ్రివాచ్‌తో పాటు రియల్ టైమ్ గవర్నెన్స్ అనుసంధానంతో ఎప్పటికప్పుడు కూరగా యల ధరలను పర్యవేక్షించాలని ఆదేశించారు. కనీస మద్దతు ధర రాని పరిస్థితులు నెలకొన్నప్పుడు మార్కెట్ ఇంటర్వెన్షన్ కింద ప్రభుత్వ పరంగా ధరల స్థిరీకరణకు అవసరమైన చర్యలు తీసుకుని, రైతులను ఆదుకోవడం తోపాటు వినియోగ దారులకు కూడా కనీస ధరలకు అందుబాటులో ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని సీఎస్ స్పష్టం చేశారు.

**యూకలిప్టస్, సుబాబుల్‌కు తగిన మద్దతు ధర..**

రాష్ట్రంలో యూకలిప్టస్, సుబాబుల్ పండించే రైతులకు కనీస మద్దతు ధర వచ్చేలా ఐటీసీ తదితర సంస్థలతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్‌ను అధికారులను సీఎస్ ఆదేశించారు. సుబాబుల్, యూకలిప్టస్ ప్రధానంగా పేపరు తయారీలో వినియోగిస్తారని, భద్రాచలం ఐటీసీ, ఇతర పేపర్ తయారీ పరిశ్రమలతో మాట్లాడి టన్నుకు కనీస మద్దతు ధర వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం సుబాబుల్ టన్నుకు రూ. 5 వేల 400, యూకలిప్టస్ టన్నుకు రూ. 4400 వరకూ ధర లభిస్తోందని అధికారులు వివరించారు.

**రైతు బజారుల్లో సబ్జీ కూలర్లు...**

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రైతు బజార్లుల్లో సబ్జీ కూలర్లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుందని సీఎస్ విజయానంద్ వెల్లడించారు. ఇప్పటికే కొన్ని రైతు బజారుల్లో ప్రయోగాత్మకంగా వీటిని ఏర్పాటు చేయగా మిగతా రైతు బజార్లన్నిటిలో సబ్జీ కూలర్లను ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. ఈ సబ్జీ కూలర్లు విద్యుత్ లేకున్నా నీటితో కూడా పనిచేసే విధంగా ఆధునిక సాంకేతికతతో రూపొందించారని తెలిపారు. ప్రతి రైతు బజారులో కనీసం ఒకటి, పెద్ద రైతు బజారులైతే ఒకటికి మించి వీటిని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్, రైతు బజారుల విభాగం అధికారులను ఆదేశించారు. వీటిని ఏర్పాటు చేయడం వల్ల కూర గాయలు, పండ్లను పాడవకుండా తాజాగా ఉంచడంతో పాటు ఆరోజు అమ్ముడు పోకుండా మిగిలిన వాటిని మరుసటి రోజు అమ్ముకునేందుకు వీలుంటుందని చెప్పారు.

ఈ సమావేశంలో వర్చువల్‌గా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ మాట్లాడుతూ మార్కెటింగ్ శాఖ ఇప్పటికే 59 సబ్జీ కూలర్లకు ఆర్డర్ పెట్టిందని మరిన్ని ఆర్డర్ పెట్టి 112 రైతు బజారుల్లో వీటిని ఏర్పాటు చేయనున్నారన్నారు.

ఈ వీడియో సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్, పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరవ్ గౌర్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, రైతు బజారుల సీఇఓ విజయ సునీత, మార్క్ ఫెడ్ ఎండీ డా.మనజీర్ జిలానీ సమూన్, ఉద్యానవన శాఖ డైరెక్టర్ డా.కె.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పేరాబత్తుల రాజశేఖరం గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

●కార్యకర్తలకు దిశనిర్దేశం చేసిన రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



రంపచోడవరం (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గ కేంద్రంలో శాసన సభ్యులు శ్రీమతి మిరియాల శిరీష దేవి అధ్యక్షతన జరిగిన ఎన్నికల సమీక్షా సమావేశంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... ఉమ్మడి ఉభయ గొదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపుకు కృషి చేయాలని, కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నిరుద్యోగులు ఉపాధి ఉద్యోగుల అవకాశాలు కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని, ప్రజా సమస్యలు పరిష్కరించే సత్తా కూటమి ప్రభుత్వానికే ఉందన్నారు. కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు మేధావులు గెలిపించాలని, నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం విజన్ ఉన్న నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దావోస్ వెళ్లి కంపెనీలతో మాట్లాడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు తీసుకొస్తున్నారని అన్నారు. ఉద్యోగులు, రైతులు, నిరుద్యోగుల సమస్యలు పరిష్కారించే దిశగా పనిచేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వంపై నమ్మకం ఉంచి కూటమి అభ్యర్థి అయిన పెరబత్తుల రాజశేఖర్‌ంకు ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ శాసన సభ్యులు మిరియాల శిరీష దేవి, మాజీ శాసన సభ్యులు వంతల రాజ్యలక్ష్మి, మాజీ శాసనసభ్యులు చిన్నం బాబు రమేష్, మాజీ శాసన సభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ పరిశీలకు చెల్లబోయిన శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు దాడి రత్నాకర్, తెలుగుయువత అధ్యక్షులు మఠం విజయ్‌భాస్కర్, 11 మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ ఇన్‌ఛార్జ్‌లు పాల్గొన్నారు.

## పేరాబత్తుల రాజశేఖరం గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



పార్వతీపురం (చైతన్యరథం): ప్రజా సమస్యలు పరిష్కరించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. నర్సిపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆయన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. వీఆర్ఎస్ ప్రాజక్టు ద్వారా సీతానగరం మండలంలో కోట సీతా రాంపురం, పి.బుచ్చంపేట, జాను, మల్లువలస, గాజులవలస గ్రామాలకు సాగునీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందించారు. సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## సోనూసూద్ మనసున్న రియల్ హీరో : మంత్రి సంధ్యారాణి



సాలూరు (చైతన్యరథం): సోనూసూద్ గొప్ప నటుడే కాకుండా మనసున్న రియల్ హీరో అని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. సాలూరులోని తన నివాసంలో ఆమె స్థానిక విలేకర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. గిరిజనుల కోసం సోనూసూద్ ముఖ్యమంత్రికి నాలుగు అంబులెన్స్‌లు అందించారని చెప్పారు. ఆయనకు అరకు పార్లమెంట్ గిరిజనులందరి తరపున ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకు రెండు, పార్వతీ పురం మన్యం జిల్లాకు రెండు అంబులెన్స్‌లను పంపించారన్నారు. కరోనా సమయంలో వివిధ ప్రదేశాల్లో చిక్కుకున్న వారిని తన సొంత ఖర్చులతో వారివారి స్వగ్రామాలకు పంపిన గొప్ప మనుసున్న హీరో సోనూసూద్ అని ఆమె అన్నారు.

## ప్రజారోగ్యమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : అచ్చెన్నాయుడు



టెక్కలి (చైతన్యరథం): వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న వారి జీవితాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి వెలుగులు నింపుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాళి మండలం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో శనివారం సంతబొమ్మాళి మండలం ఇజ్జువరం గ్రామానికి చెందిన బి.జయరాం కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధిని చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదలకు అన్ని విధాలా మేలు చేసేలా పని చేస్తున్నదన్నారు. వైద్యఖర్చులతో ఆర్థిక అవస్థలు పడుతున్న ప్రజానీకానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్నహస్తంలా నిలుస్తోందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రికి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బర్డ్‌ఫ్లూపై అప్రమత్తంగా ఉండాలి ... పశుసంవర్ధకశాఖ అధికారుల సూచన



పాతపట్నం (చైతన్యరథం): బర్డ్‌ఫ్లూ నియంత్రణపై రాష్ట్ర సరిహదు ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని పశు సంవర్ధకశాఖ జిల్లా సంయుక్త సంచాలకుడు కంచరాన రాజగోపాలరావు ఆదేశించారు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో గల పాతపట్నం, వసుంధర చెక్‌పోస్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చనిపోయిన కోళ్ల వాహనాలను ప్రవేశించకుండా నిఘా ఉంచాలని సిబ్బందిని సూచించారు. తొలుత పాతపట్నంలోని ప్రాంతీయ పశు వెద్యశాలలో ఏడీ పరిధిలోని పశువైద్యాధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బర్డ్‌ఫ్లూ వ్యాధిపై కోళ్లపెంపక దారులకు పూర్తిస్థాయిలో అవగాహన కలిగించాలన్నారు. కోళ్లఫారాలను విధిగా సందర్శించి పెంపకదారులకు సూచ నలివ్వాలని ఆదేశించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికైతే జిల్లాలో బర్డ్‌ఫ్లూవ్యాధిలేదని, నియంత్రణకు ముందస్తుచర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా సిబ్బందిని అప్రమత్తం చేశామని, జిల్లావ్యాప్తంగా ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలను ఏర్పాటు చేసి ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంచేశామని చెప్పారు.ఆయన వెంట ప్రాంతయ పశువైద్యశాల ఏడీ మంచు కరుణాకరరావు, పశువైద్యాధి కారులు పిఅనిల్, బి.శ్రీవాణి, కె.మౌ నిక, సిబ్బంది ఢిల్లీ, భీమారావు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఇచ్ఛాపురంలో భారీగా గంజాయి స్వాధీనం



ఒడిశాలో కొనుగోలు చేసిన గంజాయిని ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ మీదుగా బెంగళూరుకు తరలించేందుకు సిద్ధమవుతున్న ఇద్దరు వ్యక్తులను పట్టణ పోలీసులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధిం చిన వివరాలను స్థానిక సర్కిల్ కార్యాలయంలో కాశీబుగ్గ డీఎస్పీ వెంకటప్పారావు వెల్లడిం చారు. కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన ముజామిల్, మహ్మద్ సిరా జుద్దీన్ గంజాయికి బానిస వడంతోపాటు గంజాయి వ్యాపారం చేస్తున్నారు. ఈ క్రమంలో ఒడి శా రాష్ట్రం ఖందమాల్ జిల్లా, పుల్బాని ప్రాంతంలో ఉంటున్న భరత్ డిఘాల్ వద్ద సుమారు 18.3 కిలోల గంజాయిని కొనుగోలు చేశారు. దీనిని బెంగళూరుకు తరలించేందుకు బస్సులో బరంపురం మీదుగా ఇచ్ఛాపురం బస్టాండ్‌కు, అక్కడి నుంచి బెంగళూరు వెళ్లేందుకు రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. అనుమానితులుగా కనిపించడంతో పోలీసులు వాళ్లను తనిఖీ చేయగా.. గంజాయి ఉన్నట్టు గుర్తించారు. ఈ గంజాయిని బెంగళూరుకు చెందిన విజయ్‌కుమార్‌కు అమ్మేందుకు తీసుకెళ్తున్నట్టు విచారణలో చెప్పారు. పట్టుబడిన వీరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని డీఎస్పీ తెలిపారు. సీఐ మీసాల చిన్నమనాయుడు, పట్టణ ఎస్ఐ ముకుందరావు ఉన్నారు.

## డీజీపీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



మంగళగిరిలో ఆంధ్రప్రదేశ్ డీజీపీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హరీష్ కుమార్ గుప్తాను విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాంతి భద్రతల పరిరక్షణ ప్రజలకు అందుతున్న పోలీసింగ్ సేవలు గురించి అప్పలనాయుడు చర్చించారు. సమాజంలో శాంతిని నెలకొల్పడంలో, ప్రజల, ధన, మాన, ప్రాణాలకు రక్షణ కల్పించడంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. నేరాలను నివారించడంలో అప్రమత్తంగా వ్యవరిస్తూ, పౌరుల భద్రత, శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాలపై దృష్టి పెట్టాలని కోరారు.

## అతిధి గజపతి ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన 200 వైసీపీ కుటుంబాలు



విజయనగరం రూరల్: విజయనగరంలో ఎమ్మెల్యే సమక్షంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. నగరపాలక సంస్థ మండలంలో పలు పంచాయతీల్లో ప్రజల సమస్యలను ఎమ్మెల్యే అదితి గజపతి దృష్టికి తీసుకొని వచ్చి వినతి పత్రాలు అందించారు. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొన్నారని వాటిని పరిష్కరించే బాధ్యత ప్రస్తుతం ప్రభుత్వం తీసుకుంటుందని ఆమె చెప్పారు. విజయనగరం పడాలపేటకు చెందిన వైసీపీ సర్పంచ్ ఎంపీటీసీ సభ్యురాలు తోపాటు 200 వైసీపీ కుటుంబాలు ఎమ్మెల్యే అదితి టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున సమక్షంలో టీడీపీలో చేరారు. ఇందులో నాయకులు బొద్దుల నర్సింగరావు, ప్రసాదుల ప్రసాద్, ఆల్తి బంగారు బాబు, అవునాపు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో రిజిస్ట్రేషన్లకు వెయిటింగ్స్‌కు చెక్!




ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆస్తుల రిజిస్ట్రేషన్ల విషయంలో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయి. రిజిస్ట్రేషన్ల శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం ఆ మేరకు భారీ మార్పులు చేపడుతోంది. ముఖ్యంగా ఎప్పటికప్పుడు మారుతున్న వినియోగదారుల అవసరాల్ని దృష్టిలో ఉంచుకుని కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇదే క్రమంలో ప్రభుత్వం మరో సంచలన ఉత్తర్వులు ఇచ్చింది.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాగానే సబ్-రిజిస్ట్రార్ ఆఫీసుల్లో బ్రిటీష్ కాలం నాటి రెడ్ టేబుల్ పోడియం వ్యవస్థను తొలగించింది. అధికార దర్పానికి చిహ్నంగా ఉన్న ఆ పోడియాలను తొలగించింది. అలాగే రిజిస్ట్రేషన్ల విలువల్లో మార్పులు చేస్తూ తాజాగా ఉత్తర్వులు ఇచ్చింది. ఇప్పుడు ఆస్తుల రిజిస్ట్రేషన్ల కోసం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు వచ్చే వినియోగదారులకు పడిగాపులు లేకుండా చేసేందుకు మరో ఉత్తర్వు జారీ చేసింది.

దీని ప్రకారం ఇకపై ఆస్తులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే సబ్ -రిజిస్ట్రార్ ఆఫీసులకు వచ్చి పడిగాపులు పడాల్సిన అవసరం లేదు. దీనికి బదులు ఇంట్లోనే కంప్యూటర్ ముందు కూర్చుని రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ చేసుకుంటే సరిపోతుంది. ముందుగానే స్లాట్ బుక్ చేసుకుని రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు ఇచ్చిన డేట్‌కు ఆఫీసుకు వెళ్తే సరిపోతుంది. ఎలాంటి పడిగాపులు లేకుండా సింపుల్‌గా మీ రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా ఏపీ కేబినెట్ తీసుకున్న నిర్ణయం మేరకు దీన్ని ముందుగా జిల్లా కేంద్రాల్లో ఉన్న రిజిస్ట్రార్ ఆఫీసుల్లో అందుబాటులోకి తెస్తారు.

ఆ తర్వాత క్రమంగా అన్ని ఆఫీసులకు వర్తింపజేస్తారు. ఇలా స్లాట్ బుక్ చేసుకునేందుకు రిజిస్ట్రేషన్ల శాఖ వెబ్ సైట్ లోకి వెళ్లి వివరాలు నింపితే సరిపోతుంది. దీనికి ఎలాంటి ఛార్జీలు కూడా లేవు. అయితే స్లాట్ క్యాన్సిల్ చేసుకుంటే మాత్రం రూ.100, , రీషెడ్యూలింగ్‌కు అయితే రూ.200 వసూలు చేయాలని నిర్ణయించారు. పని దినాల్లో సాయంత్రం 5 గంటల వరకూ ఇలా స్లాట్స్ బుక్ చేసుకోవచ్చు. సెలవు దినాల్లో స్లాట్ కావాలంటే మాత్రం 5 వేలు చెల్లించాల్సి ఉంటుంది.

# టీడీపీలో చేరిన తుని నియోజకవర్గ వైసీపీ నేతలు

తుని (చైతన్యరథం): వైసీపీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఒక్కొక్కరిగా వైసీపీని వీడుతూ ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి షాక్ ఇస్తున్నారు. ఇప్పటికే తుని పట్టణానికి చెందిన ముగ్గురు వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరగా.. అదే పార్టీకి చెందిన మరో 10 మంది కౌన్సిలర్లు తాజాగా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో మొత్తం 13 మంది కౌన్సిలర్లు వైసీపీకి గుడ్ బై చెప్పినట్లు అయ్యింది. వీరందరికీ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. త్వరలో తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఒక్కసారిగా ఇంత మంది ఫ్యాన్ పార్టీని వీడడంపై జిల్లాలో ఇప్పుడు పెద్దఎత్తున చర్చ నడుస్తోంది. జిల్లాకు చెందిన మరికొంతమంది ముఖ్య నేతలు సైతం కూటమిలోని ఏదో ఒక పార్టీలో చేరేందుకు చూస్తున్నట్లు తెలుస్తోంది. కాగా, గతేడాది జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పాలైన సంగతి తెలిసిందే. అప్పట్నుంచి వైఎస్ జగన్ తాడేపల్లి ప్యాలెస్‌కు పరిమితం అయ్యారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైసీపీ శ్రేణులు కూటమి వైపు చూస్తున్నారు. మరోవైపు ఎన్నికల్లో ఘోర ఓటమి, జగన్ తీరుపైనా నేతలు, కార్యకర్తల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగిపోతోంది. దీంతో చాలా మంది నేతలు ఆయనకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల గురువారం రోజున ఏపీ మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని సైతం టీడీపీలో చేరారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఆళ్ల నానికి టీడీపీ కండువా కప్పిన సీఎం చంద్రబాబు పార్టీలోకి ఆహ్వానించారు. ఏలూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా ఉన్న ఆయన మూడు నెలల క్రితమే వైసీపీకి రాజీనామా చేసి తాజాగా టీడీపీ గూటికి చేరారు. వైసీపీపై విశ్వాసం కోల్పోయే టీడీపీలో చేరుతున్నామని వారు తెలిపారు.

# కోళ్లపై బర్డ్ ఫ్లూ దాడి... గోదావరి జిల్లాల్లో కలకలం



యలమంచిలి (చైతన్యరథం): చూస్తుండగానే కోళ్లు మృత్యువాత పడుతున్నాయి.. ఉన్నట్టుండి తలలు వాల్చేస్తున్నాయి.. కొన్ని కోళ్లు కొట్టుకుని చనిపోతున్నాయి. కోళ్లపై బర్డ్ ఫ్లూ దాడితో గోదావరి జిల్లాల్లో కలకలం రేగింది. ఉభయ గోదావరి జిల్లాల్లో బ్రాయిలర్, ఫారం పౌల్ట్రీలు అధికం. పెరవలి మండలం, కానూరు అగ్రహారం పౌల్ట్రీలో చనిపోయిన కోళ్లను పరీక్షించగా బర్డ్‌ఫ్లూ నిర్ధారణ అయినట్లు పశు సంవర్ధక శాఖ డీడీ ఎస్. సత్యనారాయణ తెలిపారు. మరోవైపు ప్రజలు వారం రోజులపాటు చికెన్, గుడ్లు తినరాదని అధికారులు ప్రకటించారు. తాజాగా యలమంచిలి మండలం, మేడపాడులో ఒక పౌల్ట్రీ ఫాంలో 5వేల 500 కోళ్లు మృతి చెందాయి. బర్డ్ ఫ్లూ సోకి చనిపోయినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వ్యాధి నిర్ధారణ కోసం అధికారులు శాంపిల్స్‌ను భోపాల్ ల్యాబ్‌కు పంపించారు. కొల్లేరు వలస పక్షుల వలనే బర్డ్ ఫ్లూ కోళ్లకు సోకిందనే అనుమానం వ్యక్తమవుతోంది. ఈ ఏడాది రష్యా, ఆస్ట్రేలియాల నుంచి భారీగా వలస పక్షులు వచ్చాయి. ఈ నేపథ్యంలో అధికారులు ఉంగుటూరు మండలం, బాదంపూడికి 10 కి.మీ. పరిధిలోని 31 పాఠశాలలకు గుడ్లు పంపిణీ నిలిపివేశారు. బాదంపూడి, వేల్పూరు, కానూరు గ్రామాల పరిధిలో ఆంక్షలు కొనసాగుతున్నాయి.



### కోళ్ల వ్యర్థాలతో కాలువలు కలుషితం

మోగల్లు గ్రామంలోని రేలంగి కెనాల్‌లో కోళ్ల వ్యర్థాల మూటలు కట్టి కాలువలో పడేయడంతో కాలువ కలుషితంగా మారింది. మోగల్లు గ్రామంతోపాటు కాలువను చేర్చి ఉన్న గ్రామాల వారు పంట కాలువలో మూటల్లో కొట్టుకు వస్తున్న కోళ్ల వ్యర్థాలతో ఆ ప్రాంత వాసులు దుర్వాసన భరించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తణుకు, అత్తిలి గ్రామాల మీదుగా కొన్ని రోజులుగా వేలాది కోళ్లు బర్డ్ ఫ్లూ బారిన పడి మృత్యువాత చెందడంతో అటు కోళ్ల యజమానులు మృతి చెందిన కోళ్లను సంచుల్లో మూటలు కట్టి పంట కాలువలో పడేస్తున్నారు. రేలంగి ఛానల్‌కు శివారుగా ఉన్న మోగల్లు గ్రామంలో వంతెన వద్ద వందలాది మూటలు పేరుకుపోయి ఆ ప్రాంత వాసులను బెంబేలు పెడుతున్నాయి. అధికారులు స్పందించాలని మోగల్లు ప్రాంత వాసులు కోరుతున్నారు.

# గత జగన్ పాలనలో ఇరిగేషన్ వ్యవస్థ విధ్వంసం

- చంద్రబాబు పాలనలోనే రైతులకు మేలు
- మొగల్తూరు డ్రైన్ ప్రక్షాళన పనులు పరిశీలించిన మంత్రి రామానాయుడు



మొగల్తూరు (చైతన్యరథం): గత జగన్ ఐదేళ్ల పాలనలో ఇరిగేషన్ వ్యవస్థ పూర్తిగా విద్వాంసానికి గురికాగా నేడు చంద్రబాబు రైతులకు మేలు జరిగేలా అధిక ప్రాధాన్యతను ఇస్తూ గాడిలో పెడుతున్నారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లు మండలం ఆగర్తిపాలెం గ్రామంలో శనివారం మొగల్తూరు మురుగు డ్రైన్ ప్రక్షాళన పనులను పరిశీలించారు. పనులకు సంబంధించి సంబంధిత శాఖ ఇంజనీరింగ్ అధికారులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ జాప్యం లేకుండా పూర్తి చేయాలని మంత్రి రామానాయుడు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇరిగేషన్ అత్యవసర పనులు నిమిత్తం చంద్రబాబు మంజూరు చేసిన రూ 320 కోట్లతో చేపట్టిన పనులను వచ్చే మార్చి నెలాఖరులాగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో లస్కర్లకు 10- 12 నెలల జీతాలు బకాయిల చెల్లింపుకు నేడు మరో రూ 50 లక్షలు మంజూరు చేశామన్నారు. ఆనాడు రైతులు కష్టపడి పండించుకున్న ధాన్యానికి గత ప్రభుత్వం 1654 కోట్లు ఎగ్గొడితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చెల్లించిందన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రిగా తాను ఏ జిల్లా వెళ్లిన పంట కాలువలు, మురుగు డ్రెయిన్లు, ప్రాజెక్టులు, రిజర్వాయర్లు ఇలా అన్ని అడుగడుగునా విధ్వంసంతో కనిపించాయన్నారు. లాకుల గేట్లు, షట్టర్లు, రోప్ లకు మరమ్మత్తుల మాట ఎలా ఉన్నా కనీసం గ్రీజు కూడా పెట్టే పరిస్థితి గత ప్రభుత్వంలో లేదన్నారు. అవుట్ ఫాల్స్, స్లూయిస్ వంటివి పూడిక పోయాయన్నారు. మొగల్తూరు డ్రైన్ పూర్తిగా పూడికపోయి చిన్నపాటి వర్షానికి వేలాది ఎకరాలు జలాశయానికి గురి అయ్యే పరిస్థితిలో సార్వపంట వేసుకోలేక , దాళ్వా కు అనుకూల పరిస్థితులు లేక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. గత ఐదేళ్లలో వైసిపి నాయకులు, అధికారుల చుట్టూ రైతులు తిరిగిన ఒక్క రూపాయి పని, తట్ట మట్టి తొలగింపు పని నోచుకోలేదన్నారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని రైతు సమస్యలను ముందుగానే గుర్తించి మేలు జరిగే పనులకే ప్రాధాన్యతనిస్తున్నామని మంత్రి రామానాయుడు తెలిపారు. గోదావరి ఏటిగట్టు పనులను చేపట్టినట్లు చెప్పారు. పనులన్నీ సాగునీటి సంఘాల ప్రతినిధులు, రైతుల పరివేక్షణలో నాణ్యత పాటించేలా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు డిస్టిబూటర్ కమిటీ చైర్మన్ పెనుమత్స రామభద్రం రాజు, కోడి విజయ భాస్కర్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు ఉంగరాల నరసింహారావు, విప్పర్తి చిరంజీవ రావ్, అబేలు రాజు, శ్రీ రెడ్డి బాబులు, షోడదాసి శేఖరు , నిమ్మల సారథి, కావలి నాయుడు, మామిడిశెట్టి పెద్దిరాజు, ఇంటి శ్రీరాముడు, ఆరిమిల్లి చిన్ని, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆలపాటి రాజకీయ అనుభవం ప్రజలకు ఎంతగానో ఉపకరిస్తుంది : మాజీమంత్రి ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): పట్టభద్రులు తమ ఓటుద్వారా రాష్ట్రరూపురేఖలు మార్చబోతున్నారని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు భారీ మెజారిటీ అందించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు విజ్ఞప్తి చేశారు. శనివారం చిలకలూరిపేట పట్టణంలో పలువార్డుల్లో ఆలపాటి తరపున మాజీమంత్రి ముమ్మర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 8, 9 వార్డుల్లో సచివాలయాలు, శారద జిల్లా పరిషత్ హైస్కూల్, కావూరు ఉన్నత పాఠశాల, పలు ప్రభుత్వ కార్యాలయాల్లోని ఓటర్లను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రాముఖ్యత తెలియచేస్తూ, బ్యాలెట్ నమూనాతో ఓటు వేసేవిధానాన్ని ప్రత్తిపాటి వివరించారు. చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి ఆలపాటికి భారీ మెజారిటీ రావాలని, అందుకోసం ప్రతి ఒక్క పట్టభద్రుడు బాధ్యతతో తన ఓటును వినియోగించుకోవాలని పుల్లారావు సూచించారు. ఆలపాటి రాజకీయాలకు అతీతంగా ప్రజల్లో ఒకడిగా మెలిగే వ్యక్తని, కూటమిప్రభుత్వం అన్నీ ఆలోచించాకే ఆయన్ని ఉమ్మడి కృష్ణా-గుంటూరు అభ్యర్థిగా ప్రకటించిందన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవమున్న ఆలపాటి మండలిలో కాలుమోపాక, ప్రజలకోసం నిత్యం పనిచేస్తాడన్నారు. విద్యార్థి దశ నుంచే ఆలపాటి రాజకీయాల్లో కీలకపాత్ర పోషించాడని, ఆ అనుభవం ప్రజాసంక్షేమానికి అన్నివిధాల ఉపకరిస్తుందనే నమ్మకం తనకు ఉందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి, బీజేపీ, జనసేనా నాయకులు తోట రాజా రమేష్, జయరామీ రెడ్డి, షేక్ టీడీపీ కరిముల్లా నెల్లూరి సదా శివరావు, పఠాన్ సమధ్ ఖాన్, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయి బాబు, మద్దుమాల రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఏజెంట్ మోసంతో మస్కట్‌లో చిక్కుకున్న మహిళను రక్షించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): ఉంగుటూరు మండలం పెద్ద అవుటపల్లి గ్రామానికి చెందిన వేల్పూరి జ్యోతి ఉద్యోగ అవకాశం పేరుతో మోసపోయి మస్కట్ దేశానికి వెళ్లింది. ఆమెను ఇంటి పనుల కోసం తీసుకువెళ్లిన నకిలీ ఏజెంట్, అక్కడ తీవ్రమైన హింసకు గురిచేశాడు. ఈ విషయం తెలుసుకున్న అవుటపల్లి గ్రామ టీడీపీ నాయకులు గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే, ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి తీసుకుని వెళ్ళారు. వెంటనే స్పందించిన యార్లగడ్డ, అధికారులతో మాట్లాడి, తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారుల చొరవతో, జ్యోతి జనవరి 17న స్వదేశానికి తిరిగి చేరుకుంది. ఇంటికి చేరుకున్న ఆమె గన్నవరం క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును కలసి ధన్యవాదాలు తెలిపారు. విదేశీ ఉద్యోగ అవకాశాల పేరిట మోసాలకు పాల్పడుతున్న నకిలీ ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది.

**నున్న గ్రామంలో మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పన**

గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఈ దిశగా, నున్న గ్రామ మహిళలకు ఉపాధి అవకాశాలు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. రిలయన్స్ సంస్థలో ఉద్యోగ అవకాశాల కోసం ఎమ్మెల్యే రికమండేషన్ కోసం రాగా తక్షణమే స్పందించి రిలయన్స్ యాజమాన్యంతో మాట్లాడి 20 మంది మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా కృషి చేశారు. ఈ సందర్భంగా మహిళలు గన్నవరం క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే యార్లగడ్డని కలిసి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

**ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి ఆశాజ్యోతి**

ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆశాజ్యోతి అని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. గన్నవరం క్యాంప్ కార్యాలయం నందు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను అందజేశారు. మాదాలవారిగూడెం ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకునే పరిస్థితి లేకపోతే సీఎం సహాయనిధి ద్వారా తక్షణ సహాయం అందించబడుతుందన్నారు. ప్రజల సంక్షేమం కోసం చంద్రబాబు ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు శివశక్తి ఫౌండేషన్ ఆర్థిక సాయం



వినుకొండ (చైతన్యరథం): బొల్లాపల్లి మండలం ఘాటి తండాలో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ అండగా నిలిచింది. బాధిత కుటుంబానికి వంట సామగ్రి, నిత్యావసర సరుకులు, 25 కిలోల బియ్యం, దుస్తులు, రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. వినుకొండలోని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు కార్యాలయంలో బొల్లాపల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బాధిత కుటుంబానికి సంబంధిత సాయం అందజేశారు. బొల్లాపల్లి మండలం ఘాటి తండాకు చెందిన బాబు నాయక్ నివాసం ఉంటున్న గుడిసె బుధవారం జరిగిన అగ్నిప్రమాదంలో కాలిపోయింది. విద్యుదాఘాతంతో మంటలు చెలరేగి దగ్ధమైంది. స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ తరఫున ఆర్థిక సాయం అందించారు. తమ కుటుంబానికి అండగా నిలిచిన జీవీ ఆంజనేయులుకు బాబు నాయక్ కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో బొల్లాపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జరపాల గోవింద నాయక్, పెమ్మసాని నాగేశ్వరరావు, హనుమా నాయక్, విష్ణు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## రైతున్నలారా రైతు విశిష్ట సంఖ్యన నమోదు చేయించుకోండి

నందిగామ (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రైతు విశిష్ట సంఖ్య నమోదును ఏపీఎఫ్ఆర్ పోర్టల్ ద్వారా చేపట్టినట్లు ఎన్.టి.ఆర్ జిల్లావ్యవసాయ అధికారి. డీఎంఎఫ్ విజయకుమారి తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు ఈ విషయంపై పూర్తి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రస్తుతం స్వంత వ్యవసాయ భూమి ఉన్న ప్రతి రైతు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన వివిధ రాయతీలు/పథకాలు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ యాంత్రికరణ, సున్నవడ్డీ పంట ఋణాలు,పంటల బీమా ఇత్యాది) పొందేందుకు విశిష్ట సంఖ్య తప్పనిసరి అయినందువల్ల వ్యవసాయ భూమి గల రైతులందరు నమోదు చేయుంచుకోవాలని సూచించారు. ఆధార్ కార్డు నెంబర్ లాగానే ఈ విశిష్ట సంఖ్య ఉంటుందని వ్యవసాయ అధికారులు తెలిపారు.

# సమస్యల పరిష్కారం కోసం ఆలపాటి రాజాను గెలిపించాలి

### గత ప్రభుత్వ విధానాలను ధైర్యంగా వ్యతిరేకించింది ఉపాధ్యాయులే : ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): సమాజానికి ప్రతిభావంతులైన పట్టుభద్రలను అందించే మేధా సంపత్తి కలిగిన ఉపాధ్యాయులు, లెక్చర్స్ ఈ నెల 27న జరిగే గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోరాటాల కోసం కాకుండా, సమస్యల పరిష్కారం కోసం ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రులంతా ఎన్డీయే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ కోరారు. కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ ఎంపి కేశినేని శివనాథ్ శనివారం కె.బి.ఎన్ కాలేజీలో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. అనంతరం తొలి ప్రాధాన్యత ఓటు ఎన్డీయే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కి వేసి గెలిపించాలంటూ ఉపాధ్యాయులకి ఎన్నికల ప్రచార కరపత్రాలు పంపిణీ చేశారు. గత ప్రభుత్వ దుర్మార్గాన్ని ధైర్యంగా ఎదిరించి రోడ్లపైకి వచ్చి ప్రజల్లో చైతన్యం నింపింది ఉపాధ్యాయులే అన్నారు. మధ్యతరగతి పిల్లలకు విద్యనందించే విద్యా సంస్థలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. యువత భవిష్యత్తు బాగుండాలంటే విద్య చాలా అవసరం. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో అందుబాటులో ఫీజులు పెట్టి నాణ్యమైన విద్యను కెబిఎన్ కాలేజీ యాజమాన్యం అందిస్తుందన్నారు. ఈ సంస్థ ఈ విధంగా అభివృద్ధి చెందటానికి ముఖ్య భూమిక ఉపాధ్యాయులదేనంటూ వారిని కొనియాడారు. రాష్ట్ర భవిష్యత్తు గురించి ఆలోచించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సీఎం చంద్రబాబు యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనపై దృష్టి పెట్టారని తెలిపారు. సీఎంచంద్రబాబు నాయుడు ఒక వైపు సంక్షేమ పథకాలు అందిస్తూనే రాష్ట్రాభివృద్ధి చేస్తున్నారని, ఇక మే ,జూన్ నెల నుంచి రైతు భరోసా, తల్లి వందనం, మహిళలకు ఉచిత బస్సు పథకాలు అమలు కాబోతున్నట్లు తెలిపారు. ప్రతి పక్షంలో వున్నప్పుడు ప్రజా సమస్యలపై పోరాడామని అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం : ఆళ్ళ

గుడివాడ (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీచేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మద్దతుగా బాపులపాడు మండలంలో టీడీపీ నాయకులు ప్రచారాన్ని ఉధృతం చేశారు. శనివారం సాయంత్రం వీరవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీరవల్లి, రంగన్నగూడెం, కోడూరుపాడు, బండారుగూడెం, ఎ. సీతారాంపురం గ్రామాలకు సంబంధించిన ఉపాధ్యాయులను వారికి జరిగిన క్లస్టర్ మీటింగ్ అనంతరం గన్నవరం నియోజక వర్గ పోల్ మేనేజ్ మెంట్ కోఆర్డినేటర్, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, రాష్ట్ర తెలుగురైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్, ఎం.ఎల్.సి. ఎన్నికల క్లస్టర్ ఇన్‌ఛార్జ్ దాడి రవీంద్ర, కోడూరుపాడు మాజీ సర్పంచ్ ఆర్నేపల్లి సూరిబాబు తదితరులు ఆలపాటికి మద్దతుగా కరపత్రాలను అందజేసి మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్కొక్క సమస్య పరిష్కారం అవుతుందని, గ్రాడ్యుయేట్ సమస్యలను, ఉపాధ్యాయుల సమస్యలను, యువత ఆశలను ఒక విద్యావేత్తగా శాసనమండలిలో కూటమి అభ్యర్థి ఆలపాటి వినిపిస్తారని అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు వైసీపీ చీకటి పాలనను తరిమికొట్టి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించిన విధంగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా కూటమి అభ్యర్థికి పూర్తి మద్దతు ఇవ్వాలని కోరారు.



## వైసీపీ పాలనలో విద్యా రంగానికి గడ్డుకాలం : దేవినేని ఉమామహేశ్వరరావు

### •గత ఐదేళ్లలో యువత, ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్రంగా నష్టపోయారు



పొన్నూరు (చైతన్యరథం): గత ఐదేళ్ల వైసీపీ పాలనలో యువత ఉద్యోగులు పెన్షనర్లు వ్యాపారులు రైతులు మహిళలు తీవ్రంగా నష్టపోయారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గం చేబ్రోలు మండలం నారాకోడూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత వైసీపీ సీపీఎస్ రద్దు చేస్తానన్న హామీ తప్పి ఉపాధ్యాయులను మోసం చేసిందన్నారు. జీవో నెంబర్ 117తో విద్యావ్యవస్థకు భంగం కలిగించారని టీచర్లపై యాప్ భారం పెంచి బాత్రూంలో ఫోటోలు తీయించారని టీచర్లను మద్యం షాపుల ముందు కాపలా పెట్టి వేధించారని ఆరోపించారు. నాడు నేడు పేరిట పాఠశాలకు వైసీపీ రంగులు వేసి కోట్లు దండుకున్నారని ఆరోపించారు. ఎంతో చరిత్ర కలిగిన ఎయిడెడ్ విద్యా వ్యవస్థను సర్వనాశనం చేశారని సకాలంలో ఏ ఒక్క నెల ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వలేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. క్లిష్ట స్థితిలో అధికారానికి వచ్చిన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రం తోడ్పడుతో అగాధంలో ఉన్న రాష్ట్రాన్ని ఒడ్డుకు చేర్చారని తెలుగువారిని అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్రకటించినది అన్నారు. సకల జనుల శ్రేయస్సు ఎన్డీఏ కూటమి ధ్యేయమని, సంక్షేమమే కూటమిపాలన లక్ష్యం అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ఉండబోతుందన్నారు. ఉద్యోగులకు గత ప్రభుత్వం పెట్టిన 519 కోట్ల జిపిఎఫ్ బకాయిలను విడుదల చేసిందన్నారు. గురుపూజోత్సవం అధికారికంగా నిర్వహణ, 90 మంది ఎస్టీ యువత ఉపాధ్యాయులుగా నియామకం, 700 కోయభారతి టీచర్ల పోస్ట్ భర్తీ టీచర్లు బాత్రూంలో ఫోటోలు తీయాలని నాటి జగన్ ప్రభుత్వ ఆదేశాలు రద్దు వంటి చర్యలు కూటమి ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పెన్షనర్లకు ఒకటవ తేదీన జీతాలు అందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకున్నారన్నారు. ప్రైవేటు కాలేజీలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉత్తీర్ణత శాతం పెంపుకు విద్యాశాఖ మంత్రి లోకేష్ చర్యలు ఉన్నాయన్నారు. సూపర్ సిక్స్ పథకం ద్వారా 1- 12 తరగతి విద్యార్థుల విద్యకు విఘాతం లేకుండా తల్లికి వందనం పథకం అమలు చేస్తామని తెలిపారు. శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర నేతృత్వంలో కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కు పొన్నూరు నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని మన సమస్యలను పరిష్కరించుకుందామని రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేద్దామని స్వర్ణాంధ్రను నిర్మించుకుందామని దేవినేని ఉమ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, కూటమి నేతలు మన్నవ సుబ్బారావు, మైల వెంకట రామరాజు, వెలగ పవన్ కూమార్, పొందూరు భాస్కర్

# ప్రతి నెల 3వ శనివారం 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛంద్ర'

**- ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి**




మార్కాపురం, (చైతన్యరథం): మార్కాపురం పట్టణంలో 15వ వార్డులో "స్వర్ణాంధ్ర - స్వచ్ఛంద్ర " కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వీధులను మున్సిపల్ సిబ్బందితో కలిసి శుభ్రపరిచారు. అనంతరం మహిళలకు డస్ట్ బిన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబునాయుడు, మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమమునకు పిలుపునిచ్చారని అన్నారు. మార్కాపురం నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణలో ఉన్న వీధులను, తమ ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా నియోజకవర్గంలోని ప్రతి ఇంటిని శుభ్రంగా ఉంచుకోగలుగుతామని ప్రతి నెల 3వ శనివారం ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, తెలుగుదేశం నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలను పాటిద్దాం

**- విలువైన ప్రాణాలను కాపాడుకుందాం**

**- చిత్తూరు ఎంపీ, దగ్గుమళ్ళ, ఎమ్మెల్యేలు గురజాల మురళీ మోహన్**




చిత్తూరు, (చైతన్యరథం): రోడ్డు భద్రతా నియమాలను పాటించి, విలువైన ప్రాణాలను కాపాడుకుందామని యువతకు సూచించారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్. రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు సమావేశాలను శనివారం చిత్తూరు నియోజక వర్గంలోని మురకంబట్టు వద్ద ఉన్న ఎస్.వి.సి.టి కళాశాలలో నిర్వహించారు. ఈ రోడ్డు భద్రత మాసోత్సవాల అవగాహన కార్యక్రమానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్,చుడా ఛైర్పర్సన్ కఠారి హేమలత అతిథులుగా హాజరై.., రోడ్డు సేఫ్టీ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ తప్పిదాల వల్లే రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ఈ ప్రమాదల వల్ల ఎన్నో కుటుంబాలు నష్ట పోయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్లే ప్రభుత్వం రోడ్డు భద్రతా వారోత్సవాలకు శ్రీకారం చుట్టి, రోడ్ సేఫ్టీ పై అవగాహన కల్పిస్తోందన్నారు. ఈ విషయాన్ని యువత దృష్టిలో ఉంచుకొని, రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ.., రోడ్డు ప్రమాదాలకు దూరం కావాలని వారు సూచించారు. మన భద్రతే కుటుంబ భద్రత అని హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో డిటిసి నిరంజన్ రెడ్డి, ఎస్ వి సి టి కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి రంగంలోనూ మహిళలకు ప్రాధాన్యం

**- ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం**



కుప్పం, (చైతన్యరథం): కుప్పం పట్టణం కడా కార్యాలయంలో అలీప్ సంస్థ ప్రత్యేకంగా మహిళలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం శనివారం నాడు ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, టిటిడి పాలకమండలి సభ్యులు శాంతారామ్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సాధికారతకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నట్టు తెలిపారు. ప్రతినిత్యం మహిళల అభివృద్ధి కోసం ఆలోచిస్తూ వినూత్న పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు, ప్రతి రంగంలోనూ మహిళలకు ప్రాధాన్యం కల్పిస్తున్నారని, ఇందులో భాగంగానే కుప్పం నియోజకవర్గ పరిధిలో మహిళ పారిశ్రామిక తోడ్పాటులో భాగంగా ఔత్సాహిక మహిళలకు పారిశ్రామిక రంగంపై శిక్షణ కార్యక్రమాన్ని అందించినట్టు తెలిపారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు ధ్రువపత్రాలను పంపిణీ చేశారు.

నీటిమట్టం పెరిగేందుకు..

# ఇంకుడు గుంతలు ఎంతగానో దోహదపడతాయి

***- ఇంకుడు గుంతలను ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి***



రామాపురం, (చైతన్యరథం): రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రామాపురం మండలం, నల్లగుట్టపల్లిలో నూతనంగా నిర్మించే గంగమ్మ గుడి సమీపంలో ఇంకుడు గుంతను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. వర్షపు నీరు వృధాగా పోకుండా ప్రతి నీటి బొట్టు ఇంకుడు గుంతల ద్వారా భూమిలో ఇంకిపోయి నీటిమట్టం పెరిగేందుకు ఇంకుడు గుంతలు ఎంతగానో దోహదపడతాయన్నారు.

ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసర ప్రాంతాలలో ఇంకుడు గుంతల నిర్మించి భూగర్భ జలాలు పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులలో నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు నిర్మించుకొని వర్షపు నీరు ఇంకుడు గుంతల ద్వారా భూమిలో ఇంకిపోయే విధంగా చూడాలన్నారు. ఇలా చేయడం వల్ల భూమిలో నీటిమట్టం పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటలలో తాగునీటి సమస్యలు పరిష్కరించండి

**ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్స్ నిరంతరం క్లీన్ చేయండి - ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమీక్ష**



కొవ్వూరు, (చైతన్యరథం): రానున్న వేసవి సందర్భంగా తలెత్తే తాగునీటి సమస్యలు అధిగమించేలా అప్రమత్తంగా వుండాలని గ్రామీణ నీటి సరఫరా సంస్థ అధికారులను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశించారు. నెల్లూరు నగరం మాగుంట లే అవుట్‌లోని విపిఆర్ నివాసంలో కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హ్యాండ్ బోర్లు, బోర్ వెల్స్ సమస్యలు ఎక్కడైనా వుంటే పంచాయతి సర్పంచులతో మాట్లాడి త్వరతగతిన పరిష్కారం అయ్యేలా చూడాలని కోరారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులకు సంబంధించిన మోటార్ల రిపేర్లు ఏవైనా వుంటే త్వరగా చేయించడంతో పాటు ప్రత్యామ్నాయంగా అదనపు మోటారును కూడా అందుబాటులో వుంచుకోవాలని సూచించారు. వేసవిలోప్రభుత్వం నుంచి వచ్చే కంటింజెన్సీ గ్రాంట్స్ ను స్థానిక అవసరాలను పరిగణలోనికి తీసుకొని ప్రణాళిక బద్ధంగా వినియోగించాలన్నరు. ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్స్ క్లీనింగ్ విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఫిర్యాదులు

వస్తున్న నేపథ్యంలో స్థానిక సర్పంచులు, పంచాయతి కార్యదర్శులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాలలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకర్స్ ఎప్పటికప్పుడు క్లీనింగ్ చేయాలని ఆదేశించారు. తాత్కాలిక ప్రాతిపదికన ట్యాంకర్స్ ద్వారా తాగునీటి సరఫరా చేస్తున్న కొన్ని గ్రామాలకు పైప్ లైన్స్ ద్వారా నీరు సరఫరా చేసే శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో వేసవికాలంలో ఎక్కడ తాగునీటి సమస్య తలెత్తినా 24 గంటలలో పరిష్కారం అయ్యేలా అప్రమత్తంగా వుండాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, పంచాయతి కార్యదర్శులు, సర్పంచులతో వాట్సఫ్ గ్రూప్ క్రియేట్ చేసుకొని ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ ప్రజలకు అందుబాటులో వుండాలని కోరారు. సురక్షిత తాగునీటి సరఫరాలో సమస్యలేవైనా వుంటే తన దృష్టికి తేవాలని జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సమీక్షా సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా సంస్థ డి ఇ శ్రీనివాసులు రెడ్డితో పాటు నియోజకవర్గ పరిధిలోని 5 మండలాల ఎ ఇ లు, పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, ఇందుకూరుపేట, బుచ్చి, కోవూరు మండలాల టిడిపి అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర నాయుడు, బత్తుల హరికృష్ణ, ఇంతా మల్లారెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి మరియు జనసేన నేత చప్పిడి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**"స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్" కార్యక్రమంలో భాగంగా**

# కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కాకర్ల



జలదంకి, (చైతన్యరథం) : స్వచ్చాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా, బ్రాహ్మణ క్రాక గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ భవనాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. శనివారం జలదంకి మండలం బ్రాహ్మణ కాక గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన స్వేచ్ఛ భారత్ స్వేచ్ఛ ఆంధ్రాలో భాగంగా పంచాయతీలలో నెలకొల్పిన చెత్త నుండి సంపద కేంద్రాలను వినియోగంలోనికి తీసుకురావడం జరిగిందన్నారు. జలదంకి మండలంలో నాలుగు చోట్ల ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలోని తడి పొడి చెత్తలను సంపద కేంద్రాలకు తరలించి ఈ వ్యర్థాల ద్వారా ఎరువును తయారు చేసే, సంపద సృష్టించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలోని మహిళలు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న డస్ట్ బిన్నులను వాడి పంచాయతీ సిబ్బందికి సహకరించాలని తెలిపారు. ప్రతి నెల మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో ప్రతిష్ణాత్మకంగా నిర్వహించాలన్నా రు. మండలంలోని 17 పంచాయతీలలోని చెత్త నుండి సంపద కేంద్రాలను ఉపయోగంలోనికి తీసుకురావడం జరుగుతుందన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్య వంతమైన జీవితం గడపాలని తెలియజేశారు. గ్రౌండ్ వాటర్‌ను పెంపొందించుకునేందుకు మండలంలో మూడు గ్రామాలలో 100 ఇంకుడు గుంటలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఇంకుడు గుంటలను ఏర్పాటు చేసుకొని నీటిని సంరక్షించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది మండల నాయకులు తదితరులు ఉన్నారు.

# యర్రగొండపాలెంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్

**- నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ ఎరిక్షన్ బాబు**

యర్రగొండపాలెం, (చైతన్యరథం): పట్టణంలోని పలు వీధులలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వీధులలో ఉన్న చెత్తను అయన స్వయంగా ఊడ్చి ఎత్తారు. ఎరిక్షన్ బాబు మాట్లా డుతూ.. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ నినాదంతో యర్రగొండ పాలెం నియోజకవర్గ ప్రజలు తమ వీధులను ప్రరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత అందరిదీ అన్నారు. పంచాయతీ కార్మికులతో పాటు తాము కూడా తన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకువా లని పిలుపునిచ్చారు. అనంతరం పంచాయతీ కార్యాలయ పారిశుధ్య కార్మికులకు ఎరిక్షన్ బాబు శాలువాలు, పూల దండలతో సన్మానం చేసి వారి సేవలను కొనియాడారు అనంతరం పట్టణంలో స్వచ్చత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, టీడీపీ కూటమి నాయకులు, పంచాయతీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



# మడకశిర మెగా జాబ్ మేళాకు భారీ స్పందన

- నాలుగు వందలమందికి ఉద్యోగాలు
- మరో మూడొందల మందికి అవకాశాలు
- ఇంటర్వ్యూలు నిర్వహించిన 50కి పైగా కంపెనీలు
- ఎంఎస్ రాజు, తిప్పేస్వామికి అభ్యర్థుల కృతజ్ఞతలు






మడకశిర (చైతన్యరథం) :మడకశిర ఎమ్మెల్యే టీటీడీ పాలకమండలి సభ్యుడు ఎంఎస్‌రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మడకశిరలో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు భారీగా స్పందన లభించింది. 1300 మందికి పైగా అభ్యర్థులు ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు. 50కి పైగా కంపెనీలు నిర్వహించిన వివిధ ఇంటర్వ్యూల్లో 400లకు పైగా అభ్యర్థులు ఉద్యోగాలు పొందారు. అంతేకాకుండా మరో 300లకు పైగా అభ్యర్థులు షార్ట్ లిస్ట్ అయ్యారు. వివిధ రకాల ఇంటర్వ్యూల అనంతరం వీరికి కూడా ఉద్యోగావకాశాలు లభించనున్నాయని కంపెనీల ప్రతినిధులు తెలిపారు. మడకశిరలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన రావడం పట్ల ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి హర్షం వ్యక్తం చేశారు. జాబ్ మేళా తీరును ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ పరిశీలించారు. అభ్యర్థులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అభ్యర్థులకు అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఎస్ రాజు మీడియాతో మాట్లాడుతూ గత ఐదేళ్ల పాటు రాష్ట్ర యువత ఉద్యోగావకాశాలు లేక ప్రక్క రాష్ట్రాలకు వలసలు వెళ్లిపోవాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు ఉద్యోగావకాశాలు తమకు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. యువత ఎక్కడికీ వలసలు వెళ్లకుండా తమ సొంత ప్రాంతాల్లో ఉండి, వర్క్ ఫ్రం హోమ్ చేసుకుంటూ కుటుంబానికి దగ్గరగా ఉండే అవకాశాలు కూడా కూటమి ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. యువత రానున్న రోజుల్లో ప్రభుత్వం అందించే నైపుణ్య శిక్షణను అందిపుచ్చుకుని మరిన్ని ఉద్యోగాలు సాధించాలన్నారు. బాగా చదువుకుని తమ భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలన్నారు. దీనికి మా వంతు సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఎంఎస్ రాజు అన్నారు. మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి మాట్లాడుతూ మెగా జాబ్ మేళాకు ఇంతటి స్థాయిలో స్పందన లభించడం ఆనందంగా ఉందన్నారు. యువత ఉద్యోగాల కోసం ఏ విధంగా ఎదురుచూస్తున్నారో ఈ మేళాకు హాజరైన నిరుద్యోగులను చూస్తే అర్థమయిందన్నారు. జగన్ రెడ్డి దుర్మార్గ పాలన రాష్ట్ర యువత భవిష్యత్తుకు శాపంగా పరిణమించిందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మెగా జాబ్ మేళా నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలను ఉద్యోగాల కోసం వచ్చిన అభ్యర్థులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని యువతను అభినందించారు.

# జనానికి జవాబుదారీగా పనిచేద్దాం

- కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దు
- అందిన అర్జీలపై వారంలోగా పరిష్కారం చూపండి
- ఓడీ చెరువు ప్రజా గ్రీవెన్స్‌లో అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





ఓడీ చెరువు (చైతన్యరథం) :ప్రజల సమస్యల పరిష్కారం కోసం జవాబుదారీగా పనిచేద్దామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు పిలుపునిచ్చారు. ఓడి చెరువు మండలం ఐటీఐ కేంద్రంలో శనివారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్‌లో ఎమ్మెల్యే సమస్యలపై మాట్లాడారు. ప్రజా సమస్యలపై కార్యాలయాల చుట్టూ అదే పనిగా తిప్పుకోవద్దని అధికారులకు సూచించారు. సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాల వద్దకు అర్జీదారులు వస్తే వారంలోపు పరిష్కారం చూపాలని ఆదేశించారు. గ్రీవెన్స్‌లో ఎక్కువగా భూ వివాదాలు వస్తున్నాయని ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఆస్తి ప్రజల హక్కు అని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వాటికి పరిష్కారం చూపాలని అధికారులను కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రానికి ఐటి పరిశ్రమలు వస్తున్నాయని చెప్పారు. సత్యసాయి జిల్లాలో కీయా లాంటి పరిశ్రమలు రావడం వల్ల ఎంతో మందికి ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఐటీ పరిశ్రమల ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అందరం కలసికట్టుగా పుట్టపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకపోదామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, పుట్టపర్తి నియోజకవర్గంలోని 195 చెరువులు హంద్రీ నీవా నీటితో నింపితే ప్రజల తలరాత మారుతుందని అన్నారు. ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. త్వరలో అసైన్‌మెంట్ కమిటీ రాగానే సాగుదారులకు పట్టాలు మంజూరు చేస్తామని తెలిపారు. 22 ఏ భూములను, చుక్కల భూముల సమస్యకు పరిష్కారం కొంత ఆలస్యమవుతుందన్నారు. ముఖ్యంగా తాగునీరు, విద్యుత్ రోడ్లు డ్రైనేజీ ఇంటి స్థలాలు, పట్టాలు నూతన గృహాలు పింఛన్లు మంజూరుకు త్వరలో పరిష్కారం చూపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సువర్ణ, డీఎస్పీ విజయకుమార్, సీఐ నరేంద్ర రెడ్డి , నియోజవర్గ జనసేన ఇన్‌ఛార్జి పత్తి చంద్రశేఖర్, ఎస్ఐ వెంకటనారాయణ , తహశీల్దార్ ఆనంద ఆచారి, ఎంపీడీఓ విల్సన్ , ఇతర శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు , మండల కన్వీనర్లు జయచంద్ర , మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, కన్వీనర్లు గోపాల్ రెడ్డి, మైలే శంకర్, టీడీపీ, జన సేన, బీజేపీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికి సహకరించండి

- బెల్ ప్రతినిధులకు ఎంపీ బీకే సూచన



పెనుగొండ, (చైతన్యరథం) : నియోజకవర్గం, రొద్దం మండల కేందంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీ బీకె పార్థసారథి బెల్ కంపెనీని ప్రతినిధులతో కలిసి శనివారం సందర్శించారు. హాస్పిటల్ అభివృద్ధికి కావలసిన పనుల గురించి డాక్టర్లను అడిగి తెలుసుకుని బెల్ కంపెనీ ప్రతినిధులకు తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత పాటించండి

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



అనంతపురం, (చైతన్యరథం): ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణపై ఎమ్మెల్యే దగ్గుపాటి అవగాహన కల్పించారు. తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని ప్రజలకు సూచించారు. స్వర్ణ ఆంధ్రా-స్వచ్ఛ ఆంధ్రా" కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే దగ్గుపాటి, 1వ వార్డు ఎర్రనేల కొట్టాల, మహాత్మాగాంధీ కాలనీలో పర్యటించారు. మునిసిపల్ కమిషనర్ బాలస్వామి, కార్పొరేటర్లు, అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు. కాలనీల్లో పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. స్వచ్ఛ అనంత కోసం ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛ అనంత కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజల సహకారంతోనే సుందర అనంత నగరం సాధ్యమవుతుందన్నారు. పరిశుభ్రతలో అనంతను అగ్రస్థానంలో నిలుపుదామన్నారు. ఇంటింటా చెత్త సేకరణ క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. చెత్త ఎక్కడబడితే అక్కడ వేస్తే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలన్నారు.




# ఘనంగా సేవాలాల్ ఉత్సవాలు

పాల్గొన్న మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే గుమ్మనూరు



గుంతకల్లు, (చైతన్యరథం): గుంతకల్లు నియోజకవర్గం గుత్తి మండల పరిధిలోని సేవాఘడ్‌లో పెద్ద ఎత్తున సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం హాజరయ్యార. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలకు రావడం చాలా సంతోషదాయకమన్నారు. ఈ ఉత్సవాలు కోసం %చీణూ% ప్రభుత్వం 50 లక్షల రూపాయలు కేటాయించడం చాలా సంతోషదాయకమన్నారు. గతంలో కూడా 2014 నుంచి 2019 వరకు సంత్ సేవాలాల్ ఉత్సవాల కోసం 25 లక్షల రూపాయలు కేటాయింపు జరిగిందన్నారు. తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం 2019 నుంచి 2024 వరకు ఉత్సవాల కోసం ఎటువంటి నిధులు కేటాయించకుండా గిరిజనులను అవమాన పరచిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం గిరిజనం కోసం ఇంత పెద్ద ఎత్తున నిధులు కేటాయించినందుకు ప్రతి ఒక్క బంజారా సోదరులు గుర్తుపెట్టుకోవాలని వారి తరుపున కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం గిరిజన సోదరులు, కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జోన్-5

చైతన్యరథం




# నేడు పుట్టపర్తిలో భారీ ఉద్యోగమేళా

ఓడి చెరువు, (చైతన్యరథం): పుట్టపర్తి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు పుట్టపర్తి మండలం మంగళకర జూనియర్ కళాశాలలో భారీ జాబ్ మేళా నిర్వహిస్తున్నామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడించారు. ఓడి చెరువు మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో కలిసి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఆదివారం ఉదయం 11 గంటలకు పుట్టపర్తి మండలం మంగళకర జూనియర్ కళాశాలలో సుమారు 50 కంపెనీలుదాదాపు రెండు వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. 10 వతరగతి, ఇంటర్, డిగ్రీ, ఆపై ఉన్నత విద్యను అభ్యసించిన నిరుద్యోగ యువతీ యువకులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# టీడీపీలోకి ఆగళి మండల వైసీపీ నేతలు, కార్యకర్తలు

**- కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, తిప్పేస్వామి**



మడకశిర, (చైతన్యరథం): ఆగళి మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వదిలిపెట్టి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆగళి మండల ఎంపీపీ రేణుక కామరాజు, వైఎస్ ఎంపీపీ హేమంత్, ఎంపీటీసీలు నాగరాజు, సురేష్ గోవిందప్పతో పాటు 200 కుటుంబాలు మడకశిర నియోజకవర్గ వైసీపీ నేతలకు బిగ్ షాక్ ఇచ్చారు. వైసీపీ నుండి టీడీపీ తీర్థం పుచ్చుకున్న వారికి మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి టీడీపీ కండువాలు కప్పి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఇచ్చే గౌరవం, మర్యాద, ప్రాధాన్యతను చూసి టీడీపీలోకి వచ్చామని వైసీపీ నేతలు, కార్యకర్తలు చెప్పారు. వైసీపీలో ఉండగా తమను కనీసం లెక్క చేసిన పరిస్థితులు లేవని, గత ఐదేళ్లు అవమానాలు భరిస్తూ కాలం వెళ్లదీయాల్సి వచ్చిందని వాపోయారు. ఈ సందర్భంగా ఎంఎస్ రాజు, తిప్పేస్వామి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పునాది అని, కార్యకర్తల పార్టీ అని తెలిపారు. పార్టీ అభ్యున్నతికి, బలోపేతానికి కృషి చేయాలని కోరారు. పార్టీని అభిమానించే ప్రతి కార్యకర్త, నాయకుడికి పార్టీ సముచిత స్థానం, మర్యాద, గౌరవం, ప్రాధాన్యతనిచ్చి అండగా నిలుస్తుందని వివరించారు. తెలుగుదేశంపార్టీలోకి వచ్చిన వైసీపీ కార్యకర్తలు తమను పార్టీలోకి ఆహ్వానించినందుకు ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కన్వీనర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, అగళి జెడ్పీటీసీ ఉమేష్, గురుమూర్తిస్వామి, మండల కన్వీనర్ కుమారస్వామి, లక్ష్మీ నారాయణ, మద్దనకుంటప్ప, గణేష్, మాజీ సింగిల్‌విండో సభ్యులు శ్రీనివాస్, మాజీ ఎంపీఎంసీ నరసింహప్ప బసవరాజు, సర్పంచ్ నరసింహమూర్తి, క్లస్టర్ ఇంచార్జి శివకుమార్, నాగరాజు, నరేష్ కన్నా, ప్రధానకార్యదర్శి రంగేగౌడ్, కెవన్ పల్లి సురేష్, శివప్ప, షాకత్, మంజు చరణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే స్వర్ణాంధ్ర సాధ్యం

**- చెన్నకేశవుడి ఆశీస్సులతో ఏపీకి మంచి రోజులు**

**- స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె**



బుక్కపట్నం, (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోనే స్వర్ణాంధ్ర సాధ్యమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలం చంద్రాయణపల్లి కొండపై వెలసిన చెన్నకేశవ స్వామి తడక మహోత్సవానికి శనివారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. స్వామి వారికి మొక్కు తీర్చుకున్నారు. అంతకు ముందు ఆలయ పూజారులు మాజీ మంత్రి, ఎమ్మెల్యేకి ఉరుములు కొడుతూ స్వాగతం పలికారు. ఆలయ అర్చకులకు ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి చేతుల మీదుగా నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, చెన్నకేశవ స్వామి ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లో ప్రగతి వెలుగులు నింపాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లిరెడ్డి, టీడీపీ నాయకులు గంగాధర్ , కేశవ ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కోలో అపరిశుభ్రతపై భూమా అసహనం

**- చైతన్యవంతులు కావాలని పిలుపు**

**- తడిపొడి చెత్త బుట్టల పంపిణీ**



ఆళ్లగడ్డ, (చైతన్యరథం): ముందుగా స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో పాల్గొని టిడ్కో గృహాల్లో నివసిస్తున్న వారందరికీ తడి చెత్త పొడి చెత్త బయటపడేయకుండా ఉండాలని దానికి సంబంధించిన బుట్టలను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రజలకు పంపిణీ చేశారు. గతంలో టీడీపీ హయాంలో దోమలపై దండయాత్ర పెట్టినప్పుడు వైసీపీ నాయకులు నవ్వారు కానీ ప్రజలు ఎంత ఇబ్బందులు పడుతున్నారో తెలుసుకోలేకపోయారని, దోమలవలన ఎంతోమంది కొత్త రోగాలకు గురయ్యారని విచారం వ్యక్తం చేశారు. అలా కాకూడదనే ఉద్దేశంతోనే చంద్రబాబు నివారణ పథకం అమలు చేశారన్నారు. మళ్లీ అటువంటి ఇబ్బందులు రాకుండా ప్రజలందరూ తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేసి ప్రజల కోసం ఎప్పటికప్పుడు ఆరోగ్య శాఖ అధికారుల ద్వారా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ప్రజలెవరు అనారోగ్యానికి గురికాకుండా చూసుకోవాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నామన్నారు. ప్రజలకు ఎప్పటికప్పుడు అధికారులు వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహనా కల్పిస్తున్నారన్నారు.

వైసీపీ నాయకులకు టీడీపీ నాయకులపై బురద జల్లడమే పనిగా రాజకీయం చేస్తున్నారన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అధికారులతో కలిసి స్వచ్ఛ ఆళ్లగడ్డ సాధించడానికి కృషి చేస్తున్నామన్నారు. 1392 టిడ్కో గృహాల్లో చాలా మంది ఇళ్ళు లేక అద్దెకు ఉన్నవాళ్ళేనన్నారు. లబ్ధి పొందిన వారేమో ఎక్కడో ఉండి అసలైన పేదవారికి అద్దెకు ఇచ్చి హాయిగా ఉన్నారన్నారు. ఎవరైతే వైసీపీ ప్రభుత్వంలో ఎక్కడెక్కడ వారు ఇల్లు తీసుకున్నారో అందులో పెట్రోల్ బంక్ ఓనర్ కూడా నిరుపేద కింద ఇల్లు తీసుకున్నాడో వారందరి లిస్టులు త్వరలో తనకు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా దాదాపు వందమంది తమ సమస్యలను ఎమ్మెల్యే ఎదుట వెళ్లబోసుకున్నారు. అందులో ముఖ్యంగా పెన్షన్, ఇల్లు ఆరోగ్యం, కరెంట్, సంబంధించి సమస్యలు ఉన్నాయి. వెంటనే సమస్యలతో కూడిన వినతులను సంబంధిత అధికారులకు ఇచ్చి పరిష్కరించే విధంగా చూడాలని ఆదేశించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు టిడ్కో గృహాల చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టిస్తానని, తాగునీటి సమస్య లేకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు.

# హార్టీకల్చర్ హబ్‌గా అనంత

**అన్నదాతలపై చంద్రబాబుకు అభిమానమెక్కువ**




అనంతపురం, (చైతన్యరథం): జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో ఘనంగా ఆకాశవాణి రైతు దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌తోపాటు కలెక్టర్ వినోద్ కుమార్, జడ్పీ ఛైర్మన్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ముందుగా తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఎద్దులబండ్లపై జడ్పీ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తోందన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు.గతంలో అనేక మార్కెట్ యార్డులు, డ్రిప్ పథకాలను తీసుకొచ్చారని గుర్తుచేశారు. పండ్లతోటల సాగుకు భారీగా ప్రోత్సాహకాలు అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో డ్రిప్పు, స్ప్రింక్లర్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కూటమి రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్లు సబ్సిడీపై అందిస్తోందన్నారు. జిల్లా రైతాంగానికి తెలుగుదేశం ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.



# మన ఊరిని మనమే బాగు చేసుకుందాం

**- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పిలుపు**

దర్శి, (చైతన్యరథం): పట్టణం, కురిచేడు రోడ్డులోని ఎన్టీఆర్ పార్క్‌లో దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ముందుగా అందరిచేత ప్రతిజ్ఞ చేయించి ప్రారంభించారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మితో పాటు టీడీపీ యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, డీఎస్పీ లక్ష్మీ నారాయణ, సీఐ రామారావు, ఎస్సై మురళి, దర్శి ఎమ్మార్వో శ్రవణ్ కుమార్, దర్శి ఎంపీడీవో కృష్ణమూర్తి దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, తాళ్లూరు మండల ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు, దర్శి మున్సిపల్ కమిషనర్ మహేష్, ఈఓఆర్డీ ఆవుల సుధాకర్, ఎంఈఓలు కె రఘురామయ్య, ఎం రమాదేవి టీడీపీ, జనసేన, బీజేపీ సీనియర్ నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ.. సాంకేతికంగా నేను ఓడినప్పటికీ ప్రజల హృదయాలను గెలిచాను. దర్శి ప్రజల రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత నాపై ఉంది. లక్ష మంది నాకు ఓట్లు వేసి నా గెలుపుకు ఎదురొడ్డి పోరాడారు. కుల మతాలకతీతంగా నన్ను ఒక సోదరిగా ఆదరించారు. అందుకే నేను దర్శి ప్రాంత అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నాను. నేను నాన్ లోకల్ అన్నారు లోకల్ అని చెప్పుకున్న నాయకుడు కనిపించకుండా మోహం చాటేసి తిరుగుతున్నాడు. అసెంబ్లీకి వెళ్లడు. ప్రజాసమస్యల గురించి మాట్లాడడు. దర్శి అభివృద్ధి అసలే పట్టించుకోడు. విమర్శలు మాత్రమే చేస్తాడు. కులాలు, మతాల పేరుతో రెచ్చగొట్టే ఆ పార్టీ నాయకులను ప్రజలు చీకొడుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం అనే ప్రధాన అంశాన్ని కూటమి ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంది. అటు ప్రభుత్వ వైద్యశాలలో వైద్య సేవలు మెరుగుకు కృషి చేస్తున్నాను. ఇక ఉపాధి అవకాశాలు పెంచేందుకు మెగా జాబ్ మేళా కూడా నిర్వహించాం. తద్వారా అనేక మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించగలిగాం. స్వచ్ఛ మిషన్‌లో భాగంగా మన పార్కును మనమే అభివృద్ధి చేసుకుందామని ఓ మంచి కార్యక్రమాన్ని మన ప్రభుత్వంలో ప్రజల భాగస్వామ్యంతో చేపట్టగలిగాము. అదేవిధంగా శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి ముందడుగు వేస్తున్నానని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని దొనకొండ, ముడ్డమూరు, కురిచేడు టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు నాగలపాటి శివకోటేశ్వర రావు, కూరపాటి శ్రీను, పిడతల నేమిలయ్య, బీజేపీ నాయకులు తిండి నారాయణ రెడ్డి, మండపాకుల శ్రీనివాస రావు దర్శి టౌన్ టీడీపీ అధ్యక్షులు వాసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంపై పాశ్చాత్య దేశాల ద్వంద్వ ప్రమాణాలు

**- రెండు నాలుకల ధోరణిని ఎండగట్టిన విదేశాంగ మంత్రి జై శంకర్**



ప్రజాస్వామ్యంపై పాశ్చాత్యదేశాలు అనుసరిస్తున్న రెండు నాల్కల ధోరణిని కేంద్ర విదేశాంగ శాఖమంత్రి జై శంకర్ ఖండించారు. జర్మనీలోని మ్యూనిక్‌లో భద్రతా సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పాశ్చాత్య దేశాలకు చెందిన ప్రజాస్వామ్య విధానాలను మాత్రమే ఆ దేశాలు అనుసరిస్తున్నాయని...అదే సమయంలో ప్రజాస్వామ్య విరుద్ధమైన భావాలను వర్ధమాన దేశాలపై ఎగదోస్తున్నాయని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో భారత్ అనుసరిస్తున్న విధానం ప్రపంచంలోని పలుదేశాలకు అనుసరించేందుకు వీలుగా ఉందన్నారు. వర్ధమాన దేశాల్లో విజయవంతమైన నమూనాలను అనుసరించేందుకు పాశ్చాత్యదేశాలు కిందకు దిగి రావాలన్నారు. ఇప్పటికీ తమదే సరైన ప్రజాస్వామ్యమనీ.. ఇతర దేశాలది తక్కువనీ పాశ్యాత్య దేశాలు భావిస్తున్నాయన్నారు.

**అనేక సవాళ్లను అధిగమించి..**

ఎన్ని సవాళ్లు ఎదురైనా ప్రజాస్వామ్య వ్యవస్థగా భారత్ మనుగడ సాగిస్తోందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు భారత్ నిలువుటద్దమన్నారు. పాశ్చాత్య ప్రజాస్వామ్య వ్యవస్థలు ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో ప్రజాస్వామ్య విజయాలను గుర్తించి వాటిని తమ దేశ వ్యవస్థల్లో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మంచీచెడులపై విశ్లేషణకు దిగుతున్న కొందరు స్వయం ప్రకటిత మేధావులతోనే అసలు సమస్య అని ఆయన అసహనం వ్యక్తంచేశారు. వీరు ఏ ఎన్నికల్లోనూ పోటీచేయరు, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎలాంటి కృషి చేయరు, అయినా సలహాలిస్తుంటారు అని మంత్రి వారి వైఖరిని దుయ్యబట్టారు. సమాజంలో అణచివేతకు గురైన వారికి న్యాయం చేయడంలో పాశ్చాత్యులు ఎలాంటి విధానాలు అనుసరించారని ప్రశ్నించారు. అదే భారత్‌కు వచ్చేసరికి విమర్శలు చేయడం ద్వంద్వ నీతికి నిదర్శనమన్నారు.

భారత్లో ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎలాంటి ప్రమాదంలేదన్నారు. ఎలాంటి వివక్ష లేకుండా 80కోట్ల మందికి రేషన్ అందుతున్న వైనాన్ని ఉదహరించారు. భారత ప్రజాస్వామ్యం దాని లక్ష్యాలను సాధిస్తోందన్నారు. భారత రాజకీయాలను ఆశావహ దృక్పథంతో చూస్తున్నానన్నారు. గత ఏడాది జరిగిన భారత సార్వత్రిక ఎన్నికల్లో 70 కోట్లమంది స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవడం భారత ప్రజాస్వామ్య విజయమన్నారు.

**రష్యా నుంచి చమురు దిగుమతులపై..**

రష్యాపై ఆంక్షలున్నా భారత్ అక్కడి నుంచి చమురు కొనుగోలు చేయడాన్ని మంత్రి జైశంకర్ ప్రస్తావించారు. ఈ విధానంతో అంతర్జాతీయంగా చమురు ధరలు పెరగకుండా చూశామన్నారు. ఈ కార్యక్రమంలో నార్వే ప్రధాని జొనాస్ గర్ స్టోర్, యూఎస్ సెనెటర్ ఎలిసా స్లాట్కి, వార్సా మేయర్ రమఫల్ ట్రజస్కోవ్.. తదితరులు పాల్గొన్నారు.

# ఈ పాప మృత్యుంజయురాలు

**- వదిలించుకోవాలని పసిబిడ్డ గొంతు కోసిన తల్లి**

**- తిరిగి ప్రాణం పోసిన వైద్యులు**



ప్రస్తుత సమాజంలో అన్ని రంగాల్లో మహిళలు దూసుకెళ్తున్నప్పటికీ వారి ఉనికే నచ్చని కుటుంబాలు ఉంటున్నాయి. ఆడ పుట్టుక పుట్టిన ఓ తల్లే తనకు పుట్టిన కుమార్తెను కాదనుకుని వదిలించుకోవాలనుకుంది. కడుపు తీపికి అర్థమే తెలియదన్నట్టు తన తల్లితో కలిసి అమానుషానికి ఒడిగట్టింది. ఇంకా కళ్లు కూడా తెరవని పసిబిడ్డ గొంతు కోసి, చెత్త బుట్టలో పడేసింది. కానీ నేను సాధించేది ఇంకా ఉందన్నట్టుగా.. ఆ పసిమొగ్గ తిరిగి విచ్చుకుంది. ఈ హృదయ విదారక ఘటన మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో టుచేసుకుంది.

భోపాల్‌లోని కమలానెహ్రూ ఆస్పత్రి వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నెల రోజుల క్రితం ఓ మహిళ తన తల్లితో కలిసి అప్పుడే పుట్టిన తన పసిపాప గొంతు కోసింది. అనంతరం స్పృహతప్పి పడిపోయిన చిన్నారి చనిపోయిందనుకొని.. చెత్తకుండీలో పడేశారు. చిన్నారి రోదనలు విన్న స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఆ పాపను భోపాల్‌లోని కమలానెహ్రూ ఆస్పత్రికి తరలించారు. నెల రోజుల పాటు కొందరు వైద్యులు చిన్నారికి పలు శస్త్రచికిత్సలు చేసి.. తిరిగి ప్రాణం పోశారు. పాప గొంతు కోసినా కీలకమైన ధమనులు, సిరలు తెగనందువల్లే చిన్నారి తిరిగి ప్రపంచాన్ని చూడగలిగిందని.. ఇన్ని శస్త్రచికిత్సలు తట్టుకొని ఆ పసిపాప బతకడం అద్భుతమని వైద్యులు పేర్కొన్నారు. ఆమెను ముద్దుగా పిహు అని పిలుచుకుంటున్నట్లు తెలిపారు. మృత్యువును జయించిన చిన్నారిని బాలల సంక్షేమ కమిటీ అనుమతితో రాజ్‌గఢ్‌లోని సంక్షేమకేంద్రానికి తరలించినట్లు ఆస్పత్రి హెచ్‌వోడీ డాక్టర్ ధీరేంద్ర శ్రీవాత్సవ్ వెల్లడించారు. చిన్నారిని వైద్యులకు అప్పగించిన అనంతరం కేసు నమోదు చేసి.. ఘటనపై దర్యాప్తు ప్రారంభించామని పోలీసులు తెలిపారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా ఈ దారుణానికి ఒడిగట్టిన చిన్నారి తల్లి, అమ్మమ్మను అరెస్ట్ చేశామని అన్నారు.

# మహా కుంభమేళా గడువు పొడిగించండి

**- యూపీ ప్రభుత్వానికి అఖిలేష్ యాదవ్ సూచన**



ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతోన్న మహాకుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. ఇప్పటికే 50 కోట్లమందికి పైగా గంగానదిలో పుణ్యస్నానమాచరించినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. ఇంకో పదకొండు రోజుల్లో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ముగియనుండగా.. భక్తుల తాకిడిలో మాత్రం ఏ మార్పు లేదు. ఇందులో పాల్గొనేందుకు వస్తున్న వారితో రోడ్లు కిక్కిరిసిపోతున్నాయి. రైళ్లు కిటకిటలాడుతున్నాయి. ఇటీవల రికార్డు స్థాయిలో 350 కి.మీ. మేర వాహనాలు బారులు తీరిన విషయం తెలిసిందే. జనాలు భారీగా రావడంతో ప్రయాగ్‌రాజ్ సంగమ్ రైల్వేస్టేషను మూసివేయాల్సిన పరిస్థితి ఎదురైంది. ఈ నేపథ్యంలో సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వానికి ఓ విజ్ఞప్తి చేశారు. గతంలో కుంభమేళాను 75 రోజులు నిర్వహించిన సందర్భాలున్నాయి. కానీ ఇప్పుడు ఆ గడువు తక్కువగా ఉంది. ప్రస్తుతం ప్రతి ఒక్కరు మహాకుంభమేళాకు వెళ్లాలని అనుకుంటున్నారు. కానీ వెళ్లలేకపోతున్నారు. ప్రభుత్వం ఈ గడువు పెంచాలని అఖిలేష్ యాదవ్ సూచించారు. ఈ మహా కుంభమేళా జనవరి 13న మొదలు కాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. మొత్తం 40 నుంచి 45 కోట్ల మంది రావచ్చని తొలుత అంచనా వేశారు. కానీ, అంచనాలకు మించి భక్తులు వస్తున్నారు. ప్రపంచం నలుమూలల నుంచి నిత్యం సరాసరి కోటిన్నర మంది వస్తుండటం గమనార్హం. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్రాజ్కు వచ్చినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది. భక్తుల సంఖ్య 50 కోట్లు దాటడంపై స్పందించిన యూపీ ప్రభుత్వం.. భారత్, చైనా మినహా అన్ని దేశాల జనాభాను ఈ సంఖ్య దాటేసిందని పేర్కొంది. ఇక్కడ స్నానాలు చేసిన వారి సంఖ్య అమెరికా, రష్యా, ఇండోనేసియా, బ్రెజిల్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ దేశాల జనాభా కంటే ఎక్కువని తెలిపింది.

# బీరు క్యాన్లపై మహాత్ముడి బొమ్మ

**రష్యా కంపెనీ నిర్వాకం - మండిపడుతున్న నెటిజన్లు**

రష్యాకు చెందిన ఓ బ్రూవరీ సంస్థ బీరు క్యాన్లపై జాతిపిత మహాత్మా గాంధీ చిత్రాన్ని ముద్రించడం వివాదాస్పదంగా మారింది. ఈ చిత్రాలు నెట్టింట వైరల్‌గా మారడంతో నెటిజన్లు భగ్గుమంటున్నారు. రష్యాకు చెందిన రివోర్ట్ సంస్థ మహాత్ముడి చిత్రంతో పాటు, 'మహాత్మా జి' అనే పేరును కూడా ముద్రించి బీర్ క్యాన్లను విక్రయిస్తోంది. తాజాగా ఈ వ్యవహారం ఒడిశా మాజీ సీఎం నందిని సత్పతి మనవడు సుపర్ణో సత్పతి దృష్టికి రావడంతో సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. ఈ విషయంలో ప్రధాని మోదీ వెంటనే జోక్యం చేసుకోవాలని, రష్యా అధ్యక్షుడితో మాట్లాడాలని కోరారు. ఎక్స్‌లో ఆయన పోస్ట్ వైరల్ గా మారడంతో నెటిజన్లు సదరు కంపెనీపై మండిపడుతున్నారు. మహాత్ముడికి ఆల్కహాల్‌తో సంబంధం ఏంటని ప్రశ్నిస్తున్నారు. వెంటనే ఆ చిత్రాలను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. కోట్లాది మంది భారతీయుల మనోభావాలను దెబ్బతీయడం ఏమాత్రం తగదని విమర్శిస్తున్నారు. 2019లోనూ ఇజ్రాయెల్‌కు చెందిన ఓ లిక్కర్ కంపెనీ ఇలాగే చేసింది. చీవాట్లు తిన్నాక క్షమాపణలు చెప్పింది.

# ఢిల్లీలో ఆప్‌కు మరో దెబ్బ

**బీజేపీ గూటికి ముగ్గురు కౌన్సిలర్లు**



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలయిన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి మరో దెబ్బ తగిలింది. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆప్‌కు చెందిన ముగ్గురు కౌన్సిలర్లు బీజేపీలో చేరారు. ఢిల్లీ బీజేపీ చీఫ్ వీరేంద్ర సచ్‌దేవ్ సమక్షంలో ఆప్ కౌన్సిలర్లు అనిత బసోయ (ఆండ్రూస్ గంజ్), నిఖిల్ చాప్రాన (హరి నగర్), ధర్మవీర్ (ఆర్కే పురం) ఆ పార్టీలో చేరారు. అనంతరం సచ్‌దేవ మీడియాతో మాట్లాడుతూ, కేంద్రం, అసెంబ్లీ, మున్సిపల్ స్థాయిల్లో ట్రిపుల్ ఇంజన్ ప్రభుత్వం ఢిల్లీలో ఏర్పడనుందని చెప్పారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో మెజారిటీ కోల్పోయిన ఆప్ కు మేయర్ పదవి కూడా దూరమైనట్లే. మేయర్ ఎన్నికలు 2024 నవంబర్‌లో జరుగగా, మూడు ఓట్ల ఆధిక్యంతో ఆప్ గెలిచింది. ఎంసీడీ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో కౌన్సిలర్లతో పాటు, ఏడుగురు లోక్‌సభ ఎంపీలు (వీరంతా బీజేపీకి చెందినవారు), ముగ్గురు రాజ్యసభ ఎంపీలు (వీరంతా ఆప్‌కు చెందిన వారు), 14 మంది నామినేటెడ్ ఎమ్మెల్యేలకు ఓటింగ్ హక్కు ఉంటుంది. తాజాగా ముగ్గురు ఆప్ కౌన్సిలర్లు బీజేపీలో చేరడంతో ఆప్ సంఖ్యాబలాన్ని బీజేపీ అధిగమించింది. 2022 ఎంసీడీ ఎన్నికల్లో ఆప్ 134 వార్డులు, బీజేపీ 104, కాంగ్రెస్ 9, ఇండిపెండెంట్లు 3 వార్డులు గెలుచుకున్నారు.

# 'శీష్‌మహల్'పై విచారణకు కేంద్రం ఆదేశాలు



ఢిల్లీ: ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ హయాంలో చేపట్టిన శీష్ మహల్ (సీఎం అధికారిక నివాసం) పునరుద్ధరణలో భారీ అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై విచారణకు కేంద్రప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీనిపై కేంద్ర ప్రజాపనుల విభాగం (సీపీడబ్ల్యూపీడీ) వాస్తవ నివేదికను సమర్పించిన నేపథ్యంలో ఈ నెల 13న ఈ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. దాదాపు 8 ఎకరాల విస్తీర్ణంలోని ఈ భవనం పునరుద్ధరణకు ఆప్ ప్రభుత్వం భవన నిబంధనలను ఉల్లంఘించిందనే ఆరోపణలపై విచారించి సమగ్ర నివేదిక తయారుచేయాలని కేంద్రం సీపీడబ్ల్యూడీని ఆదేశించింది.

అధికారిక నివాసానికి పొరుగునున్న నాలుగు ప్రభుత్వ ఆస్తులను చట్టవిరుద్ధంగా విలీనం చేసి విలాసవంతమైన శీష్ మహల్‌ను విస్తరించారని ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా గత సోమవారం ఆరోపించారు. ఆ ఆస్తుల విలీనాన్ని రద్దు చేయాలని కోరుతూ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు లేఖ రాశారు. దేశ రాజధానిలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాక నూతన ముఖ్యమంత్రి శీషమహల్‌లో ఉండబోరని స్పష్టం చేశారు. ఢిల్లీలోని 6 ఫ్లాగ్ స్టాఫ్ రోడ్లో ఉన్న ప్రభుత్వ బంగ్లాను అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా ఉన్న సమయంలో అధికారిక నివాసంగా వినియోగించారు. ఈ బంగ్లాను 'శీష్ మహల్ (అద్దాల మేడ)'గా బీజేపీ అభివర్ణిస్తోంది. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ఆయన 7-స్టార్ రిసార్ట్‌గా మార్చుకున్నారని విమర్శించింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ ఆప్ మోసాలకు ఆ మహల్ ఓ ఉదాహరణ అంటూ బీజేపీ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది. నాలుగు కోట్ల మందికి ఇళ్లు కట్టించామని, కానీ.. తానేమీ అద్దాల మేడ కట్టుకోలేదని ప్రధాని మోదీ దుయ్యబట్టిన సంగతి తెలిసిందే. ఆప్ ప్రభుత్వంపై వచ్చిన ఈ అవినీతి ఆరోపణలు అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీని దెబ్బతీశాయి. బీజేపీకి విజయాన్ని కట్టబెట్టాయి. అందుకే విమర్శలకు తావులేకుండా ఆ బంగ్లాకు దూరంగా ఉండాలని బీజేపీ యోచిస్తున్నట్లు సమాచారం.

## భూవాతావరణంలో కొంచెం కష్టమే!



అనుకోని పరిస్థితుల్లో అంతరిక్ష కేంద్రంలో ఉండిపోవాల్సి వచ్చిన ఇద్దరు నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ తిరుగు ప్రయాణం దాదాపు ఖరారైంది. ఎనిమిది నెలల ఎదురుచూపుల తర్వాత.. మార్చి 19న వారు భూమి మీదకు బయల్దేరనున్నారు. జీరో గ్రావిటీ నుంచి గురుత్వాకర్షణ కలిగిన వాతావరణంలోకి రానున్న వారికి సమస్యలు తప్పవట. పెన్సిల్ లేపినా వర్కౌట్ చేసినట్టే ఉంటుందట. ఈ విషయాన్ని విల్మోర్ మీడియాకు వెల్లడించారు.

"గ్రావిటీలో చాలా ఇబ్బందిగా అనిపిస్తుంది. భూమిపై పరిస్థితులకు సర్దుకుపోయే క్రమంలో అసౌకర్యంగా ఉంటుంది. శరీరమంతా భారమైన భావన కలుగుతుంది. పెన్సిల్ ఎత్తినా వర్కౌట్‌తో సమానమవుతుంది" అని విల్మోర్ వ్యాఖ్యానించారు. స్పేస్‌లో తెలియాడుతూ ఉండే వ్యోమగాములు... భూమిమీదకు వచ్చిన 24 గంటల్లో ఆ ప్రత్యేక అనుభూతికి దూరమవుతూ ఉంటారు. ఇదేగాకుండా అంతరిక్షంలో ఎక్కువ కాలం ఉండటం కూడా వారి ఆరోగ్య పరిస్థితిపై ప్రభావం చూపుతుంది. ఒక వ్యోమగామి అంతరిక్షంలోకి ప్రవేశించిన వెంటనే శరీరం స్పేస్ ఎనీమియాకు గురవడం మొదలవుతుందని నాసా నివేదిక చెబుతోంది. ఎర్రరక్తకణాలను నాశనం చేయడం ద్వారా మైక్రోగ్రావిటీ పరిస్థితుల్లో శరీరం ఆక్సిజన్ అవసరాలను తగ్గించుకుంటుంది. శరీరంలో సమతుల్యతను కాపాడే క్రమంలో వాటి సంఖ్య తగ్గిపోతూ ఉంటుంది. దాంతో అలసట, నిస్సత్తువ, శారీరక, మానసిక పనితీరు దెబ్బతినడం వంటి లక్షణాలు కనిపించొచ్చు. అలాగే గుండె పనితీరు దెబ్బతినే అవకాశమూ ఉంది. ఎముకల సాంద్రత తగ్గిపోతుంది.

బోయింగ్ క్రూ ఫ్లైట్ టెస్ట్‌లో భాగంగా నాసా గత జూన్‌లో ప్రయోగాత్మక పరీక్ష చేపట్టింది. అయితే వారంలోగా వ్యోమగాములు భూమిపైకి తిరిగి రావాల్సిఉంది. కానీ, ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ యాత్రలో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. వాహక నౌక థ్రస్టర్లలో లోపాలు తలెత్తటంతో పాటు హీలియం లీకేజీ సమస్యగా పరిణమించింది. దీంతో అందులో ప్రయాణించడం సురక్షితం కాదని నాసా తేల్చింది. దాంతో ఎనిమిది నెలలుగా వారు అంతరిక్ష కేంద్రంలోనే ఉండిపోయారు. స్పేస్‌ఎక్స్‌కు చెందిన డ్రాగన్ వ్యోమనౌకలో వారు తిరిగి భూమి మీదకు బయల్దేరనున్నారు.

### యూఎస్ మిలటరీలో

## ట్రాన్స్‌జెండర్ల నియామకాలపై నిషేధం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరిపాలనకు సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇప్పటికే.. మహిళల క్రీడా పోటీల్లో ట్రాన్స్‌జెండర్లు పాల్గొనడాన్ని నిషేధించిన సంగతి తెలిసిందే. తాజాగా ఆ దేశ మిలిటరీ విభాగంలో ట్రాన్స్‌జెండర్‌ల నియామ కాన్ని నిషేధించారు. ఈమేరకు అమెరికా సైన్యం ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేసింది. 'ట్రాన్స్ జెండర్లు సైన్యంలో చేరడాన్ని అమెరికా మిలిటరీ విభాగం నిషేదిస్తుంది. అదేవిధంగా సర్వీసులో ఉండగా లింగమార్పిడి విధానాలకు అనుమతించబోం. ఇది తక్షణమే అమల్లోకి వస్తుంది. అమెరికాకు సేవ చేయాలనుకునే జెండర్ డిస్ఫోరియా వ్యక్తులను మేం గౌరవిస్తాం. తమను తాము ట్రాన్స్‌జెండర్‌గా భావించే వారి నియామకాలను ఆపేస్తున్నాం. ఇప్పటికే సర్వీసులో ఉన్నవారు లింగమార్పిడి చేయించుకోవడానికి సంబంధించిన వైద్య ప్రక్రియలను నిలిపివేస్తున్నాం' అని రాసుకొచ్చారు.

ట్రంప్ మొదటిసారి అధికారంలోకి వచ్చిన సమయంలో కూడా ట్రాన్స్‌జెండర్లు సాయుధ దళాల్లో చేరకుండా ఉత్తర్వులు జారీ చేశారు. అయితే అప్పటికే మిలిటరీలో పనిచేస్తున్న వారిని కొనసాగించారు. ఇక, ప్రమాణస్వీకారానికి ముందు నిర్వహించిన ర్యాలీలో మహిళల క్రీడల్లో ట్రాన్స్‌జెండర్లు పాల్గొనకుండా నిలువరిస్తానని ట్రంప్ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఆ దిశగా ఇటీవల కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేశారు. తాజాగా ఆర్మీలో ట్రాన్స్‌జెండర్ల నియామకాన్ని తొలగించారు.

## మరో ముగ్గురు బందీల విడుదల

గాజా కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా మరో ముగ్గురు బందీలను విడుదల చేసి శనివారం హమాస్ రెడ్‌క్రాస్‌కు అప్పగించింది. సాగుయ్ డెకెల్ చెన్ (36), అలెగ్జాండర్ ట్రుఫనోవ్ (29), యెర్ హార్న్ (46)లను విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. కాల్పుల విరమణను ఇజ్రాయెల్ ఉల్లంఘిస్తుందని ఆరోపిస్తూ.. బందీల విడుదలను ఆలస్యం చేస్తున్నట్లు ఇటీవల హమాస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సహా ఇజ్రాయెల్ తీవ్రంగా పరిగణించింది. ఈ వారాంతంలో తమ బందీలను విడుదల చేయకపోతే.. తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఈ బెదిరింపులకు తలొగ్గిన మిలిటెంట్ సంస్థ బందీల విడుదలకు అంగీకరించింది. ఇక, దీనికి ప్రతిగా ఇజ్రాయెల్ 369మంది పాలస్తీనియన్లను విడుదల చేసింది. ఖతర్, ఈజిప్టు మధ్యవర్తిత్వంతో గత నెల ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. ఇందులో భాగంగా.. హమాస్ తమ చెరలోని 94మంది బందీల్లో 33మంది బందీలను విడుదల చేయనుంది. ప్రతిగా దాదాపు 1700 మందికి పైగా పాలస్తీనీయులకు తమ జైళ్ల నుంచి ఇజ్రాయెల్ విముక్తి కల్పించనుంది. ఈ ఒప్పందంలో భాగంగా ఇప్పటివరకు పలు దఫాలుగా 21మంది బందీలను మిలిటెంట్ సంస్థ విడుదల చేయగా, 790 మంది పాలస్తీనా ఖైదీలకు టెల్‌అవీవ్ విముక్తి కల్పించింది.

# ఎడా పెడా.. ఏరివేత!

### 'డిజీస్ డిటెక్టివ్స్'పై ట్రంప్ వేటు



ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులు, ప్రభుత్వశాఖల్లో వృథా ఖర్చులు తగ్గించడమే లక్ష్యంగా పనిచేస్తోన్న డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం ఉద్యోగాల్లో భారీగా కోతలు పెడుతోంది. తాజాగా డిసీజ్ డిటెక్టివ్స్‌పై వేటు వేసినట్టు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అంటువ్యాధుల (మహమ్మారి) నియంత్రణ, నిర్మూలన కార్యక్రమాల కోసం పనిచేసే వారినే 'డిసీజ్ డిటెక్టివ్స్'గా పిలుస్తారు. బర్డ్ ఫ్లూ కేసులు పెరుగుతోన్న తరుణంలో వారిని తొలగించడంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది.

ప్రొబేషన్‌లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులందరినీ సాగనంపాలని డొనాల్డ్ ట్రంప్ సర్కారు గురువారం ఆదేశించిన సంగతి తెలిసిందే. దీంతో ఏడాదికాలంగా ప్రొబేషన్‌లో ఉండి ఇంకా పర్మినెంట్ కాని లక్షలమంది ఉద్యోగులపై వేటుపడనుంది. నిరుడు మార్చినాటికి ఏడాదికన్నా తక్కువ కాలం ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్న ప్రొబేషనరీ ఉద్యోగుల సంఖ్య 2,20,000. విద్యా శాఖలో, వినియోగదారుల ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణ సంస్థలో ప్రొబేషనరీ ఉద్యోగులకు ఉద్వాసన ఈవారమే మొదలైంది. వృద్ధులకు క్యాన్సర్ చికిత్స, మాదకద్రవ్యాలకు బానిసలైన వారిని మామూలు పరిస్థితికి తీసుకురావడం వంటి కార్యక్రమాలలో నిమగ్నమైన పరిశోధక సిబ్బందినీ తీసేస్తున్నారు. ట్రంప్ రెండో దఫా పాలనలో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కీలకంగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయనకు ట్రంప్ మరిన్ని అధికారాలు కట్టబెట్టారు. ఆయన నిర్వహిస్తోన్న డోజ్ విభాగానికి ప్రత్యేక అధికారాలిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్‌పై అధ్యక్షుడు తాజాగా సంతకం చేశారు. ఇకపై ఫెడరల్ ఏజెన్సీలు డోజ్ సహకారం, సంప్రదింపుల తర్వాతే ఉద్యోగుల ఉద్వాసన, నియామకాలపై నిర్ణయం తీసుకోవాలని తాజా ఉత్తర్వుల్లో ట్రంప్ ఆదేశించారు. ప్రతి ఏజెన్సీ ఉద్యోగుల తగ్గింపునకు ప్రణాళికలు చేపట్టాలని, అవసరమైన మేరకు మాత్రమే నియామకాలు చేపట్టాలని అందులో పేర్కొన్నారు.

# సాయుధ దళాలను ఏర్పాటు తప్పదిక

### - ఆ సమయం వచ్చిందంటున్న జెలెన్ స్కీ



యూరోపియన్ యూనియన్‌కు సైనిక కూటమిని ఏర్పాటు చేసుకునే సమయం వచ్చిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ అన్నారు. రష్యాతో ఉక్రెయిన్ చేస్తున్న యుద్ధం తమ శక్తిని రుజువు చేస్తోందని పేర్కొన్నారు. ఈయూ సాయుధ దళాలను ఏర్పాటు చేసుకోవడానికి సమయం వచ్చిందని తాను బలంగా నమ్ముతున్నానని తెలిపారు. యుద్ధాన్ని ముగించడానికి రష్యా ముందుకు రావట్లేదన్నారు. ఇరుదేశాల మధ్య జరుగుతున్న పోరుకు ముగింపు పలికే ఆలోచన ఆ దేశానికి ఉన్నట్టు లేదని అసహనం వ్యక్తం చేశారు. అమెరికా సైనిక సాయం చేయకుండా తమ దేశం మనుగడ సాగించడం అసాధ్యమని.. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో అగ్రదేశం తమకు సైనిక సహాయాన్ని ఆపివేసినా ఆశ్చర్యపోనక్కరలేదని వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితుల్లో యూరోపియన్ యూనియన్ సొంత సైన్యాన్ని తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందని భావిస్తున్నట్టు పేర్కొన్నారు. సైనికులకు శిక్షణ విన్యాసాల సాకుతో రష్యా తన మిత్రదేశమైన బెలారస్‌కు తన సైన్యాన్ని పంపాలని యోచిస్తున్నట్టు ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ వర్గాలు తెలిపినట్లు జెలెన్ స్కీ పేర్కొన్నారు. పుతిన్ దానిని మరొక రష్యన్ ప్రావిన్సుగా భావిస్తున్నారని అన్నారు. ఈ చర్యలు నాటో దేశాల కూటమికి ప్రత్యక్ష ముప్పును కలిగించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

తాను అధికారంలోకి వచ్చిన వెంటనే రష్యా- ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేస్తానని డొనాల్డ్ ట్రంప్ పలుమార్లు పేర్కొన్న విషయం తెలిసిందే. అధికారంలోకి వచ్చిన తర్వాతా ఇరుదేశాల అధ్యక్షులతో మాట్లాడారు. పుతిన్ తనతో ఫోన్‌లో మాట్లాడారనీ.. యుద్ధంలో లక్షలమంది ప్రాణ నష్టాన్ని అరికట్టాలన్న అంగీకారానికి వచ్చారని తెలిపారు. ఉక్రెయిన్‌తో తక్షణమే చర్చలు మొదలు పెట్టేందుకు పుతిన్ ఒప్పుకొన్నారన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో ఫోన్లో మాట్లాడారు. కీవ్ నాటో సభ్యత్వం ప్రాక్టికల్‌గా సాధ్యం కాదని తేల్చి చెప్పారు.

# నా బిడ్డకు తండ్రి మస్క్!

### సంచలన విషయం బయటపెట్టిన రచయిత్రి క్లైయిర్

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు సంబంధించి రచయిత్రి ఆష్లీ సెయింట్ క్లైయిర్ సంచలన విషయం వెల్లడించారు. తన బిడ్డకు తండ్రి మస్క్ అంటూ సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టారు. "ఐదు నెలల క్రితం నేనో బిడ్డకు జన్మనిచ్చాను. నా చిన్నారికి ఎలాన్ మస్క్ తండ్రి. మా బిడ్డ గోప్యత, భద్రతను దృష్టిలో ఉంచుకొని ఇంతకుముందు నేను ఈ విషయాన్ని బహిర్గతం చేయలేదు. కానీ కొన్ని మీడియా సంస్థలు మాత్రం ఆ విషయాన్ని బయటపెట్టాలని ప్రయత్నించాయి. అందుకే నేనే వెల్లడిస్తున్నా. మా సంతానం సురక్షిత వాతావరణంలో జీవించాలని నేను కోరుకుంటున్నాను. మా గోప్యతకు ఎవరూ భంగం కలిగించొద్దని విజ్ఞప్తి చేస్తున్నాను" అని తన పోస్టులో కోరారు. అయితే దీనిపై ప్రస్తుతానికి మస్క్‌నుంచి ఎలాంటి స్పందన లేదు.



మస్క్‌కు 12మంది సంతానం. మొదటి భార్య జస్టిన్‌కు జన్మించిన తొలిబిడ్డ అనారోగ్య కారణాలతో 10 వారాలకే మృతి చెందింది. తర్వాత ఆ జంట ఐవీఎఫ్ పద్ధతిలో ఐదుగురు పిల్లలకు జన్మనిచ్చింది. 2008లో వారిద్దరూ విడిపోయారు. తర్వాత బ్రిటన్ నటి తాలులాహ్ రిలేను ఈ టెస్లా సీఈఓ వివాహమాడారు. అయితే వారికి సంతానం లేదు. అనంతరం కెనడియన్ గాయని గ్రిమ్స్‌తో సంబంధం నెరిపారు. వారికి ముగ్గురు పిల్లలు. తన ప్రతిష్టాత్మక సంస్థ బ్రెయిన్ టెక్నాలజీ స్టార్టప్ న్యూరాలింక్‌లో పనిచేస్తోన్న ఎగ్జిక్యూటివ్‌తోనూ మరో ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చినట్టు ఇటీవల మస్క్ వెల్లడించారు.

ఇదిలాఉంటే. మస్క్-జస్టిన్ దంపతులకు పుట్టిన జేవియర్ అలెగ్జాండర్ కొంతకాలం క్రితం అమ్మాయిగా మారారు. తన తండ్రితో కలిసి జీవించకపోవడంతోపాటు ఆకారం లేదా ఇతర ఏరూపంలోనూ ఆయనతో సంబంధం లేకుండా ఉండాలని కోరుకుంటున్నట్టు జేవియర్ వెల్లడించారు. జేవియర్ పేరును జెన్నా విల్సన్‌గా మార్చుకున్నారు. దీనిపై ఓ సందర్భంలో మస్క్ స్పందించారు. "జెన్నాకు కమ్యూనిస్టు భావాలు ఎక్కువ. డబ్బులున్న వాళ్లందరూ చెడ్డవాళ్లని భావిస్తుంది. ఆమె అలా మారడానికి తను చదువుకున్న స్కూలే కారణం. తిరిగి ఆమెతో సత్సంబంధాలు ఏర్పరచుకోవడానికి చాలాసార్లు ప్రయత్నించి విఫలమయ్యాను. కానీ ఆమె నాతో కాస్త సమయం కూడా గడపడానికి ఇష్టపడటం లేదు. జెన్నాతో విభేదాలు రావడం చాలా బాధాకరం. నా మొదటి కుమార్తె మరణం కంటే జెన్నాతో విభేదాలే నన్ను ఎక్కువ బాధించాయి" అని వ్యాఖ్యానించారు.

### ఎలాన్ మంచి తండ్రి కాదు: ఎర్రాల్

ఎలాన్ మస్క్ తండ్రి ఎర్రాల్ మస్క్ ఆయన ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌తో మాట్లాడుతూ... ఎలాన్ మస్క్ మంచి తండ్రి కాదన్నారు. "ఎలాన్ తొలి సంతానం ఎక్కువ సమయం నానీల సంరక్షణలోనే ఉండేవాడు. కొన్ని వారాలకే ఆ బాబు చనిపోయాడు. నా కుమారుడు ప్రపంచ కుబేరుడు. తన ఒక్కో బిడ్డను ఒక్కో నానీ చూసుకుంటుంది. పిల్లల కోసం మస్క్ పెద్దగా సమయం కేటాయించడు" అని వెల్లడించారు.




## మరో మూడు రోజుల్లో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి రంగం సిద్ధమైంది. మరో మూడు రోజుల్లో ఈ మెగా టోర్నీకి తెరలేవనుంది. డిఫెండింగ్ ఛాంపియన్ పాకిస్థాన్ ఈ టోర్నీకి హైబ్రిడ్ మోడల్‌లో ఆతిథ్యం ఇస్తుండగా.. భారత్ మ్యాచ్‌లు దుబాయ్ వేదికగా జరగనున్నాయి. ఫిబ్రవరి 19(బుధవారం) న్యూజిలాండ్‌తో జరిగే తొలి మ్యాచ్‌లో ఆతిథ్య పాకిస్థాన్ తలపడనుంది. మరుసటి రోజు బంగ్లాదేశ్‌తో భారత్ తమ తొలి మ్యాచ్ ఆడనుంది. ఫిబ్రవరి 23న దాయాదీ దేశాలు భారత్-పాక్ మధ్య హైఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది.

***8 ఏళ్ల తర్వాత..***

దాదాపు 8 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీని ఐసీసీ నిర్వహిస్తోంది. కరోనాతో పాటు ఐసీసీ మెగా టోర్నీల కారణంగా ఇన్నాళ్లు ఈ టోర్నీ నిర్వహించలేదు. 1998లో ఐసీసీ నాకౌట్ పేరిట ఈ టోర్నీని ప్రారంభించారు. క్రికెట్‌ను మరింత విస్తరించాలనే ఉద్దేశంతో ప్రతీ రెండేళ్లకు ఒకసారి ఈ టోర్నీ నిర్వహించాలని నిర్ణయించారు. 2002 నాటికి ఛాంపియన్స్ ట్రోఫీగా పేరు మార్చారు.2006 వరకు ప్రతీ రెండేళ్లు ఒకసారి ఈ టోర్నీ జరగ్గా.. టీ20 ప్రపంచకప్ రాకతో ఆ తర్వాత మూడు, నాలుగేళ్లకు ఒకసారి నిర్వహిస్తున్నారు. 2017లో ఇంగ్లండ్ వేదికగా జరిగిన ఎడిషన్‌లో పాకిస్థాన్ విజేతగా నిలిచింది. ఫైనల్లో భారత్ ఓడించి మరి టైటిల్ కైవసం చేసుకుంది.

***ఓడితే ఇంటికే..***

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో టాప్-8 టీమ్స్ పోటీపడుతాయి. ఈ టోర్నీలో ప్రతీ మ్యాచ్ కీలకమే. సెమీస్ చేరాలంటే ప్రతీ మ్యాచ్ గెలవాల్సిందే. ఒక్కటి ఓడినా.. సెమీస్ అవకాశాలు సంక్లిష్టంగా మారుతాయి. అందుకే దీన్ని నాకౌట్ టోర్నీగా భావిస్తారు. 8 జట్లు రెండు గ్రూప్‌లుగా విడిపోయి మూడేసి మ్యాచ్‌లు ఆడుతాయి. ప్రతీ గ్రూప్‌లో టాప్-2లో నిలిచిన జట్లు సెమీస్ చేరుతాయి. కాబట్టి నెట్ రన్‌రేట్ కూడా కీలకమే. ఘోర పరాజయం ఎదురైతే తర్వాతి మ్యాచ్‌ల్లో గెలిచినా ఫలితం ఉండదు. గ్రూప్-ఏ భారత్‌తో పాటు ఆతిథ్య పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ ఉండగా.. గ్రూప్-బీలో ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, ఇంగ్లండ్, అఫ్గానిస్థాన్‌లు ఉన్నాయి.

***ఫ్రీగా ఎలా చూడాలంటే..?***

ఐసీసీ టోర్నీలకు భారత్‌లో స్టార్ స్పోర్ట్స్ నెట్ వర్క్, డిస్నీ ప్లస్ హాట్ స్టార్ అధికారిక బ్రాడ్‌కాస్టర్‌గా వ్యవహరిస్తున్నాయి. స్టార్ స్పోర్ట్స్‌కు చెందిన 8 ఛానెల్స్‌లో ఈ మ్యాచ్‌లు ప్రత్యక్షప్రసారం కానున్నాయి. డిస్నీ ప్లస్ హాట్ స్టార్.. జియోసినిమాతో భాగస్వామిగా మారిన విషయం తెలిసిందే. దాంతో రెండు ఓటీటీ ప్లాట్‌ఫామ్ వేదికలు జియోస్టార్‌గా మారాయి. ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లు జియోస్టార్ యాప్‌తో పాటు వెబ్‌సైట్‌లో చూడవచ్చు. గతంలో ఫ్రీగా మ్యాచ్‌లను ప్రత్యక్ష ప్రసారం చేసిన జియో సినిమా, హాట్ స్టార్.. ఇప్పుడు జియోస్టార్‌గా మారడంతో సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫ్రీగా చూసే వెసులుబాటు ఏ మాత్రం లేదు. సంబంధిత మొబైల్ నెట్‌వర్క్ రిచార్జ్ ప్లాన్స్‌తో జియోస్టార్ సబ్‌స్క్రిప్షన్‌ను ఉచితంగా పొందవచ్చు.

# సాకులు చెప్పడం ఆపండి

## - ఇంగ్లండ్‌పై అశ్విన్ ఫైర్!

భారత్‌తో వన్డే, టీ20 సిరీస్‌లను కోల్పోయిన ఇంగ్లండ్ జట్టుపై మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అగ్రహం వ్యక్తం చేశాడు. ఓడిన ప్రతీసారి సాకులు చెప్పడం ఆపేయాలని హితవు పలికాడు. ఈ వరుస పరాజయాలు ఛాంపియన్స్ ట్రోఫీ ముందు ఇంగ్లండ్ జట్టు ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుందని అభిప్రాయపడ్డాడు. ఐదు టీ20ల సిరీస్‌తో పాటు మూడు వన్డేల సిరీస్ కోసం ఇంగ్లండ్.. భారత్ పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే.

టీ20 సిరీస్‌ను 1-4తో కోల్పోయిన ఇంగ్లండ్.. వన్డే సిరీస్‌లో 0-3తో క్లీన్ స్వీప్ అయ్యింది. అయితే ఈ పరాజయాన్ని తాము పట్టించుకోమని, ఎవరూ కూడా ఆందోళనకు గురికావద్దని ఇంగ్లండ్ బ్యాటర్ బెన్ డకెట్ అన్నాడు. ఈ వ్యాఖ్యలపై అశ్విన్ తనదైన శైలిలో స్పందించాడు. బెన్ డకెట్ కామెంట్స్ హాస్యాస్పదంగా అనిపించాయన్నాడు.



'బెన్ డకెట్ వ్యాఖ్యలు నవ్వును తెప్పించాయి. గతంలోనూ అతను ఇలాంటి జోక్స్ చేశాడు. ఇంగ్లండ్‌ను చూసే యశస్వి జైస్వాల్ దూకుడుగా ఆడటం నేర్చుకున్నాడని తెలిపాడు. కానీ తాజా పరాజయంపై అతను మాట్లాడిన మాటలు జోక్‌గా కాకుండా సాకుగా అనిపించింది. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్‌తో వన్డే సిరీస్ ఓటమి తప్పకుండా ఇంగ్లండ్ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తోంది.

పరాజయాలు ఎదురైన ప్రతీసారి ఇంగ్లండ్‌కు సాకులు చెప్పడం అలవాటుగా మారింది.

2023 వన్డే ప్రపంచకప్‌లోనూ ఇంగ్లండ్ మెరుగైన ప్రదర్శన చేయలేదు. ఇప్పుడు కూడా ఆటగాళ్లు ఫామ్‌లో లేరు. జట్టులో అత్యుత్తమ ఆటగాళ్లు ఉన్నా.. వారు స్థాయికి తగ్గ ప్రదర్శన చేయడం లేదు. టెస్ట్ క్రికెట్‌లోనూ ఆ జట్టు పరిస్థితి ఇలానే ఉంది. డబ్ల్యూటీసీ పాయింట్స్ విధానం తనకు అర్థం కావడంలేదని బెన్ స్టోక్స్ విమర్శలు చేశాడు. ఓడిపోయిన ప్రతీసారి నింద లు వేయడం, సాకులు చెప్పడం సమంజసం కాదు. ఓటములను విశ్లేషించి తమ తప్పులను సరిదిద్దుకోవాలి. కానీ వారు అలా చేయడం లేదు. ఓటములను చాలా లైట్ తీస్కుంటున్నారు. ఇది విచారకరం' అని అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో చెప్పుకొచ్చాడు.

# ఆ ముగ్గురికి చివరి ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ?

## - మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లితో పాటు స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాకు ఛాంపియన్స్ ట్రోఫీ 2025నే చివరి ఐసీసీ టోర్నీ అని మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డాడు. ఓ యూజర్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆకాశ్ చోప్రా ఈ విషయాన్ని తెలియజేశాడు. ఫిబ్రవరి 19 నుంచి ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి తెరలేవనున్న విషయం తెలిసిందే. ఈ టోర్నీ కోసం భారత జట్టు శనివారమే దుబాయ్ బయల్దేరింది.



దాదాపు 8 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహిస్తోంది. చివరిసారిగా ఇంగ్లండ్ వేదికగా 2017లో ఛాంపియన్స్ ట్రోఫీ జరగ్గా పాకిస్థాన్ విజేతగా నిలిచింది.

ఫైనల్లో భారత్‌ను ఓడించి మరి పాకిస్థాన్ టైటిల్ అందుకుంది. 2017 ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడిన విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా మాత్రమే తాజా టోర్నీలో బరిలోకి దిగుతున్నారు. జస్ప్రీత్ బుమ్రా వెన్ను గాయంతో జట్టుకు దూరమైన విషయం తెలిసిందే.

అయితే ఈ నలుగురిలో ముగ్గురి ఆటగాళ్లకు ఇదే చివరి ఐసీసీ టోర్నీ అవుతుందని ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డాడు. తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా ఓ యూజర్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ వ్యాఖ్యలు చేశాడు. 'మీ అంచనా 100 శాతం నిజం. కోహ్లి, రోహిత్, జడేజాకు ఛాంపియన్స్ ట్రోఫీనే చివరి ఐసీసీ టోర్నీ కానుంది. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత వరల్ట్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ జరగనుంది. ఈ ఫైనల్‌కు భారత్ అర్హత సాధించలేదు.

వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ 2024 జరగనుంది. ఇప్పటికే ఈ ముగ్గురు ఆటగాళ్లు టీ20 క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. ఆ తర్వాత 2027లో వన్డే ప్రపంచకప్ జరగనుంది. అందుకు ఇంకా చాలా సమయం ఉంది. కాబట్టి అప్పటి వరకు జట్టులో భారీ మార్పులు రావచ్చు. ఈ క్రమంలోనే కోహ్లి, రోహిత్, జడేజాలకు ఇదే చివరి ఐసీసీ టోర్నీ కానుంది. ఈ ముగ్గురి లోటు లేకుండా టీమిండియా ఆడినప్పుడే ఇది సాధ్యమవుతుంది.'అని ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డాడు.

## ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025..

# బుమ్రా లేకపోవడం టీమిండియాకు లోటే: ఇంగ్లండ్ మాజీ కోచ్

స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా లేకుండా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 బరిలోకి దిగుతుండటం టీమిండియాకు లోటేనని ఇంగ్లండ్ మాజీ కోచ్ డేవిడ్ లాయిడ్ అన్నాడు. వరల్డ్ బెస్ట్ పేసర్ అయిన బుమ్రా జట్టులో ఉంటే టీమిండియా మరింత పటిష్టంగా ఉండేదని అభిప్రాయపడ్డాడు. వెన్నుగాయంతో ఈ టోర్నీకి జస్ప్రీత్ బుమ్రా దూరమైన విషయం తెలిసిందే.

స్కానింగ్ రిపోర్ట్స్ సరిగ్గానే ఉన్నా.. మ్యాచ్ ఆడే ఫిట్‌నెస్ లేకపోవడంతో రిస్క్ తీసుకోకుండా బీసీసీఐ అతన్ని జట్టులో నుంచి తొలగించింది. అతని స్థానంలో యువ పేసర్ హర్షిత్ రాణాకు అవకాశం కల్పించింది. టీ20 స్పెషలిస్ట్, యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌ను కూడా జట్టులోకి తీసుకున్నారు. మహమ్మద్ షమీ టీమిండియా పేస్ విభాగాన్ని నడిపించనున్నాడు. టీమిండియా బౌలింగ్ విభాగంపై మాట్లాడిన డేవిడ్ లాయిడ్.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.



'జస్ప్రీత్ బుమ్రాను దూరమవ్వడం భారత్‌కు తీవ్ర లోటే. వరల్డ్ బెస్ట్ బౌలర్ అయిన బుమ్రా ఈ సారి ఆడటం లేదు. మహమ్మద్ షమీతో కలిసి యువ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ పవర్ ప్లేలో కొత్త బంతిని పంచుకునే ఛాన్స్ ఉంది. అయితే అర్ష్‌దీప్ సింగ్ టీ20 స్పెషలిస్ట్. కానీ ఛాంపియన్స్ ట్రోఫీ వన్డే ఫార్మాట్. 10 ఓవర్లు బౌలింగ్ చేయాలి. అతనికి మరింత మ్యాచ్ ప్రాక్టీస్ ఇచ్చి ఉంటే బాగుండేది. ఎందుకంటే నాలుగు ఓవర్లకు 10 ఓవర్లకు చాలా తేడా ఉంటుంది.'అని లాయిడ్ చెప్పుకొచ్చాడు.

ఫిబ్రవరి 19న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి తెరలేవనుండగా.. ఈ టోర్నీ కోసం టీమిండియా నేడే దుబాయ్ ఫ్లైట్ ఎక్కనుంది. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో టీమిండియా తొలి మ్యాచ్ ఆడనుంది. 23న భారత్ వర్సెస్ పాకిస్థాన్ మధ్య హైఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. మార్చి 2 న్యూజిలాండ్‌తో చివరి లీగ్ మ్యాచ్ ఆడనుంది.

# టీమిండియా ప్లేయర్లను హగ్ చేసుకోవద్దు

## - పాక్ ఆటగాళ్లకు ఫ్యాన్స్ మెసేజ్

2025 ఛాంపియన్స్ ట్రోఫీ నాలుగు రోజుల్లో ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్- న్యూజిలాండ్ తలపడనున్నాయి. అయితే ఐసీసీ టోర్నీ ఏదైనా సరే భారత్- పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉండే హైప్ వేరు. ఫిబ్రవరి 23న దుబాయ్‌లో జరగనున్న ఈ హైవోల్టేజ్ మ్యాచ్ కోసం యావత్ క్రికెట్ ప్రపంచం ఎదురుచూస్తుంది. ఐసీసీ ఈవెంట్లలో పాక్‌పై ఆధిపత్యం చెలాయిస్తున్న భారత్ ఛాంపియన్స్ ట్రోఫీలోనూ అదే రిపీట్ చేయాలని భావిస్తోంది.

మరోవైపు ఈసారి ఎలాగైనా తమ జట్టు భారత్‌ను ఓడించాలని పాక్ అభిమానులు గట్టిగా కోరుకుంటున్నారు. అలాగే పాకిస్థాన్ గడ్డపై మ్యాచ్ అడేందుకు బీసీసీఐ ఒప్పుకోకపోవడం వల్ల ఆ దేశ అభిమానులు నిరాశ చెందారు. దీంతో పాక్ ప్లేయర్లకు అక్కడి ఫ్యాన్స్ బలమైన సందేశం పంపించారు. భారత్‌తో మ్యాచ్ సందర్భంగా వాళ్లతో ఫ్రెండ్‌షిప్ పక్కనపెట్టాలని హెచ్చరించారు. అలాగే విరాట్ కోహ్లి సహా, టీమిండియా ప్లేయర్లెవరినీ కూడా హగ్ చేసుకోవద్దని చెప్పారు. ఈ మేరకు పాక్ జర్నలిస్ట్ ఒకరు సోషల్ మీడియాలో ఓ వీడియో పోస్టు చేశారు. ప్రస్తుతం ఇది వైరల్‌గా మారింది.

ఈ ఎడిషన్‌కు పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. దీంతో చాలా ఏళ్ల తర్వాత పాక్ గడ్డపై టీమిండియా మ్యాచ్ ఆడుతుందని అక్కడి ఫ్యాన్స్ ఆశించారు. కానీ, భద్రతా కారణాల వల్ల భారత్ జట్టును పాకిస్థాన్‌కు పంపేది లేదని బీసీసీఐ తేల్చి చెప్పింది. దీంతో భారత్ మ్యాచ్‌లన్నీ దుబాయ్ వేదికగా జరగనున్నాయి.

అయితే పాకిస్థాన్ గడ్డపై భారత్‌తో మ్యాచ్ జరిగితే చూడాలని ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నట్లు అక్కడి ఫ్యాన్స్ చెబుతున్నారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి లాంటి పెద్ద స్టార్లను చూడవచ్చని ఆశించారట. అయితే భారత్ మ్యాచ్‌లు దుబాయ్‌కు షిఫ్ట్ అవ్వడం వల్ల వాళ్లు నిరాశ చెందినట్లు తెలుస్తోంది.



(పాత చిత్రం)




# నా పాటకు పార్టీ రంగు లేదు



దేవుడి కార్యక్రమానికి వెళ్తే, తనపై రాజకీయ పార్టీ ముద్రవేసి ఆరోపణలు చేయడం అన్యాయమని గాయని మంగ్లీ అన్నారు. ఇటీవల ఆమె కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడితో కలిసి అరసవల్లి దేవాలయానికి వెళ్లారు. దీనిపై తెదేపా క్యాడర్‌తోపాటు, సామాజిక మాధ్యమాల్లోనూ అసంతృప్తి వ్యక్తమైంది. దీంతో మంగ్లీ బహిరంగ లేఖ రాశారు. "2019 ఎన్నికలకు ముందు వైఎస్సార్సీపీకి చెందిన కొందరు నాయకులు నన్ను సంప్రదిస్తే పాట పాడాను. నేను ఇతర పార్టీలకు సంబంధించిన ఎవరినీ ఒక్క మాట అనలేదు. వైకాపా ఒక్కటే కాదు, అన్ని పార్టీల లీడర్లకు నేను పాటలు పాడా. ఆ పార్టీకి పాట పాడటం వల్ల చాలా అవకాశాలు కోల్పోయా. వైకాపాకు పాడినందుకు ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నా. నా పాట ప్రతి ఇంట్లో పండుగ పాట కావాలి కానీ, పార్టీల పాట కాకూడదన్నది నా అభిప్రాయం. 2024లో ఎన్నికల్లో ఏ పార్టీకీ నేను పాటలు పాడలేదు"

"తెదేపా అధినేత చంద్రబాబునాయుడుకి నేను పాట పాడను అన్నది అవాస్తవం. రాజకీయ లబ్ధి కోసం నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దేశ రాజకీయ చరిత్రలో ప్రత్యేక స్థానం ఉన్న వ్యక్తి ఆయన. 2019 ఎన్నికల్లో వీడియో క్లిప్పులతో నాపై విషప్రచారం చేస్తున్నారు. నాకు ఎలాంటి రాజకీయ అభిమతాలు, పక్షపాతాలు లేవు. నేను ఏ పార్టీ ప్రచార కార్యకర్తను కాను. ఒక కళాకారిణిగా నాకు నా పాటే అన్నింటికన్నా ముఖ్యం. నా పాటకు రాజకీయ రంగు పులమొద్దు. ఏ రాజకీయ పార్టీలతో నాకు సంబంధం లేదు" అని మంగ్లీ పేర్కొన్నారు.

# అభిమానులకు ఆయనంటే పిచ్చి...

రజనీకాంత్ హీరోగా నటించిన 'అతిశయ పైరవి'తో కథానాయికగా ఎంట్రీ ఇచ్చారు షీబా ఆకాశ్ దీప్. ప్రస్తుతం సినిమాలతో పాటు ధారావాహికల్లోనూ నటిస్తోన్న ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. తొలి సినిమాలోనే రజనీకాంత్‌కు జోడీగా నటించడంపై మాట్లాడుతూ.. షూట్ రోజులు గుర్తు చేసుకున్నారు. ఆయనకు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ చూసి తాను షాకయ్యానని అన్నారు. "రజనీకాంత్ ఎంతో మంచి వ్యక్తి. అగ్ర కథానాయకుడు అయినప్పటికీ అందరితో స్నేహంగా ఉండేవారు. ఆ రోజుల్లోనే ఆయనకు ఎంతోమంది అభిమానులు. ఆయనపై అభిమానులకు ఉన్న ఇష్టాన్ని చూసి ఆశ్చర్యపోయిన సందర్భాలున్నాయి. కేవలం ఆయన్ని చూడటం కోసమే తెల్లవారుజాము నాలుగు గంటలకూ వేలమంది అభిమానులు సెట్‌కు



వచ్చేవారు. ఆయన నడిచే దారిలో ఉండే మట్టిని వారు సేకరించే వారు. పవిత్రంగా భావించేవారు. కొంతమంది అభిమానులు భారీ పూలదండలు తీసుకొచ్చి భక్తితో ఆయనకు వేసేవారు. ఆ సినిమా తర్వాత నేను ఆయన్ని కలిసింది చాలా తక్కువ. కొన్నేళ్ల క్రితం ఒక ఈవెంట్లో చూశా. ఆయన వెంటనే నా వద్దకు వచ్చి పలకరించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నో సంవత్సరాలు అయినప్పటికీ ఆయన నన్నింకా గుర్తు పెట్టుకున్నందుకు ఎంతో సంతోషంగా అనిపించింది". "అతిశయ పైరవి' నా తొలి సినిమా కావడంతో కెమెరా ముందు ఎలా ఉండాలి? హావభావాలు ఎలా పలికించాలి? అనేది అప్పట్లో నాకు పెద్దగా అవగాహన లేదు. మొదట్లో ఎంతో కంగారుపడేదాన్ని. రజనీకాంత్ నా భయాన్ని అర్థం చేసుకున్నారు. భయాన్ని పోగొట్టేందుకు నాతో ఎక్కువ సమయం మాట్లాడేవారు. యాక్టింగుకు సంబంధించిన పలు విషయాలు నేర్పించారు. అసిస్టెంట్ డైరెక్టర్లను సైతం సాయం చేయమని చెప్పేవారు" అని గుర్తు చేసుకున్నారామె.

# స్పిరిట్‌కి అప్లై చేశా..

ప్రభాస్ హీరోగా సందీప్‌రెడ్డి వంగా 'స్పిరిట్ చిత్రాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. పవర్‌ఫుల్ పోలీస్ డ్రామాగా ఇది సిద్ధం కానుంది. త్వరలో పట్టాలెక్కనున్న సినిమాలో నటించేందుకు అవకాశం కల్పిస్తూ ఇటీవల చిత్రబృందం ఒక ప్రకటన విడుదల చేసింది. వయసుతో సంబంధం లేదనీ, సినిమా థియేటర్‌కు సంబంధించి అనుభవం ఉన్న వారు ఆసక్తి ఉంటే అప్లై చేసుకోమని కోరింది.దీనిపై తాజాగామంచు విష్ణు స్పందన వస్తుందోనని వేచిచూస్తున్నట్లు చెప్పారు.

అభిమానులందరూ ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. 'స్పిరిట్' గురించి గతంలో సందీప్‌రెడ్డి వంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. తొలిరోజే ఇది రూ.150కోట్లు వసూలు చేయడం ఖాయమన్నారు. 'స్పిరిట్‌'లో ప్రభాస్ విభిన్నమైన లుక్‌లో కనిపిస్తారని చెప్పారు. గత 24 సినిమాల్లో ప్రేక్షకులు ఆయన్ని ఒక విధంగా చూశారని.. ఈ చిత్రంలో మరో



స్థాయిలో చూస్తారని హామీ ఇచ్చారు. ప్రభాస్‌లో చాలా ప్రత్యేకతలు ఉన్నాయని ప్రశంసించారు. ఆయన్ని చూపించే విధానం ఆడియన్స్‌కు నచ్చితే చాలు.. సినిమా కచ్చితంగా విజయం సాధిస్తుందన్నారు.

మంచు విష్ణు ప్రస్తుతం 'కన్నప్ప' రిలీజ్ పనుల్లో బిజీగా ఉన్నారు. 'మహాభారత' సిరీస్‌ని రూపొందించిన ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రానికి దర్శకుడు, మోహన్ బాబు నిర్మాత. ప్రీతి ముకుందన్ హీరోయిన్. ఏప్రిల్ 25న ఇది ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇందులో రుద్ర పాత్రలో ప్రభాస్ కనిపించనున్న విషయం తెలిసిందే.

# ఎంట్రీ.. అదుర్స్‌నట!

టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న లేటెస్ట్ అవైటెడ్ చిత్రం "విశ్వంభర". ఎన్నో అంచనాలున్న చిత్రాన్ని దర్శకుడు వశిష్ఠ తెరకెక్కిస్తుండగా.. చాలాకాలం తర్వాత చిరు నుంచి ఒక్కస్టైల్ సినిమా అలాగేఫాంటసీ జానర్‌లో వస్తుండడంతో అభిమానులు ఎగ్జైటెడ్‌గా ఉన్నారు. అయితే ఈ సినిమాపై ఓ క్రేజీ న్యూస్ బయటకి వచ్చింది. ఈ సినిమాలో ఒక పవర్ఫుల్ సాంగ్‌ని మెగాస్టార్ ఎంట్రీ సాంగ్‌గా కీరవాణి కంపోజ్ చేసినట్టుగా మేకర్స్ రివీల్ చేశారు. ఇక దీనిపై ఇచ్చిన పోస్టర్ అయితే అదుర్స్ అని చెప్పాల్సిందే. పక్కా మాస్



లుక్‌లో దర్శనం ఇస్తూ చిరు తన అభిమానులకి ట్రీట్ ఇచ్చేలా ఉన్నారని చెప్పొచ్చు. మరి ఈ సాంగ్‌ని శోభి మాస్టర్ కంపోజ్ చేస్తుండగా ఇందులో మంచి సర్ప్రైజ్‌లు కూడా ఉంటాయని తెలుస్తుంది. మొత్తానికి మళ్ళీ మెగా ఫ్యాన్స్‌లో విశ్వంభర కొత్త ఊపు తీసుకొస్తుంది అని చెప్పాలి.



# థమన్‌కు బాలయ్య భారీ గిఫ్ట్

టాలీవుడ్‌లో ఉన్నటువంటి సెన్సేషనల్ సంగీత దర్శకుల్లో మ్యాడ్ బీట్స్ అందించే సంగీత దర్శకుల్లో థమన్ కూడా ఒకరు. థమన్‌కి నందమూరి బాలకృష్ణకి ఒక సెపరేట్ ట్రాక్‌కూడా తెలుగు సినిమాలో ఉందని చెప్పాలి."డిక్టేటర్"సినిమా నుంచి ఇపుడు "డాకు మహారాజ్" వరకూ బాలయ్య అంటే పూనకాలు ఇచ్చే మ్యూజిక్‌ని తాను అందించాడని అంతా అంటుంటారు. మరి తన సినిమాలతో ఇలా ఓరేంజ్‌లో లేపుతూ వచ్చిన థమన్‌కి బాలయ్య ఒక ఖరీదైన గిఫ్ట్‌ని సర్ప్రైజ్‌గా అందించారు. కార్స్ బ్రాండ్‌లో లగ్జరీ కార్లని తయారుచేసే పోర్షే బ్రాండ్ నుంచి ఒక బ్రాండ్ న్యూ కార్‌ని థమన్ కోసం బాలయ్య నేడు ప్రత్యేకంగా బహుమానంగా ఇవ్వడం జరిగింది. దీనితో ఈ విజువల్స్ ఇపుడు సోషల్‌మీడియాలో సినీవర్గాల్లో వైరల్‌గా మారాయి. ఇక బాలయ్య థమన్‌ల కాంబినేషన్‌లో అఖండ పార్ట్ 2 వస్తుంది. ఈ సినిమా మ్యూజిక్ కోసం చాలామంది ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# ...తేరీ కసమ్' సీక్వెల్ హక్కులు నిర్మాతవే!

హర్షవర్ధన్ రాణే, మారా హుకేన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'సనమ్ తేరీ కసమ్'. ఈ సినిమాకు సీక్వెల్ చేస్తున్నట్లు ఇటీవల చిత్రదర్శక ద్వయం రాధికారావు, వినయ్ ప్రకటించిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది వాలంటైన్స్ డే సందర్భంగా సీక్వెల్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తామన్నారు. దీనిపై తాజాగా చిత్ర నిర్మాత దీపక్ ముకుత్ స్పందించారు. సీక్వెల్ చేసే హక్కు వారికి లేదని స్పష్టంచేశారు.

"సనమ్ తేరీ కసమ్" చిత్రాన్ని నేనే నిర్మించాను. ఆ చిత్రానికి సంబంధించిన పూర్తి హక్కులు నాకే ఉన్నాయి. కాబట్టి, ఆ కథకు సీక్వెల్ లేదా ప్రీక్వెల్ ఏది చేయాలన్నా ఆ హక్కు నాకే ఉంది. నిజం చెప్పాలంటే గతేడాది సెప్టెంబర్‌లోనే ఈ సినిమాకు సీక్వెల్ చేస్తున్నట్లు ప్రకటించా. హర్షవర్ధన్ రాణేతోనే ఈ సినిమా ఉంటుందని కూడా చెప్పా. దీనికి దర్శకుడిగా ఎవరిని ఎంచుకోవాలనే విషయంపై ఇంకా క్లారిటీ రాలేదు. ఈ విషయమై వారితో (దర్శక ద్వయం) నేను మాట్లాడలేదు. అలాగే వారు కూడా సీక్వెల్ గురించి నన్ను సంప్రదించలేదు. ఇటీవల సినిమా రీ రిలీజ్ తర్వాత వారు వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్నారు. సీక్వెల్ చేస్తున్నట్లు చెబుతున్నారు. అలాకాకుండా,దీని గురించి నన్ను సంప్రదించాల్సిన బాధ్యత వారికి ఉంది" అని నిర్మాత తెలిపారు. ప్రస్తుతం 'సనమ్ తేరీ కసమ్ 2'కు సంబంధించిన స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయన్నారు. అది పూర్తైన వెంటనే షూట్ మొదలు పెడతానని చెప్పారు. వచ్చే ఏడాది వాలంటైన్స్ డేకు సీక్వెల్ విడుదల చేయాలనుకుంటున్నానని వివరించారు.

రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో రూపొందిన చిత్రమే 'సనమ్ తేరీ కసమ్'. 2016లో ఇది విడుదలై ఘన విజయాన్ని అందుకుంది. ప్రేమికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇటీవల దీనిని రీ రిలీజ్ చేయగా థియేటర్లలో మరోసారి హవా కనబరిచింది.హర్షవర్ధన్ రాణే, మారా హుకేన్ యాక్టింగును ప్రేక్షకులు మెచ్చుకున్నారు. చిత్రబృందాన్ని మెచ్చుకుంటూ సినీప్రియులు సోషల్ మీడియాలో పోస్టులు కూడా పెట్టారు

